**ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY**

**DEBATES**

**అధికార నివేదిక**

**OFFICIAL REPORT**

గురువారం, నవంబర్ 25, 2021

**THURSDAY, THE 25TH NOVEMBER, 2021**

15వ శా.స. 7వ సమావేశం, సంపుటి–8 సంచిక–3

**15th L.A. 7TH SESSION, VOL– 8 NO- 3**

శక సంవత్సరం–1943, కార్తీకం–21

**21 -KARTHIKAM, 1943 – S.E.**

శాసనసభ సచివాలయం

వెలగపూడి

అమరావతి – 522 238.

**LEGISLATURE SECRETARIAT**

**VELAGAPUDI**

**AMARAVATI- 522 238.**

# ఆంధ్రప్రదేశ్ శాసనసభ

## ప్రధాన అధికారులు

| | | |
|---|---|---|
| గౌరవ సభాపతి | : | శ్రీ తమ్మినేని సీతారాం |
| గౌరవ ఉప సభాపతి | : | శ్రీ కోన రఘుపతి |
| కార్యదర్శి | : | శ్రీ పి.బాలకృష్ణమాచార్యులు |
| ఉప కార్యదర్శులు | : | శ్రీ ఎం.విజయరాజు<br>శ్రీ పి.వి.సుబ్బారెడ్డి<br>శ్రీ కె.రాజకుమార్<br>శ్రీమతి ఆర్.వనితారాణి |
| సహాయ కార్యదర్శులు | : | శ్రీ కె.వెంకటేశ్వరరావు<br>శ్రీ డి.జగన్‌మోహన్‌రావు<br>శ్రీమతి కె.భారతి<br>శ్రీమతి డి.విజయ కుమారి<br>శ్రీమతి జి.భారతలక్ష్మి<br>శ్రీ ఆర్.శ్రీనివాసరావు<br>శ్రీమతి వై.వి.రజని<br>శ్రీ వి.విశ్వనాథం<br>శ్రీ ఎం.ఈశ్వరరావు<br>శ్రీమతి ఎన్. ఇందిరా కుమారి |
| చీఫ్ రిపోర్టర్ | : | శ్రీమతి ఆర్.ఎస్.శైలజ |

---

# ఆంధ్రప్రదేశ్ శాసనసభ చర్చలు

## అధికార నివేదిక

**(15వ శాసనసభ)**

**(ఏడవ సమావేశం – ఆరవ రోజు)**

**గురువారం, నవంబర్ 25, 2021**

**సభ ఉ.గం.9.00లకు ప్రారంభమైనది**

**(గౌరవ సభాపతి అధ్యక్ష స్థానములో ఉన్నారు)**

# విషయ సూచిక


| | | పుట సంఖ్య |
|---|---|---|
| 1. సభ ప్రారంభం (ఉ.గం.9.00లకు) | ..... | 5 |
| 2. గౌరవ సభాపతిచే ప్రకటన | .... | 5 |
| 3. వాగ్రూప ప్రశ్నలు – సమాధానాలు | ..... | 5–39 |
| 4. సభా సమక్షంలో ఉంచబడిన పత్రములు | ..... | 39 |
| 5. "బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీల సంక్షేమం– బీసీల జనగణన"పై లఘు చర్చ కొనసాగింపు | ..... | 39–63 |
| 6. ప్రభుత్వ బిల్లులు ప్రవేశపెట్టుట, చర్చ, ఆమోదం | ..... | 63–71 |
| 1. The Andhra Pradesh Value Added Tax (Amendment) Bill, 2021.<br>2. The Andhra Pradesh Goods And Services Tax (Amendment) Bill, 2021.<br>3. The Andhra Pradesh Road Development Corporation (Amendment) Bill, 2021. | | |
| 7. "ఆరోగ్యం"పై లఘు చర్చ | ..... | 71–104 |
| 8. గౌరవ సభాపతిచే ప్రకటనలు | ..... | 104 |
| 9. సభ వాయిదా (సా.గం.4.10ని.లకు) | ..... | 104 |

# ఆంధ్రప్రదేశ్ శాసనసభ

## గురువారం, నవంబర్ 25, 2021

* * *

(సభ ఉదయం 9.00 గంటలకు ప్రారంభమైనది, గౌరవ సభాపతి అధ్యక్షస్థానంలో ఉన్నారు)

## ప్రకటన

**మిస్టర్ స్పీకర్ (MR.SPEAKER)ः** రాష్ట్రంలో నెలకొన్న తీవ్ర వర్షాలు, వరదల కారణంగా ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు కలుగకుండా సహాయక చర్యలు చేపట్టేందుకు గాను పలువురు మంత్రులు సభ అనుమతితో జిల్లాలకు వెళ్లిన కారణంగా వారికి సంబంధించిన ప్రశ్నలను వాయిదా వేయడమైనది. ప్రశ్న నెం.1 (31), 3 (33), 4(34), 6 (36),7 (37), 8 (38), 9(39) deemed to have been answered. ఎల్ఏక్యూ నెం.1421.

**ప్రశ్న నెం.1421 (32)** **ఇళ్ల స్థలాలకు భూసేకరణ**

**సర్వశ్రీ / శ్రీమతి**

**ధర్మాన ప్రసాదరావు, అంబటి రాంబాబు, రాచమల్లు శివ ప్రసాద్‌రెడ్డి, కాకాని గోవర్ధన్‌రెడ్డి, జొన్నలగడ్డ పద్మావతి, పీడిక రాజన్న దొర – ఎమ్మెల్యేలు.**

**గౌరవనీయులైన ఉప ముఖ్యమంత్రి (రెవెన్యూ) దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా?**

అ) రాష్ట్రంలో 1994–2004, 2004–14 మరియు 2014–19 మధ్య కాలంలో పేదలకు ఇండ్ల స్థలాల పంపిణీ కోసం సేకరించిన భూమి విస్తీర్ణం ఎంత? మరియు

ఆ) పైన పేర్కొన్న వ్యవధిలో లబ్ధిదారులకు పంపిణీ చేసిన పట్టాల సంఖ్య ఎంత?

**గౌరవనీయులైన ఉప ముఖ్యమంత్రి (రెవెన్యూ) శ్రీ ధర్మాన కృష్ణదాస్ గారి సమాధానం.**

అ) 1994 నుండి 2004 వరకు 10,446 ఎకరాల 94 సెంట్లు, 2004 నుండి 2014 వరకు 14,696 ఎకరాల 53 సెంట్లు, 2014 నుండి 2019 వరకు 4,115 ఎకరాల 97 సెంట్లు, మొత్తం 29,259 ఎకరాల 44 సెంట్ల భూమి.

ఆ) 1994 నుండి 2004 వరకు 4,76,480 మంది లబ్ధిదారులు, 2004 నుండి 2014 వరకు 9,03,146 మంది లబ్ధిదారులు, 2014 నుండి 2019 వరకు 2,43,333 మంది లబ్ధిదారులు, మొత్తం 16,22,959 మంది లబ్ధిదారులకు మొత్తం 29,259 ఎకరాల 44 సెంట్ల భూమిని పంపిణీ చేయడం జరిగింది.

**శ్రీ అంబటి రాంబాబు (SRI AMBATI RAMBABU) (సత్తెనపల్లి)ః** అధ్యక్షా, 1994–2004, 2004–14, 2014–19 వరకు సేకరించిన భూమి వివరాలను, అదే విధంగా పట్టాలను పంపిణీ చేసిన వివరాలను తెలియపరిచారు. ఇక్కడ మరొక ప్రశ్నను అడగదల్చుకున్నాను. ఈ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత జగన్‌మోహన్‌రెడ్డి గారు ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన తర్వాత ఏ మేరకు భూసేకరణ చేశారు? ఏ మేరకు పట్టాలిచ్చారు? ఎంత వెచ్చించారు? దయచేసి చెప్పాల్సిందిగా వారిని కోరుతున్నాను.

**శ్రీ ధర్మాన కృష్ణదాస్ (SRI DHARMANA KRISHNADAS)ః** అధ్యక్షా ప్రస్తుతం నవరత్నాల కార్యక్రమం క్రింద ఇళ్లు, ఇళ్ల స్థలాలను ప్రభుత్వం మంజూరు చేస్తుంది. మొత్తం 71,811 ఎకరాల భూమిని సేకరించాము. రాష్ట్రంలోని బలహీన వర్గాలకు 29,18,526 ఇళ్ల పట్టాలను పంపిణీ చేశాము. నిరంతర ప్రక్రియలో భాగంగా ఇంకా ఎవరైనా అర్హత కలిగిన వారు ఉంటే 90 రోజుల్లో వారిని కూడా దరఖాస్తు చేసుకోమని చెప్పిన పిమ్మట, వారి దరఖాస్తులను కూడా పరిశీలించి 1,47,000 అర్హత కలిగిన లబ్ధిదారులు ఉన్నట్లు నిర్ధారణ చేసి, డిసెంబర్ మాసాంతానికి వారికి ఆ పట్టాలను పంపిణీ చేసే కార్యక్రమాలను ప్రభుత్వం ప్రారంభించింది. 2004 నుంచి 2019 వరకు అనగా 15 సంవత్సరాల కాలంలో రాష్ట్ర వ్యాప్తంగా 29,259.44 ఎకరాల భూసేకరణ చేసి, 16,22,950 మంది లబ్ధిదారులకు ఇళ్ల స్థలాల పట్టాలను మంజూరు చేయగా, కేవలం ఈ రెండున్నర సంవత్సరాల్లోనే మన గౌరవ ముఖ్యమంత్రిగారు దృఢసంకల్పంతో ఆనాడు ప్రజా సంకల్ప యాత్ర సందర్భంగా వచ్చిన అభ్యర్థనల మేరకు నవరత్నాలు అనే కార్యక్రమాన్ని ప్రవేశపెట్టి పేదలందరికీ ఇళ్ల పట్టాలు, ఇళ్లను ఇవ్వాలనే బృహత్తర పథకాన్ని చేపట్టడం దేశ చరిత్రలో ఒక చారిత్రాత్మక నిర్ణయంగా మిగిలిపోతుంది. ఈ రాష్ట్రంలో మొత్తం 71,811 ఎకరాలను సేకరించి అన్ని వర్గాలకు 29,18,526 ఇళ్ల స్థలాలను పంపిణీ చేశాము.

**ఉ.9.10**

ఇంతవరకూ ఇళ్లపట్టాలు పొందని వారు కూడా తొంభై రోజుల్లో దరఖాస్తు చేసుకుంటే, 1.45లక్షల అర్హత గల లబ్ధిదారులకు డిశంబరు నెలాఖరులోగా ఇళ్లపట్టాలను ఇచ్చేందుకు నిర్ణయం తీసుకున్నాము. ప్రతి పేదవాడికి ఇంటి స్థలం ఇవ్వాలన్నదే గౌరవ ముఖ్యమంత్రి గారి చిరకాల స్వప్నమని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను. నవరత్నాల కార్యక్రమంలో భాగంగా ఇల్లు లేని పేదలందరికీ పార్టీలు, కుల, మత వర్గాలకు అతీతంగా, అర్హులైన ప్రతి పేద వారికి ఇంటి స్థలం మంజూరు చేయాలనే లక్ష్యంతో కేవలం రెండు సంవత్సరాల కాలంలో భారతదేశ చరిత్రలో కనీవినీ ఎరుగని రీతిలో 29,18,526 మంది లబ్ధిదారులకు ఇళ్ల పట్టాలను అప్పగించడం ద్వారా గౌరవ ముఖ్యమంత్రి గారు చరిత్ర సృష్టించారు. ఇందు నిమిత్తం మా ప్రభుత్వం ఇప్పటివరకూ రూ.8840కోట్లు వెచ్చించింది. ఇప్పటివరకూ ఇంత భారీ మొత్తం కేటాయింపులు దేశ చరిత్రలో ఏ ప్రభుత్వం కూడా చేయలేదు.

అధ్యక్షా, ఇంకా ఎవరైనా అర్హత కలిగిన లబ్ధిదారులు తొంభై రోజుల్లో దరఖాస్తు చేసుకుంటే వారికి కూడా ఇళ్ల పట్టాలు మంజూరు చేస్తామని మీ ద్వారా తెలియజేస్తున్నాను. ఇది ఒక నిరంతర ప్రక్రియగా కొనసాగుతుందని కూడా గౌరవ ముఖ్యమంత్రి గారు చెప్పారు. పేదలందరికీ ఇళ్లు కట్టించి ఇచ్చిన దేవుళ్లు వై.ఎస్.రాజశేఖరరెడ్డి మరియు ఎన్టీ రామారావుగార్లు. దేశ చరిత్రలోనే కనీవినీ ఎరుగని రీతిలో పేదలకు 30లక్షలకు పైగా ఇళ్లస్థలాలు ఇచ్చిన మహానుభావుడు వై.ఎస్.జగన్మోహన్ రెడ్డి గారి పేరు చరిత్రలో సువర్ణాక్షరాలతో లిఖించబడుతుందని మీ ద్వారా తెలియజేస్తున్నాను.

**మిస్టర్ స్పీకర్ (MR.SPEAKER):** (రాచమల్లు శివప్రసాద రెడ్డి గారు, కాకాణి గోవర్ధన రెడ్డి గారు, శ్రీమతి జొన్నలగడ్డ పద్మావతి గారు సభ్యులు అందుబాటులో లేరు), పీడిక రాజన్న దొర గారు....

**శ్రీ పీడిక రాజన్న దొర (SRI PEEDIKA RAJANNA DORA)(సాలూరు)**: అధ్యక్షా, పేదవారు ఒక సొంత ఇంటిలో తమ కుటుంబ సభ్యులతో సంతోషంగా జీవించాలనే ఉద్దేశంతో గౌరవ ముఖ్యమంత్రి గారు ఒక మంచి కార్యక్రమాన్ని ప్రారంభించారు. గౌరవ మంత్రిగారు చెప్పినట్లు 71వేల ఎకరాలకు పైగా భూమిని సేకరించి సుమారు 31లక్షల మంది పేదలకు ఇళ్ల పట్టాలను పంపిణీ చేస్తే, తెలుగుదేశం పార్టీ సభ్యులు, వారి నాయకుడు ప్రభుత్వాన్ని రకరకాలుగా ఇబ్బంది పెడుతున్నారు. గతంలో వారు అధికారంలో ఉన్నప్పుడు మేము ఎటువంటి అభ్యంతరాలు పెట్టలేదు. 2014-2019 సంవత్సరాల మధ్య వారు అధికారంలో ఉన్నప్పుడు కేవలం 4015.97 ఎకరాల భూమిని మాత్రమే పేదలకు పంపిణీ చేశారు. వారు సంవత్సరానికి వెయ్యి ఎకరాల భూమిని కూడా పేదలకు పంపిణీ చేయలేకపోయారు.

అధ్యక్షా, గౌరవ ముఖ్యమంత్రి గారు పేదల కోసం ఏ సంక్షేమ కార్యక్రమాన్ని ప్రారంభించినా ప్రతిపక్షం వాళ్లు అడ్డంకులు సృష్టించడం, న్యాయస్థానాన్ని ఆశ్రయించి ఇళ్ల పట్టాలు, నిర్మాణాలను నిలుపుదల చేయించడం న్యాయమా, ధర్మమా? పేదలు పేదలుగానే మిగిలిపోవాలా? ఇళ్ల స్థలాల కోసం అర్హులైన వారు ఇంకా చాలా మంది ఉన్నారు. గిరిజన ప్రాంతంలో కొంతమంది అర్హులు ఆధార్ కార్డు, రేషన్ కార్డు లేక దరఖాస్తు చేసుకోలేదు. అటువంటి గిరిజనులు, దళితులు, బడుగు, బలహీన, మైనారిటీ వర్గాలకు చెందిన వారికి కూడా ఇళ్ల పట్టాలు ఇవ్వాలని గౌరవ ముఖ్యమంత్రి గారు సంకల్పించారు. కానీ, నేడు అన్నింటికీ అడ్డంకులే ఎదురవుతున్నాయి. 1994 నుంచి 2019 వరకూ గత 25 సంవత్సరాల్లో మొత్తం 89259.44 ఎకరాలను సేకరిస్తే, గత రెండున్నర సంవత్సరాల్లో వై.ఎస్. జగన్మోహన్ రెడ్డి గారి ప్రభుత్వం మొత్తం 71811 ఎకరాల భూమిని సేకరించి సుమారు 30 లక్షల మందికి ఇళ్ల పట్టాలను పంపిణీ చేసింది. గత ప్రభుత్వం పేదలకు సహకరించలేదు. వై.ఎస్. జగన్మోహన్ రెడ్డి గారు పేదలందరికీ సొంత ఇంటి కలను నెరవేర్చాలనే మంచి ఉద్దేశంతో ముందుకు పోతుంటే ప్రతిపక్షం వారు కోర్టులో కేసు వేయడం ఎంతవరకు సమంజసం? రాజధాని ప్రాంతంలో దళితులకు, గిరిజనులకు కేటాయించిన ఇళ్ల స్థలాలను కూడా తెలుగుదేశం వారు కోర్టుకు వెళ్లి అడ్డుకోవడం ఎంతవరకు సమంజసం? గౌరవ ముఖ్యమంత్రి గారు పేద ప్రజలకోసం చేపట్టిన అనేక సంక్షేమ

కార్యక్రమాలను  తెలుగుదేశం పార్టీకి చెందిన వారు అడ్డుకోవడం ప్రజలు కూడా గమనించాలని మీ ద్వారా
కోరుతున్నాను.

అధ్యక్షా, కోర్టు కేసుల కారణంగా పేదలకు పంపిణీ చేయవలసిన ఎంత భూమి పెండింగ్‌లో ఉంది, గతంలో వారు సేకరించిన భూమిలో ప్రభుత్వ, ప్రయివేటు భూమి ఎంత ఉంది, దానికోసం ఎంత నిధులను ఖర్చు చేశారో తెలియజేయవలసిందిగా మీ ద్వారా గౌరవ మంత్రిగారిని కోరుతున్నాను.

అధ్యక్షా, ఇళ్ల స్థలాల పంపిణీ కార్యక్రమం సజావుగా సాగే విధంగా, ఏ ఇతర పార్టీ వారు ఆపకుండా చూడాలని అన్ని పార్టీలను కోరుకుంటూ,  ఈ విషయాన్ని ప్రజలందరూ గమనించాలని కోరుకుంటూ,  నా  ప్రశ్నలకు గౌరవ మంత్రిగారు సమాధానమివ్వాలని మీ ద్వారా మనవి చేస్తున్నాను.

**శ్రీ చింతల రామచంద్రా రెడ్డి (SRI CHINTHALA RAMACHANDRA REDDY)(పీలేరు):**
అధ్యక్షా,  గౌరవ ముఖ్యమంత్రి గారు 30 లక్షల మంది పేద  ప్రజలకు  ఒక సొంత ఇంటిని సమకూర్చాలనే సత్సంకల్పంతో ఒక గొప్ప యజ్ఞానికి శ్రీకారం చుట్టారు.  ఒకటిన్నర సెంటు స్థలం సరిపోదని కొంతమంది కోర్టును ఆశ్రయించి ఆ కార్యక్రమంపై స్టే ఉత్తర్వులను తెచ్చారు. సుమారు 30 లక్షల మందికి ఇళ్ల స్థలాలు ఇవ్వాలని ప్రభుత్వం నుంచి ఆదేశాలు వచ్చినపుడు రెవెన్యూ సిబ్బంది గ్రామానికి రెండు కిలోమీటర్ల దూరంలో ఉన్న ప్రభుత్వ స్థలాలను పేదలకు ఇళ్ల స్థలాల కోసం చూపించడం జరిగింది. గ్రామానికి చాలా దూరంలో ఇళ్ల స్థలాలు కేటాయిస్తే ఏ విధంగా ఆ కాలనీలో నివసించగలమనే అభిప్రాయం క్షేత్ర స్థాయిలో వ్యక్తమవుతోంది. ఈ విషయాన్ని మేము  క్షేత్రస్థాయిలో పర్యటించినపుడు స్వయంగా  చూశాము.  సంబంధిత తహసీల్దారు, రెవెన్యూ  ఇన్‌స్పెక్టరు, వి.ఆర్.ఒ.ఆ ఇంటి స్థలాలను పరిశీలించి, స్థలం లేఅవుట్ ఫిక్స్ చేసిన  తర్వాత  సంబంధిత రెవెన్యూ డివిజనల్ అధికారి లేదా సబ్ కలెక్టరు ఆ లేఅవుట్‌ను స్వయంగా పరిశీలించి, అక్కడ లబ్ధిదారులు నివసించగలరనే అభిప్రాయాన్ని వ్యక్తం చేసిన తర్వాతనే ఆ ఇంటి స్థలాలను పేదలకు పంపిణీ చేస్తే బాగుంటుందని నేను తమరి ద్వారా మంత్రిగారికి విజ్ఞప్తి చేస్తున్నాను.

**ఉ.9.20**
మా పీలేరు నియోజకవర్గంలో హడావుడిగా ఊరికి కిలోమీటరు, రెండు కిలోమీటర్ల దూరంలో లేఅవుట్లు ఇచ్చారు. ఈ రోజుకీ కొంతమంది లబ్ధిదారులు వాటిలో చేరలేదు. ఎక్కడైతే సరైన స్థలం లభ్యం కాలేదో అక్కడ భూసేకరణ పద్ధతి ద్వారానైనా భూమిని సేకరించి ఇళ్ల స్థలాలు ఇవ్వాలని, ఎందుకంటే జగన్మోహన్ రెడ్డి గారి సంకల్పం గొప్పది. శాశ్వతంగా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం పేరు, జగన్మోహన్‌రెడ్డి గారి పేరు ప్రజల  హృదయాల్లో ఉంటుంది కాబట్టి మంత్రిగారు ఈ విషయం మీద దృష్టి కేంద్రీకరించి, తప్పనిసరిగా ఆర్‌డీఓలు లేదా సబ్‌కలెక్టర్లు ఇన్‌స్పెక్షన్ చేయాలి. వీలైతే శాసనసభ్యులు కూడా ఆ

లేఅవుట్‌ను చూసిన తరవాత వారు అది బాగుంది అంటేనే అక్కడ ఇళ్ల పట్టాలు కేటాయిస్తే బాగుంటుందనేది నా అభిప్రాయం. దీనిని సావధానంగా పరిశీలించి, అధ్యయనం చేసి ఇళ్ల స్థలాలను సరైన ప్లేసులో ఇస్తే బాగుంటుందని తమరిద్వారా మంత్రిగారికి విజ్ఞప్తి చేస్తున్నాను.

(అధికార పార్టీ సభ్యులు బల్లలు చరిచారు)

**శ్రీ గడికోట శ్రీకాంత్ రెడ్డి (SRI GADIKOTA SRIKANTH REDDY) ఃఅధ్యక్షా**, పేదలకు ఇళ్లు ఇవ్వాలని ఈ ప్రభుత్వం సంకల్పించడం చాలా గొప్ప విషయం. రాష్ట్రంలో పూరి గుడిసె లేకుండా చేసిన నాయకుడు దివంగత నేత డా.వై.ఎస్.రాజశేఖరరెడ్డిగారు. గతంలో చాలా మంది పేదవాళ్లను అడ్రెస్ అడిగితే వారు చెప్పలేని పరిస్థితి. అలా లక్షలాది మంది పేదవారు ఉన్నారు. స్వాతంత్ర్యం వచ్చి 70సంవత్సరాలు అయినా కూడా వాళ్ల అడ్రెస్ ఎక్కడ అంటే, వాళ్లకు ఇల్లు లేక చెప్పలేని పరిస్థితి. మన రాజ్యాంగంలో గతంలో “Right of Property” అని పెట్టారు. అంటే హక్కు అని పెట్టారు. దానిని కోర్టులో కొట్టేసిన తరవాత ఎకనామిక్ రైట్‌గా మారింది. ఇటువంటి పరిస్థితుల్లో గౌరవ ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డిగారు దానిని Right to Property గా మార్చి అడ్రెస్ లేని ప్రతి ఒక్క పేదవాడికి ఇల్లు ఇచ్చి వాళ్లందరికీ అడ్రెస్ కల్పించాలనే సంకల్పం చేశారు. ఆ ఉద్దేశంతోనే నేడు 30లక్షలకు పైగా ఇళ్ల పట్టాలు ఇచ్చారు. ప్రతిపక్షం వాళ్లు ఎందుకు వద్దు అంటున్నారో అర్థం కాని పరిస్థితి. పదే పదే రాజధాని గురించి మాట్లాడే ప్రతిపక్షం ఇక్కడ పేదవాళ్లకు ఇళ్ల పట్టాలిస్తే “democracy imbalance” అనే వర్డ్‌తో అడ్డుకునే పరిస్థితులను మనం చూస్తున్నాము. చాలా దురదృష్టకరం. ఇంటి స్థలాల విషయంలో ఒకటిన్నర సెంటు సరిపోదని అన్నారు. వాళ్ల పరిపాలనలో 10సెంట్లు ఇస్తామంటే ఎవరైనా వద్దన్నారా? ఎక్కడా అడ్రెస్ లేకుండా పేదవాడు ఉండకూడదని, ఎంతో దూరదృష్టితో, అందుబాటులో ఉన్న స్థలాలలో ప్రతి ఒక్క పేదవాడికి ఇంటి పట్టా ఇవ్వాలనే సంకల్పంతో ఒక గొప్ప కార్యక్రమం చేపడితే, జగన్మోహన్‌రెడ్డిగారికి మైలేజ్ వస్తుందన్న ఏకైక లక్ష్యంతో దీనిని అడ్డుకోవాలనే ప్రయత్నం ప్రతిపక్షం వారు చేస్తున్నారు. ప్రసుత్తం ప్రతిపక్షం వాళ్లు సభలో లేరు. వాళ్లకు కూడా చెబుతున్నాను. ఇది మంచి కార్యక్రమం. దీనిని కొనసాగించే విధంగా, ఇంతకుముందు సభ్యులు చింతల రామచంద్రా రెడ్డిగారు చెప్పినట్లు పేదలకు మంచి ప్లేసెస్‌లో స్థలాలు ఇవ్వాలని మీద్వారా కోరుతున్నాను.

**శ్రీ ధర్మాన కృష్ణదాస్ (SRI DHARMANA KRISHNADAS)ఃఅధ్యక్షా**, ఇది ఒక సత్సంకల్పంతో జరుగుతోన్న కార్యక్రమం. ఈ రాష్ట్రంలో ఉన్న ప్రతి ఒక్క మహిళ ఇల్లు కట్టుకోవాలని, పేదలందరికీ ఇళ్లు కట్టాలనిప్రభుత్వం నిర్ణయం తీసుకున్నది ఈ రోజు కాదు. ఆనాడు ప్రజా సంకల్ప యాత్రలో అనేకమంది విన్నపాలు విన్న మీదట గౌరవ ముఖ్యమంత్రిగారు తీసుకున్న నిర్ణయం. తద్వారా ఇచ్చిన 30లక్షల ఇళ్ల పట్టాలు “నివాస యోగ్యమైనవి” అని గౌరవ ముఖ్యమంత్రిగారు ప్రత్యేకంగా చెప్పారు. ఇంటి స్థలం ఇచ్చేటప్పుడు వాళ్లకు అనుకూలంగా ఉండే స్థలాలను సేకరించండని అధికారులకు, ప్రజా ప్రతినిధులకు చెప్పిన మీదట, లబ్ధిదారుల అభ్యర్థన మేరకు వారు నిర్ణయించిన

స్థలాలను అవకాశం ఉన్న దగ్గర ఇంచుమించుగా ఇవ్వడం జరిగింది. సభ్యులు కొంచెం అది అర్థం చేసుకోవాలి. అలాగే సభ్యులు పీడిక రాజన్న దొరగారు మాట్లాడుతూ భూమి కొనుగోలుకు ప్రభుత్వం ఎంత ఖర్చు చేసిందని అడిగారు. సుమారు రూ.10,000కోట్లు ప్రభుత్వం ఖర్చు చేసింది. ఎక్కడైతే ప్రభుత్వ భూములు ఉన్నాయో వాటిని కూడా అక్వయిర్ చేసి ఇళ్ల స్థలాలు ఇచ్చాము. మరో సభ్యులు అడిగిన ప్రశ్నకు కూడా పూర్తి సమాచారంతో రాతపూర్వకంగా రాసి పంపిస్తాము. "పేదలందరికీ ఇళ్లు" అన్నది గతంలో ఎవరూ చేయలేని కార్యక్రమం. ఈ కార్యక్రమం మనసున్న ముఖ్యమంత్రిగారు చేసిన కార్యక్రమం. ఆనాడు రాజశేఖరరెడ్డిగారు ఐదు విడతలలో ఆరు లక్షల పైచిలుకు పేదలైన మహిళా సోదరీమణుల పేరున పట్టాలిచ్చిన సందర్భం. ఆనాడు రాజశేఖరరెడ్డిగారిది అయితే ఈనాడు మరింత పటిష్టంగా జగన్మోహన్‌రెడ్డిగారు శాచురేషన్ పద్ధతిలో ప్రతి ఒక్కరికీ ఇంటి పట్టాలిచ్చే కార్యక్రమం చేస్తున్నారు. కేవలం ఇళ్ల పట్టాలిచ్చే కార్యక్రమం మాత్రమే కాదు, ప్రతి ఒక్కరికీ దశల వారీగా ఇల్లు కట్టించాలనే లక్ష్యంతో, ఇప్పటికే ఇళ్ల నిర్మాణం కూడా ప్రారంభమయింది. రోడ్లు కూడా వేసి, అనుకూలమైన స్థలాల్లో లబ్ధిదారులకు లేఅవుట్లు వేయాలనేది గౌరవ ముఖ్యమంత్రిగారి లక్ష్యం. ఆ దిశగా అధికారులను కూడా ఆదేశించారు. గౌరవ సభ్యులు రామచంద్రారెడ్డిగారు అడిగినట్లుగా అధికారులు పర్యవేక్షణ చేసి లబ్ధిదారులకున్న ఇబ్బందులను ప్రభుత్వం దృష్టికి తీసుకు రావచ్చు. మేము కూడా అన్ని ప్రాంతాల్లో పర్యటిస్తున్నాము. పూర్తిగా ప్రజలకు అనుకూలమైన స్థలాల్లోనే ఇళ్లు కట్టించి ఇవ్వాలని ప్రభుత్వం చిత్తశుద్ధితో ఉంది. ఎంత మంచి కార్యక్రమం చేసినా ప్రతిపక్షం కేవలం విమర్శించడానికి, రాజకీయ లబ్ధి కోసం చేస్తున్న ప్రయత్నం దురదృష్టకరం. అది వాళ్ల విజ్ఞతకే వదిలిపెడుతున్నాను. మనం ప్రజలకు మంచి చేయాలనే ఒక సత్సంకల్పంతో చేసిన కార్యక్రమం ఇది. ఆ మంచిని కొనసాగించే దిశగా గౌరవ సభ్యులందరూ సహకరించి, ఆయా ప్రాంతాల్లో ఇళ్ల నిర్మాణం జరిగేట్టుగా పర్యవేక్షించి, అధికారులతో కోఆర్డినేట్ చేసుకుని లబ్ధిదారులకు ప్రయోజనకరంగా ఇళ్ల నిర్మాణాలు జరగాలని, ఏ లక్ష్యాలతో అయితే ముఖ్యమంత్రిగారు ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారో దానిని పూర్తిగా సఫలీకృతం చేసే దిశగా సభ్యులందరూ సహకరించాలని కోరుతున్నాను.

**శ్రీ అంబటి రాంబాబు (SRI AMBATI RAMBABU)ः** అధ్యక్షా, మేము వేసిన ప్రశ్నకు మంత్రిగారు చాలా సుదీర్ఘంగా సమాధానం చెప్పారు. దీనిలో అంకెను చూస్తుంటే చాలా ఆనందంగానూ, ఆశ్చర్యంగానూ ఉంది. ఎందుకంటే ఇందాక మిత్రులు చెప్పినట్టుగా 2014-19 వరకు సేకరించిన భూమి, ఇళ్లు లేని నిరుపేదలకు ఇచ్చిన పట్టాల సంఖ్య చూస్తే ఈ రెండున్నర సంవత్సరాల్లో ఇచ్చిన సంఖ్య కన్నా పాతిక సంవత్సరాల కాలంలో ఇచ్చిన ఇళ్ల పట్టాలు, భూసేకరణ చాలా తక్కువగా ఉంది. 71,000పైచిలుకు ఎకరాలను ప్రభుత్వం చాలా వ్యయప్రయాసలు పెట్టి భూసేకరణ చేసి, ప్రభుత్వ భూములను తీసుకుని, ల్యాండ్ పూలింగ్ కూడా చేసి పట్టాలిచ్చారు. దీనిలో కొన్ని సందర్భాల్లో నా నియోజకవర్గంలో కొంత ఇబ్బందికరమైన పరిస్థితి. ప్రభుత్వం చాలా కష్టపడి కొనుగోలు చేసి, రైతుల దగ్గర నుంచి ఎప్పుడైతే భూమిని తీసుకున్నామో అప్పుడే వాళ్ల అకౌంట్లలో డబ్బులు వేసిన పరిస్థితి.

దీనిమీద న్యాయస్థానాలకు వెళ్లి స్టే తీసుకొచ్చిన సందర్భం చూసినప్పుడు చాలా బాధ కలుగుతుంది. అది చేసింది కచ్చితంగా రాజకీయ ప్రత్యర్థులు. వారు కోర్టుకు వెళ్లి లిటిగేషన్ క్రియేట్ చేసి స్టే తీసుకొచ్చేసారు. దాంతో కుంటుపడిపోయే పరిస్థితి ఏర్పడింది. మంత్రిగారికి మీద్వారా కోరేదేమంటే, ఏదైతే స్టే తీసుకుని పెండింగ్‌లో ఉన్నాయో వాటి మీద దృష్టి సారించి, లీగల్‌గా మనం ప్రొసీడ్ అయి సాధ్యమైనంత త్వరగా పేదవారికి ఇళ్ల పట్టాలు అందే విధంగా చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందని, ఇలా న్యాయస్థానాలకు వెళ్లి స్టే తీసుకొచ్చి అభివృద్ధిని, పేద ప్రజలకు ఇచ్చే ఇళ్లను ఆపడం దుర్మార్గమైన విషయం అని, దయచేసి వారు గమనించాలని ఈ సందర్భంగా మనవి చేస్తున్నాను.

అలాగే, విశాఖపట్టణం లాంటి పెద్ద నగరాల్లో ల్యాండ్ అక్విజిషన్ చేసి కొంత బ్యాలెన్స్‌గా ఉన్న దానిని, అలాగే ల్యాండ్ పూలింగ్ కూడా త్వరితగతిన పూర్తిచేసే విధంగా చర్యలు చేపట్టాలని, ప్రభుత్వ భూమి 28,000ఎకరాలుంటే, ప్రైవేటు భూమి 25,000ఎకరాలను తీసుకున్నట్లుగా ఇక్కడిచ్చిన సమాధానంలో ఉంది. ల్యాండ్ పూలింగ్ కూడా జరిగింది. ఇవన్నీ చాలా మంచి పరిణామాలు. దీనిని త్వరితగతిన పూర్తిచేసే కార్యక్రమాలు ప్రభుత్వం వైపు నుంచి చేపట్టాలని మీద్వారా మంత్రిగారికి, ప్రభుత్వానికి తెలియజేస్తున్నాను.

**శ్రీ ధర్మాన కృష్ణదాస్ (SRI DHARMANA KRISHNADAS) :** అధ్యక్షా, సభ్యులు అంబటి రాంబాబుగారు చెప్పిన విషయం చాలా విలువైనది. ఈ అంశాలన్నీ ఇప్పటికే ప్రభుత్వ పరిశీలనలో ఉన్నాయి. ల్యాండ్‌కు సంబంధించి సుమారు 521 కోర్టు కేసులున్నాయి.

**ఉ.9.30**

9903.7 ఎకరాల విస్తీర్ణం భూమి వివాదాల్లో ఉంది. దీనికి సంబంధించి 3,71,000 మంది లబ్ధిదారులు ఉన్నారు. కోర్టు కేసులను ప్రభుత్వం పరిశీలిస్తోంది. ఇప్పటికే 4,457 ఎకరాలు ల్యాండ్ పూలింగ్‌లో ఉంది. 2550 టిడ్కో ఇళ్లు ఉన్నాయి. వీటన్నింటినీ దశల వారీగా పరిష్కరించి త్వరితగతిన ఇళ్ల నిర్మాణాల కోసం ప్రయత్నిస్తున్నాం. ఈ సమస్యలను పరిష్కరించడానికి విపక్షానికి కూడా సానుకూలమైన ధోరణి ఉండాలి. ఇది ఒక బృహత్తర కార్యక్రమం. ఇటువంటి కార్యక్రమాలు చేపట్టినప్పుడు అనేక ఆటంకాలు, ఇబ్బందులు ఉంటాయి. దానిపై శ్రద్ధ పెట్టి మనకు సాధ్యమైనంత వరకు సానుకూలంగా ప్రభుత్వ అధికారులతో సమన్వయం చేసుకుని లబ్ధిదారులకు నచ్చచెప్పి నిర్మాణాల్లో మనం కూడా సహకరించాలని గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను.

ఇళ్ల నిర్మాణాలు కచ్చితంగా పూర్తి చేయాలనే లక్ష్యం గౌరవ ముఖ్యమంత్రి గారికి ఉంది కనుక అందులో మనందరం భాగస్వాములై ఒక సానుకూలమైన ధోరణిలో పూర్తి అయ్యేటట్లు ప్రయత్నిద్దాం. కోర్టు కేసులు సత్వరమే పరిష్కారం అయ్యే విధంగా ప్రయత్నాలు జరుగుతున్నాయి. అందరం కలిసి మంచి నిర్ణయాన్ని సుహృద్భావ వాతావరణంలో చక్కగా ఆచరించి మన ప్రభుత్వానికి మంచి పేరు వచ్చే

టట్లుగా, ప్రజలకు ఉపయోగకరంగా ఉండేటట్లు చేయాలని సభ్యులందరినీ కోరుతున్నాను. ఇంకా ఏవైనా విషయాలు రాతపూర్వకంగా కావాలంటే కూడా ఇస్తానని తెలియజేస్తున్నాను.

**మిస్టర్ స్పీకర్ (MR.SPEAKER)ः** దీనికి సంబంధించి ఉప ముఖ్యమంత్రి గారికి ఒక సూచన చేయదలిచాను. కోర్టుల్లో ఉన్న కేసులన్నింటిపై ప్రభుత్వం నుంచి judicial officers like Government Pleaders(GP), Advocate General (AG) ఉన్నారు. వారందరితో కలిసి status of the case and position regarding the case కనుక్కోవాలి. It is an important programme in this Government. ముఖ్యమంత్రి గారు కూడా దీనిపై దృష్టి పెడుతున్నారు. జీపీలను, ఏజి గార్లను పిలిపించి సమీక్షా సమావేశాన్ని నిర్వహిస్తే మంచి ఔట్‌కం వస్తుందని నేను భావిస్తున్నాను.

**శ్రీ ధర్మాన కృష్ణదాస్ (SRI DHARMANA KRISHNADAS):** త్వరలోనే ఆ కార్యక్రమం చేపడతాం అధ్యక్షా.

**ప్రశ్న నం.1398(35)** **ప్రభుత్వ ఆసుపత్రులలో నాడు–నేడు కార్యక్రమం**

**సర్వశ్రీ డా. మొండితోక జగన్మోహన రావు, డా. మోపురుగుండు తిప్పేస్వామి, డా. గోపిరెడ్డి శ్రీనివాస రెడ్డి, డా. జరదొడ్డి సుధాకర్ బాబు, శ్రీ గొల్ల బాబూరావు – ఎమ్మెల్యేలు.**

**గౌరవనీయులైన ఉప–ముఖ్యమంత్రి గారు (ఆరోగ్య, వైద్య మరియు కుటుంబ సంక్షేమ శాఖ) దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారాः**

అ) రాష్ట్రంలోని ప్రభుత్వ ఆసుపత్రులను అభివృద్ధి నిమిత్తం ఉద్దేశించిన నాడు–నేడు కార్యక్రమం పూర్తి వివరాలు ఏమిటి;

ఆ) ఈ కార్యక్రమం కింద సంవత్సర వారి నిధుల కేటాయింపు, అభివృద్ధి అయిన ఆసుపత్రుల వివరాలేమిటి?

**గౌరవనీయులైన ఆరోగ్య, వైద్య మరియు కుటుంబ సంక్షేమ శాఖ మంత్రి (శ్రీ ఆళ్ల కాళీకృష్ణ శ్రీనివాస్ (ఆళ్ల నాని)) సమాధానంः**

అ) నాడు–నేడు కార్యక్రమ వివరాలను అనుబంధంగా సభా సమక్షంలో ఉంచడమయింది.

ఆ) ప్రతి పని అమలు దశ ఆధారంగా అవసరత మేరకు నిధులను విడుదల చేయడమవుతుంది.

# అనుబంధం

నాడు-నేడు కార్యక్రమ వివరాలు ఈ క్రింది విధంగా ఉన్నాయి :

I. 18-11-2019 తేదీగల హెచ్ఎం&ఎఫ్‌డబ్ల్యు శాఖ, జి.ఓ.ఆర్.టినెం.631 ద్వారా నాబార్డ్-ఆర్ఐడిఎఫ్-XXV దశ క్రింద ఎపివివిపి నియంత్రణలోని 47 ఆసుపత్రులను పటిష్టపరచడం / స్థాయిని పెంచడానికి రూ.648.51 కోట్ల మొత్తాన్ని మంజూరు చేయడం జరిగింది.

II. 19-12-2019 తేదీగల హెచ్ఎం&ఎఫ్‌డబ్ల్యు శాఖ, జి.ఓ.ఎం.ఎస్.నెం.140 ద్వారా వైఎస్ఆర్ కడప జిల్లాలోని కడప ప్రభుత్వ వైద్య కళాశాలలో డా. వైఎస్ఆర్ క్యాన్సర్ సంరక్షణ కేంద్రాన్ని ఏర్పాటు చేయడం కోసం భవనాలు నిర్మాణం, పరికరాల నిమిత్తం రూ.107.00 కోట్ల మొత్తాన్ని మంజూరు చేయడమయింది.

III. 21-12-2019 తేదీగల హెచ్ఎం&ఎఫ్‌డబ్ల్యు శాఖ, జి.ఓ.ఎం.ఎస్.నెం.144 ద్వారా వైఎస్ఆర్ కడప జిల్లాలోని కడప వద్ద ఎల్.వి.ప్రసాద్ కంటి ఆసుపత్రిని ఏర్పాటు చేయడానికి ఉత్తర్వులను జారీ చేయడమయింది.

IV. 10-01-2020 తేదీగల హెచ్ఎం&ఎఫ్‌డబ్ల్యు శాఖ, జి.ఓ.ఆర్.టి.నెం.13 ద్వారా ప్రస్తుతమున్న 1145 పిహెచ్‌సిలు, 195 సిహెచ్‌సిల నిమిత్తం అధునాతన వ్యాధి నిర్ధారణ పరికరాల సేకరణ కోసం రూ.47.11 కోట్ల మొత్తం.

V. 13-01-2020 తేదీగల హెచ్ఎం&ఎఫ్‌డబ్ల్యు శాఖ, జి.ఓ.ఆర్.టి.నెం.24 ద్వారా శ్రీకాకుళం జిల్లాలోని 366 ఆరోగ్య, వెల్‌నెస్ కేంద్రాలకు భవనాల నిర్మాణం కోసంరూ.8418.00 లక్షల మొత్తాన్ని మంజూరు చేయడమయింది.

VI. 24-01-2020 తేదీగల హెచ్ఎం&ఎఫ్‌డబ్ల్యు శాఖ, జి.ఓ.ఆర్.టి.నెం.38 ద్వారా నాబార్డు XXIV నిధులను వినియోగించడం కోసం రూ.12.60 కోట్ల మొత్తంతో అనంతపురం జిల్లా ధర్మవరంలోని సిహెచ్‌సి స్థాయిని 50 పడకల నుండి 100 పడకలకు పెంచడానికి బదులుగా ఎంసిహెచ్ బాక్ నిర్మాణం కోసం ఉతర్వులను జారీ చేయడమయింది.

VII. 29-01-2020 తేదీగల హెచ్ఎం&ఎఫ్‌డబ్ల్యు శాఖ, జి.ఓ.ఆర్.టి.నెం.57 ద్వారా వైఎస్ఆర్ కడప జిల్లాలోని పులివెందుల నియోజకవర్గంలో 4 పిహెచ్‌సి భవనాల పునః నిర్మాణం కోసం రూ.574.00 లక్షల మొత్తాన్ని మంజూరు చేయడమయింది.

VIII. 17-02-2020 తేదీగల హెచ్ఎం&ఎఫ్‌డబ్ల్యు (డి1) శాఖ, జి.ఓ.ఆర్.టి.నెం.134 ద్వారా రాష్ట్రంలోని 13 జిల్లాలలో నాడు-నేడు క్రింద, 149 ప్రాధమిక ఆరోగ్య కేంద్రాల నిర్మాణం కోసం రూ.25699 లక్షల మొత్తాన్ని మంజూరు చేయడమయింది. మరియు 989 పిహెచ్‌సిలను పటిష్టపరచడానికి రూ.41354 లక్షల మొత్తాన్ని మంజూరు చేయడమయింది.

IX. పరిపాలక మంజూరు క్రింద 27-04-2020 తేదీగల హెచ్ఎం&ఎఫ్‌డబ్ల్యు (డి1) శాఖ, జి.ఓ.ఆర్.టి.నెం.250 ద్వారా (శ్రీకాకుళం జిల్లాలోని నౌగామ్, బొంతు గ్రామాలు, చిత్తూరు జిల్లాలోని కోటల్ గ్రామం, అనంతపురం జిల్లాలోని దర్గా హోన్నూరు గ్రామం, కృష్ణా జిల్లాలోని పెదపారుపుడి గ్రామం, పశ్చిమ గోదావరి జిల్లాలోని బ్రాహ్మణగూడెం గ్రామం, కర్నూలు జిల్లాలోని దీబగుంట గ్రామంలోని పిహెచ్‌సిల నిర్మాణ పనులకు మరియు గుంటూరు జిల్లా రెపల్లె దురుపూడి పిహెచ్‌సి స్థాయిని పెంచడానికి రూ.11.79 కోట్ల మొత్తాన్ని మంజూరు చేయడమయింది.

X. 03-08-2020 తేదీగల హెచ్ఎం&ఎఫ్‌డబ్ల్యు శాఖ, జి.ఓ.ఆర్.టి.నెం.345 ద్వారా కర్నూలు జిల్లాలోని బేతంచర్ల యుపిహెచ్‌సిని 30 పడకల సిహెచ్‌సిగా స్థాయిని పెంచడానికి రూ.10.00 లక్షలను మంజూరు చేయడమయింది.

XI. 27-08-2020 తేదీగల హెచ్ఎం&ఎఫ్‌డబ్ల్యు శాఖ, జి.ఓ.ఆర్.టి.నెం.383 ద్వారా ఎపివివిపి ఆసుపత్రులకు సంబంధించిన 94 పనుల నిమిత్తం నాబార్డ్ ఆర్ఐడిఎఫ్-XXVI దశ క్రింద రూ.43696.36 లక్షల మొత్తాన్ని మంజూరు చేయడమయింది.

XII. 12-09-2020 తేదీగల హెచ్ఎం&ఎఫ్‌డబ్ల్యు శాఖ, జి.ఓ.ఎం.ఎస్.నెం.113 ద్వారా కృష్ణా జిల్లా మచిలీపట్నంలో ప్రభుత్వ వైద్య కళాశాల ఏర్పాటు నిమిత్తం రూ.550 కోట్ల మొత్తాన్ని మంజూరు చేయడమయింది.

XIII. 12-09-2020 తేదీగల హెచ్ఎం&ఎఫ్‌డబ్ల్యు శాఖ, జి.ఓ.ఎం.ఎస్.నెం.114 ద్వారా గుంటూరు జిల్లా పిడుగురాళ్ళలో ప్రభుత్వ వైద్య కళాశాల ఏర్పాటు నిమిత్తం రూ.500 కోట్ల మొత్తాన్ని మంజూరు చేయడమయింది.

XIV. 12-09-2020 తేదీగల హెచ్ఎం&ఎఫ్‌డబ్ల్యు శాఖ, జి.ఓ.ఎం.ఎస్.నెం.116 ద్వారా విశాఖపట్నం జిల్లా పాడేరులో ప్రభుత్వ వైద్య కళాశాల ఏర్పాటు నిమిత్తం రూ.500 కోట్ల మొత్తాన్ని మంజూరు చేయడమయింది.

XV. 28-09-2020 తేదీగల హెచ్ఎం&ఎఫ్‌డబ్ల్యు శాఖ, జి.ఓ.ఎం.ఎస్.నెం.120 ద్వారా మౌలిక సదుపాయాలు & పరికరాలు / ఫర్నిచర్ నిమిత్తం శ్రీకాకుళం జిల్లా, సీతంపేటలో విజయనగరం జిల్లా పార్వతీపురంలో, తూర్పు గోదావరి జిల్లా రంపచోడవరంలో, పశ్చిమ గోదావరి జిల్లా బుట్టాయ్ గూడెంలో, ప్రకాశం జిల్లా డోర్నాలలో 5 మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రులను ఏర్పాటు చేయడం కోసం (ప్రతి ఆసుపత్రికి రూ.49.26 కోట్లు) రూ.246.30 కోట్ల మొత్తాన్ని మంజూరు చేయడమయింది.

XVI. 09-03-2021 తేదీగల హెచ్ఎం&ఎఫ్‌డబ్ల్యు శాఖ, జి.ఓ.ఎం.ఎస్.నెం.25 తో పాటుగా 12-09-2020 తేదీగల హెచ్ఎం&ఎఫ్‌డబ్ల్యు శాఖ, జి.ఓ.ఎం.ఎస్.నెం.115 ద్వారా వైఎస్ఆర్ కడప జిల్లా పులివెందులలో ప్రభుత్వ వైద్య కళాశాల ఏర్పాటు నిమిత్తం రూ.500 కోట్ల మొత్తాన్ని మంజూరు చేయడమయింది.

XVII. 22-03-2021 తేదీగల హెచ్ఎం&ఎఫ్‌డబ్ల్యు శాఖ, జి.ఓ.ఎం.ఎస్.నెం. 32 ద్వారా నాడు-నేడు కార్యక్రమం క్రింద ప్రస్తుతమున్న 13 వైద్య కళాశాలలు, వాటి అనుబంధ సంస్థలను పటిష్టపరచడం కోసం రూ.3850 కోట్ల మొత్తానికి ప్రభుత్వం పరిపాలక మంజూరును ఇచ్చింది.

XVIII. 22-03-2021 తేదీగల హెచ్ఎం&ఎఫ్‌డబ్ల్యు శాఖ, జి.ఓ.ఎం.ఎస్.నెం.33 ద్వారా నాడు-నేడు కార్యక్రమం క్రింద రాష్ట్రంలో 12 నూతన వైద్య కళాశాలల ఏర్పాటు నిమిత్తం రూ.5800 కోట్ల మొత్తాన్ని మంజూరు చేయడమయింది.

**డా.మొండితోక జగన్మోహన రావు (DR. MONDITHOKA JAGANMOHANA RAO)(నందిగామ):** రాష్ట్ర ప్రజల వైద్యానికి, ఆరోగ్యానికి, కుటుంబ సంక్షేమానికి సంబంధించి గతంలో ఉన్న పరిస్థితులు, ఈ ప్రభుత్వం వచ్చిన తరవాత జగన్మోహన్ రెడ్డి గారి ఆధ్వర్యంలో ఏ దశకు వెళ్లాయనే చర్చల్లో భాగంగా మాట్లాడడానికి నాకు అవకాశం ఇచ్చినందుకు ధన్యవాదాలు అధ్యక్షా.

ప్రజల సంపూర్ణ ఆరోగ్యం ఈ ప్రభుత్వ ప్రధాన ఉద్దేశం. అంటే రోగ నిర్ధారణ పరీక్ష, ట్రీట్‌మెంట్, నివారణ కావచ్చు. అట్టడుగు స్థాయి నుంచి పై వరకు, from Sub-centre to tertiary health care వరకు ఏ విధంగా మేలు చేయగలం అనే ఉద్దేశంతో నాడు–నేడు కార్యక్రమం ప్రభుత్వం చేపట్టింది. ఇది comprehensive health system కోసం భారతదేశ ప్రమాణాలను అందుకోడానికి నిర్దేశించబడి ప్రజా ఆరోగ్యానికి కచ్చితంగా అమలు చేస్తున్న కార్యక్రమం.

ఆంధ్రప్రదేశ్‌లోని పాఠశాలలు భారతదేశంలోని ఇతర రాష్ట్రాలకు మార్గదర్శకాలుగా మారాయి. దానిని అందరూ ఆమోదించి కీర్తిస్తున్నారు. అదే విధంగా వైద్యాన్ని కూడా అట్టడుగు స్థాయి ప్రజల వరకు తీసుకువెళ్లాలి, రాష్ట్రంలోని పేద వారికి అన్ని విధాలా ఆరోగ్యాన్ని అందించాలన్న ఉద్దేశంతో చేపట్టబడిన కార్యక్రమం ఇది. దానిని దృష్టిలో పెట్టుకొని దాదాపు పది వేల పై చిలుకు Village Health Clinics, Urban Primary Health Centres in Urban areas, ఇప్పటికే ఉన్న 1100 Primary Health Centres, Community Health Centres, District Hospitals, Area Hospitals, Medical Colleges ను ఉన్నత ప్రమాణాలకు తీసుకెళ్ళడానికి ప్రభుత్వం చిత్తశుద్ధితో పని చేస్తుంది. ఇప్పటి వరకు వీటికి infrastructure development కోసం దాదాపు రూ.16,000కోట్లు కేటాయించింది.

Sub Centre స్థానంలో Village Health Clinics పెట్టి Mid Level Health providers ను ఇస్తూ అదే చోట దాదాపు 14 టెస్ట్‌లను చేయడమే కాకుండా ప్రజల్లో awareness create చేయాలి. ఉదాహరణకు Non communicable diseases like diabetes, hyper tension ని ఎలా treat చేయవచ్చో, అలాగే communicable diseases ను ఎలా నివారించ వచ్చో, ప్రాథమిక చికిత్స, ophthalmic కావచ్చు, దానిని ఒక సెంటర్‌గా పెడుతూ, అనుమానాలను నివృత్తి చేసుకోడానికి టెలీ మెడిసిన్‌ను ఏర్పాటు చేసి, జిల్లాకు ఒక హబ్‌ను ఏర్పాటు చేయడం లాంటి హెల్త్ కేర్ సిస్టంను నాడు–నేడు కార్యక్రమం భాగంలో మార్చడం జరిగింది.

Primary Health Centres, District Hospitals, Area Hospitals, Medical Colleges ను పటిష్టపరచడమే కాకుండా ప్రజలకు అందుబాటులోకి తేవడానికి వాటిలో రోగ నిర్ధారణ పరీక్ష కావచ్చు, ట్రీట్‌మెంట్, నివారణ కావచ్చు. వీటికి కావలసిన 9,000 పోస్టులను భర్తీ చేశారు. 14,000 పై చిలుకు పోస్టులను రిక్రూట్ చేయడానికి ప్రాసెస్ కూడా ప్రారంభించారు.

మన రాష్ట్రంలో ఉండే వైద్యం భారతదేశ ప్రమాణాలకు అనుగుణంగా, Medical Colleges కు National Medical Commission ఏవైతే ప్రమాణాలు ఇచ్చిందో దానికి అనుగుణంగా మార్చడానికి ప్రయత్నం చేస్తున్నారు.

మనకున్న Primary Health Centres భారతదేశ ప్రమాణాలకు అనుగుణంగా చూసుకుంటే 1300 Health Centres ను ప్రమాణాలకు అనుగుణంగా National Quality Health Standards

కు టెస్ట్ చేస్తే అందులో దాదాపు 1100 పై చిలుకు సెలెక్ట్ అయ్యాయి. వీటిని కేంద్ర ప్రభుత్వం National Health Systems Resource Centre (NHSRC)కు పంపడానికి రంగం సిద్ధం చేశాం. ప్రతి పార్లమెంట్ నియోజకవర్గంలో ఒక మెడికల్ కాలేజ్ ఉండాలని జగన్మోహన్ రెడ్డి గారు సూచించారు. దాని కనుగుణంగా పదహారు మెడికల్ కాలేజీలు ప్రారంభించారు. వీటికి అనుబంధంగా నర్సింగ్ కాలేజీలు కూడా ప్రారంభించారు.

**ఉ.9.40**

వీటి ప్రధాన ఉద్దేశం వైద్యానికి ఎక్కువ దూరం వెళ్లకుండా ఉండేలా, అదే విధంగా స్పెషాలిటీ కోర్సులు మరియు సూపర్ స్పెషాలిటీ కోర్సులు, మెడికల్ కాలేజీల్లో అంటే ఆంకాలజీ కావచ్చు, cardiothoracic సర్జరీ కావచ్చు, యూరాలజీ కావచ్చు, పీడియాట్రిక్ కావచ్చు, ప్లాస్టిక్ సర్జరీ కావచ్చు వీటన్నింటినీ అందుబాటులోకి తీసుకొచ్చారు.

కడపలో క్యాన్సర్ కేర్ సెంటర్ని, మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ని, కర్నూల్‌లో అత్యున్నత ప్రమాణాలతో కూడిన క్యాన్సర్ హాస్పిటల్ కొరకు సన్నాహాలు చేయడం మనందరికీ తెలిసినదే. ఈ సంవత్సరం ఆరోగ్య రంగానికి సుమారు 24శాతం ప్రభుత్వం బడ్జెట్‌లో కేటాయించింది. ఈ ప్రభుత్వం అనుకున్న విధంగా పనులు జరుగుతున్నాయి, ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ మార్చి 2022 కల్లా పూర్తి చేయగలుగుతాం. అలాగే కొన్ని కాలేజీల నిర్మాణం కూడా పూర్తి చేసుకోగలుగుతాం. కాబట్టి ప్రజలకు అన్ని విధాలుగా అత్యుత్తమ ప్రమాణాలతో కూడిన వైద్యాన్ని అందించడానికి ప్రభుత్వం కట్టుబడి ఉంది. మినిస్టర్‌గారు దానికి సమాధానం చెప్పడం జరిగింది. నాకు మాట్లాడే అవకాశం ఇచ్చినందుకు ధన్యవాదాలు తెలియజేస్తున్నాను.

**డా. మోపురుగుండు తిప్పేస్వామి (DR. MOPURUGUNDU THIPPESWAMY) (మడకశిర)**: అధ్యక్షా, ఈ రోజు హెల్త్ కేర్ సిస్టం వివిధ రాష్ట్రాల్లో ఏవిధంగా పనిచేస్తున్నాయి, మన రాష్ట్రంలో ఏ విధంగా పనిచేస్తున్నాయనేది ఒకసారి పరిశీలించినప్పుడు చాలా ఆశ్చర్యం వేసింది. దేశంలో అన్ని రాష్ట్రాల కన్నా హెల్త్ కేర్ సిస్టంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం చాలా ముందు ఉందనేది చాలా స్పష్టంగా ఉంది. బడ్జెట్ అలొకేషన్‌లో, ఆసుపత్రుల ఇంప్రూవ్‌మెంట్‌లో, మిగతా ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ డెవలప్‌మెంట్‌లో ఏ విధంగా చూసినా, ఏ విధంగా వివరాలు సేకరించినా కూడా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం దేశంలోనే అన్ని రాష్ట్రాల కన్నా మంచి హెల్త్ కేర్ ఇస్తోంది, వైద్య రంగానికి అత్యధిక ప్రాముఖ్యత ఇస్తోందనేది అర్థమౌతుంది.

మొన్న ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో హెల్త్ మినిస్టర్ గారు, ముఖ్యమంత్రిగారి ఆశీర్వాదంతో సుమారు 6శాతం బడ్జెట్‌ను హెల్త్ కొరకు కేటాయించడం చాలా గొప్ప విషయం. ఈ సంవత్సరం సుమారుగా రూ.13,830కోట్లను హెల్త్ కోసం కేటాయించగా గత సంవత్సరం రూ.11,419కోట్లను మంజూరు

చేశారు. అంటే సుమారు 21శాతం బడ్జెట్‌ను పెంచారు. ఈ రాష్ట్ర ప్రజల ఆరోగ్యం గురించి ఆలోచిస్తున్న ప్రభుత్వం ఇదే.

ఇంతటితో ఆగకుండా మన ముఖ్యమంత్రిగారు విద్యార్థులు బాగుండాలి, వారికి చదువు బాగా రావాలని "నాడు-నేడు" అనే కార్యక్రమాన్ని స్కూల్స్‌లో ప్రారంభించారు. అదే విధంగా రాష్ట్ర ప్రజల ఆరోగ్యం బాగుండాలి, ప్రజలు ఆరోగ్యవంతులుగా ఉండాలని, "నాడు-నేడు" కార్యక్రమాన్ని హాస్పిటల్స్‌లో కూడా ప్రస్తుతం అమలుచేస్తోందని తెలియజేస్తున్నాను.

"నాడు-నేడు" కార్యక్రమాన్ని మూడు ఫేజుల్లో మూడు సంవత్సరాల్లో పూర్తి చేస్తానని, ఈ రాష్ట్రంలో హెల్త్ కేర్ సిస్టంను పూర్తిగా అభివృద్ధి చేసి ప్రజలకు వైద్యపరంగా అన్ని సౌకర్యాలు కలుగజేస్తానని ముఖ్యమంత్రిగారు హామీ ఇచ్చి రూ.15,337కోట్లను ఖర్చు చేయబోతున్నారు. ఫస్ట్ ఫేజ్‌లో సబ్ సెంటర్స్, సెకండ్ ఫేజ్‌లో ప్రైమరీ హెల్త్ సెంటర్స్, థర్డ్ ఫేజ్‌లో మెడికల్ కాలేజీలు, టీచింగ్ ఆసుపత్రులు, జిల్లా ఆసుపత్రులు ఇవన్నీ మూడు ఫేజులుగా విభజించి ఫస్ట్ ఫేజ్‌కు రూ.1128కోట్లు, రెండవ ఫేజ్‌లో రూ.1912కోట్లు సుమారుగా మొత్తం రూ.15,337కోట్ల నిధులు కేటాయించారు. పనులు ప్రారంభమయ్యాయి. కొత్తగా 7,458 సబ్ సెంటర్స్ కడుతున్నారు. పాతవి కూడా రిపేర్లు ప్రారంభమయ్యాయి. ప్రజలకు చక్కటి ఆరోగ్య కేంద్రాలను అందించాలి, ఇప్పుడున్న ఆసుపత్రుల్లో ఏ రకమైన మౌలిక సదుపాయాలు లేవు. సబ్ సెంటర్లో కూర్చోడానికి కూడా పరిస్థితి బాగోలేదని నాడు-నేడు కింద సబ్ సెంటర్లు ఇవ్వడం జరిగింది. సెకండ్ ఫేజ్‌లో ఏరియా హాస్పిటల్స్‌కి, కమ్యూనిటీ హెల్త్ సెంటర్స్‌కి, ప్రైమరీ హెల్త్ సెంటర్స్‌కి సుమారుగా రూ.1912కోట్లను ఖర్చు చేస్తున్నారు. మూడవది, మెడికల్ కాలేజీ హాస్పిటల్స్, టీచింగ్ హాస్పిటల్స్ ఉన్నాయి. నేను 1972లో ఎంబిబిఎస్‌లో చేరాను. 1972 నుంచి 11 ప్రభుత్వ మెడికల్ కాలేజీలు ఉన్నాయి. జగన్మోహన్‌రెడ్డిగారు ముఖ్యమంత్రి అయిన తరవాత 16 మెడికల్ కాలేజీలు ప్రారంభించారు. అప్పటివరకు కూడా 11 ప్రభుత్వ మెడికల్ కాలేజీలు మాత్రమే ఉండేవి. ప్రైవేటు కాలేజీలు ఉండవచ్చు అది డిఫరెంట్ aspect. ఇప్పుడు మొత్తం 27 ప్రభుత్వ మెడికల్ కాలేజీలు ఉన్నాయి. టీచింగ్ ఆసుపత్రులు ఉన్నాయి. నాడు-నేడు కింద డాక్టర్లు, నర్సులు, పారా మెడికల్, లేబరేటరీ సిబ్బంది, ఎక్విప్‌మెంట్స్ ఏమి కావాలన్నా కూడా ఇతర రాష్ట్రాల్లోని పెద్ద పెద్ద కార్పొరేట్ ఆసుపత్రులకు తీసిపోని విధంగా మెడికల్ హెల్త్ కేర్ సిస్టంను బ్రహ్మాండంగా అభివృద్ధి చేస్తున్నారు. నేను ఒక చిన్న విషయం తెలియజేస్తున్నాను. "డాక్టర్లు రూరల్ ఏరియాలకి వెళ్లరు, అక్కడ పని చేయరు, వాళ్లకు ఇంట్రస్ట్ ఉండదు" అని చంద్రబాబునాయుడుగారు చాలా సార్లు అన్నారు. నేను కూడా ఒక డాక్టర్‌ని. "డాక్టర్స్ రూరల్ ఏరియాలకు వెళ్లడానికి రెడీగా ఉన్నారు", ప్రైమరీ హెల్త్ సెంటర్స్‌లో సదుపాయాలు కలుగజేయమని చాలా సార్లు చంద్రబాబునాయుడుగారికి చెప్పాం. గతంలో రూరల్ ఏరియా హాస్పిటల్స్‌లో చైర్లు, మందులు, ఇన్‌ఫ్రాస్ట్రక్చర్, లేబరేటరీ ఫెసిలిటీస్ ఉండేవి కావు, బీ-కాంప్లెక్స్ మాత్రలు, పిసిటీ మాత్రలు రాయమని చెప్పేవారు. ప్రస్తుతం మెడికల్ కాలేజీ పనులు ఆల్‌రెడీ

ప్రారంభమయ్యాయి. కాలేజీల పనులు తొందరగా పూర్తి చేసి వైద్య రంగాన్ని మరింత బలోపేతం చేయాలని మీ తరఫున మంత్రి గారిని కోరుతున్నాను.

**MR.SPEAKER**: Members are making statements. తిప్పేస్వామి గారూ, ప్రభుత్వాన్ని క్వశ్చన్ చేసి మంత్రి గారిచే సమాధానం రాబట్టండి.

**డా. గోపిరెడ్డి శ్రీనివాస రెడ్డి (DR. GOPIREDDY SRINIVASA REDDY)(నరసరావుపేట)**ః ధన్యవాదాలు, అధ్యక్షా, "నాడు–నేడు" అనే కార్యక్రమం చాలా బ్రహ్మాండమైన కార్యక్రమం. మంత్రిగారిని రెండు విషయాలు అడగదలుచుకున్నాను. ప్రభుత్వ టీచింగ్ ఆసుపత్రుల్లో సీటీ స్కాన్ అండ్ ఎమ్ఆర్ఐ స్కాన్ యంత్రాలు చాలా చోట్ల లేవు. కొన్ని చోట్ల ఉన్నా అవి పని చేయని పరిస్థితుల్లో ఉన్నాయి. వాటిని కచ్చితంగా ఆపరేషన్‌లోకి తీసుకురావాలి. చాలా చోట్ల సీటీ స్కాన్‌లు మాత్రమే ఉన్నాయి. ఎమ్ఆర్ఐ స్కాన్లు బయటికి వెళ్లి చేయించుకోవాల్సి వస్తోంది. నాడు–నేడులో ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ డెవలప్ చేస్తున్నాం కాబట్టి ఇందులో ఎమ్ఆర్ఐ స్కానింగ్ కూడా ప్రభుత్వ హాస్పిటల్స్‌లో తీసుకు వస్తే టీచింగ్ హాస్పిటల్స్‌లో చాలా బాగుంటుందని నా అభిప్రాయం. దాని మీద మంత్రిగారు వివరణ ఇవ్వాలని కోరుతున్నాను.

**ఉ.9.50**

అలాగే టీచింగ్ హాస్పిటల్స్‌లో ఆపరేషన్ థియేటర్లు ఖాళీ లేక పేషెంట్లు ఇబ్బంది పడుతున్నారు. ఆపరేషన్ పోస్ట్ చేసిన రోజు కేవలం రెండు, మూడు సర్జరీలు మాత్రమే జరుగుతున్నాయి. మళ్లీ వారం వరకు ఆ డిపార్ట్‌మెంట్‌కు అవకాశం రావడం లేదు. అందువల్ల మంత్రిగారిని మీ ద్వారా కోరేది ఏమిటంటే టీచింగ్ హాస్పిటల్స్‌లో సర్జికల్ డిపార్ట్‌మెంట్‌కి సరిపడా ఆపరేషన్ థియేటర్లు ఏర్పాటు చెయ్యగలిగితే కచ్చితంగా సర్జరీల సంఖ్య పెరుగుతుంది. డాక్టర్లు పేషెంట్లను తొందరగా పంపించేందుకు అవకాశం ఉంటుందని తెలియజేస్తున్నాను. గతంలో ముఖ్యమంత్రి గారు గుంటూరు హాస్పిటల్ సందర్శించినపుడు గుంటూరు మెడికల్ కాలేజ్‌లో న్యూరో అండ్ కార్డియాక్ సెంటర్ ఏర్పాటు చెయ్యాలని వారి దృష్టికి తీసుకెళ్లాం. ఆరు ఎకరాల స్థలం కూడా కేటాయించడం జరిగింది. ఈ ప్రతిపాదన పూర్తి చేస్తే బ్రహ్మాండంగా ఉంటుంది. న్యూరో అండ్ కార్డియాక్ సెంటర్ విడిగా ఏర్పాటు చేస్తే ఎక్కువ మంది రోగులు లబ్ధి పొందుతారు. వారికి ట్రీట్‌మెంట్ కూడా బాగుంటుంది. ఎందుకంటే ఇలాంటి సెంటర్లు నిమ్స్‌లో కానీ, నిమ్‌హాన్స్‌లో కానీ పెద్ద పెద్ద హాస్పిటల్స్‌లో బాగా సక్సెస్ అయ్యాయి. ఇలాంటి సెంటర్లు ఉండడం వలన రోగి నేరుగా కాజువాలిటీ వార్డ్‌కు వెళ్లి అక్కడి నుంచి న్యూరాలజీ డిపార్ట్‌మెంట్‌కు, కార్డియాలజీ డిపార్ట్‌మెంట్‌కు వెళ్లడం వలన సమయం వృథా అవ్వకుండా వాళ్లకి ట్రీట్‌మెంట్ చెయ్యడానికి అవకాశం ఉంటుంది. ఈ మూడు అంశాలు పరిగణనలోకి తీసుకుని వివరాలు మంత్రిగారు తెలియజేయవలసిందిగా మీ ద్వారా కోరుతున్నాను. ధన్యవాదాలు అధ్యక్ష.

**డా.జరదొడ్డి సుధాకర్ బాబు (DR. JARADODDI SUDHAKAR BABU)(కోడుమూరు):** అధ్యక్షా, ప్రభుత్వ ఆసుపత్రులలో నాడు–నేడు కార్యక్రమంపై నాకు మాట్లాడడానికి అవకాశం ఇచ్చిన

మీకు, మన ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి గారికి ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. దాదాపుగా నాలుగు జిల్లాల రోగులు మా కర్నూలు జిల్లా ప్రభుత్వ ఆసుపత్రికే వస్తున్నారు. కానీ మా కర్నూలు జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో ఎమర్జెన్సీ వార్డ్ చాలా తక్కువ స్థలంలో ఉంది. ఎమర్జెన్సీ వార్డ్‌ను పెంచడానికి చాలా ఎకరాల స్థలం కూడా ఉందని మీ ద్వారా మంత్రిగారికి తెలియజేస్తున్నాను. తెలంగాణా, కడప, కర్నూలు, అనంతపురం, బళ్లారి నుంచి యాక్సిడెంట్ కేసులన్నీ మా కర్నూలు జిల్లా ప్రభుత్వ ఆసుపత్రికి వస్తాయి. న్యూరో సర్జరీ వార్డ్, వెంటిలేటర్లు, ఎమర్జెన్సీ, ఆపరేషన్ థియేటర్లు చాలా చిన్నగా ఉన్నాయి. నాడు-నేడులో వాటిని ఇంకా పెంచాల్సిన బాధ్యత ఉంది. ఈ రెండు మాత్రం కచ్చితంగా చెయ్యాలి. శాసనసభ్యులు శ్రీనివాస్‌రెడ్డి గారు చెప్పినట్లు ఎమ్ఆర్ఐ, సీటీ స్కాన్లు మా కర్నూలు జిల్లా జనరల్ ఆసుపత్రిలో కూడా ఉండేటట్లు చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను. ఈ కార్యక్రమంపై మాట్లాడేందుకు అవకాశం ఇచ్చినందుకు కచ్చితంగా రాజశేఖర్‌రెడ్డి గారి గురించి మాట్లాడేందుకు అవకాశం ఇవ్వాలని కోరుకుంటున్నాను.

**మిస్టర్ స్పీకర్ (MR.SPEAKER)**ః సుధాకర్‌గారు దీనిపై షార్ట్ డిస్కషన్ ఉంది. దానిలో మీకు మాట్లాడేందుకు ఛాన్స్ ఇస్తాను. అప్పుడు మాట్లాడండి. I have this list of signatories. (శ్రీ చింతల రామచంద్రా రెడ్డిని ఉద్దేశించి) Every time you are creating problem to me. ఏ విధంగా మీరు డిమాండ్ చేస్తారు? ఇందులో ఉన్న సిగ్నేటరీస్ అయిన తరువాత నాన్ సిగ్నేటరీస్‌కు తప్పనిసరిగా అవకాశం ఇస్తాను.

**శ్రీ గొల్ల బాబూరావు (SRI GOLLA BABU RAO)(పాయకరావుపేట)**: అధ్యక్షా, ఈరోజు వైద్య శాఖలో నాడు-నేడు పథకం గురించి మాట్లాడడానికి అవకాశం కల్పించిన తమరికి, గౌరవ ముఖ్యమంత్రి గారికి ప్రత్యేక నమస్కారాలు తెలియజేస్తున్నాను. రెండు, మూడు పాయింట్లు మంత్రిగారి దృష్టికి తీసుకురావాలని అనుకుంటున్నాను. ఈ రోజు రాష్ట్రంలో విద్య, వైద్యం రెండూ కార్పోరేట్ వర్గాలకు సొంతం చేసిన మనిషి మన మాజీ ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబునాయుడు గారు. సమాజంలో ప్రతి ఒక్కరికి మొదటగా కావలసింది ఆరోగ్యం, రెండవది విద్య. ఈ రెండు విషయాలలో మన గౌరవ ముఖ్యమంత్రి గారు తీసుకున్న నిర్ణయాలు రాష్ట్రంలో చక్కటి ఫలితాలు ఇస్తున్నాయి. ఎందుకు చెబుతున్నానంటే ఈ మధ్య కరోనా కాలంలో పి.హెచ్‌సి లో పనిచేసే ఆయాలు, ఏఎన్ఎమ్‌లు, మెడికల్ స్టాఫ్ చేసిన సర్వీస్‌ను ఈ రాష్ట్రం ఎప్పుడూ మర్చిపోదు. వారు సేవలు చెయ్యడం వల్లే చాలామంది చావు అంచు వరకు వెళ్లినవారు బయటపడి సుఖంగా జీనిస్తున్నారనడంలో ఏ మాత్రం సందేహం లేదు. ఈ రోజు ఆరోగ్యం విషయంలో గౌరవ ముఖ్యమంత్రిగారు చూపిస్తున్న ముందు చూపు వల్ల భావి తరాలలో ప్రతి పేదవాడికి చక్కని ఆరోగ్యం, మెడికల్ ఫెసిలిటీస్ అందుబాటులోకి వస్తాయి. గౌరవ ముఖ్యమంత్రి గారు వచ్చిన తరువాత 108 వాహనాలు సుమారు 1100 ప్రవేశపెట్టారు. పేదవర్గాలకు ఏ రకమైన ఇబ్బంది వచ్చినా 108 వాహనంలో హాస్పిటల్‌కు తీసుకువెళ్లే సదుపాయం కల్పించిన గౌరవ ముఖ్యమంత్రి గారికి పాదాభివందనాలు తెలియజేసుకుంటున్నాను. ఇప్పటికీ గ్రామాలలో చాలా మంది

పేదవర్గాలు ఆరోగ్యం సరిగా లేక, సరైన వైద్య సదుపాయాలు లేక బాధపడుతున్న సంగతి మనం కళ్లారా చూస్తూనే ఉన్నాం.

మా నియోజకవర్గంలో రెండు Community Health Centres (CHCs), యాభై పడకల ఆసుపత్రిని గౌరవ ముఖ్యమంత్రి శాంక్షన్ చేశారు. Construction is also under progress. దాంట్లో స్టాఫ్ సరిపడా లేకపోవడం వల్ల ఎంతోమంది పేషెంట్లు హాస్పిటల్‌కు వచ్చి వెనక్కి తిరిగి వెళ్లిపోతున్నారు. మా నియోజకవర్గం దగ్గర్లో ఏ హాస్పిటల్స్ లేవు. విశాఖపట్నం హాస్పిటల్‌కు వెళ్లాలంటే సుమారు రెండు గంటలు ప్రయాణం చెయ్యవలసి వస్తోంది. ఆ రెండు గంటలలోనే ఎంతో మంది ప్రాణాలు విడుస్తున్న తీరును కళ్లారా చూశాను. గౌరవ మంత్రి గారిని కోరేదేమిటంటే మా Community Health Centres (CHCs)లలో డాక్టర్స్‌ను, పారామెడికల్ స్టాఫ్‌ను నియమించినట్లైతే మాలాంటి వెనుకబడిన నియోజకవర్గానికి ఎంతో సహాయం చేసినవారు అవుతారని మీ ద్వారా గౌరవ మంత్రిగారిని కోరుతున్నాను.

రెండవది, మా నక్కపల్లి ఏరియాలో యాక్సిడెంట్లు చాలా అధికంగా అవుతున్నాయి. నక్కపల్లి దగ్గర యాక్సిడెంట్ అని మనం టీవీల్లో చూస్తుంటాం. సాధ్యమైనంత వరకు యాక్సిడెంట్ నుంచి బయట పడాలంటే ఒక ట్రామా సెంటర్ చాలా అవసరమని మీద్వారా గౌరవ మంత్రి గారికి తెలియజేస్తున్నాను. ప్రతి పేదవాడికి ఆరోగ్యం అందుబాటులో ఉండాలనే ఉద్దేశంతో ఈ రకమైన చర్యలు తీసుకుంటున్న గౌరవ ముఖ్యమంత్రిగారికి నా ధన్యవాదాలు తెలియజేసుకుంటున్నాను.

**ఉ.10.00**

(శ్రీ చింతల రామచంద్రారెడ్డి మాట్లాడటానికి అవకాశం ఇవ్వాలని కోరారు)

**మిస్టర్ స్పీకర్ (MR.SPEAKER) :** మీరు క్వశ్చన్ ఫామ్‌లో అడగాలి. Don't make any statement.

**శ్రీ చింతల రామచంద్రా రెడ్డి (SRI CHINTHALA RAMACHANDRA REDDY):** అధ్యక్షా, సభ్యులు లేనప్పుడన్నా అవకాశం ఇవ్వాలి.

**మిస్టర్ స్పీకర్ (MR.SPEAKER) :** సభ్యులెందుకు లేరు?

**శ్రీ చింతల రామచంద్రా రెడ్డి (SRI CHINTHALA RAMACHANDRA REDDY):** ఈరోజు సభలో తక్కువ మంది సభ్యులున్నారు కదా;

**మిస్టర్ స్పీకర్ (MR.SPEAKER) :** సభ్యులు తక్కువ మందేమీ లేరు. Comparative to other days ఈరోజే ఎక్కువ మంది ఉన్నారు. మీరు మాట్లాడండి.

**శ్రీ చింతల రామచంద్రా రెడ్డి (SRI CHINTHALA RAMACHANDRA REDDY)ః** అధ్యక్షా, పీలేరు ప్రభుత్వ ఆసుపత్రిలో 50 పడకల నుంచి 100 పడకలకు పెంచుతూ ఈ రోజు ముఖ్యమంత్రి గారు ఉత్తర్వులు ఇచ్చారు. వాయల్పాడులో 30 పడకల నుంచి 50 పడకలకు పెంచుతూ ఉత్తర్వులు జారీ చేశారు. పనులు జరుగుతున్నాయి. అందుకు వారికి ధన్యవాదాలు తెలియచేస్తున్నాను. మూత్రపిండాల వైఫల్యం చెందిన వారు, డయాలసిస్ కోసం చాలా రోజులు వెయిట్ చేస్తున్నారు. చిత్తూరు జిల్లాలో చిత్తూరు, మదనపల్లి, తిరుపతిలలో మాత్రమే డయాలసిస్ సెంటర్లున్నాయి. గౌరవ మంత్రి గారికి విజ్ఞప్తి చేసేదేమంటే పీలేరు ప్రభుత్వ ఆసుపత్రిలో 50 పడకల నుంచి 100 పడకలకు పెంచుతున్న నేపథ్యంలో, రాష్ట్రంలో 100 పడకలు ఉన్న ఏ ఆసుపత్రిలోనైనా సరే డయాలసిస్ యంత్రాలు పెట్టి డయాలసిస్ రోగులకు సౌకర్యం కలుగచేస్తే బాగుంటుంది. దీనిని పరిశీలించాలని తమరి ద్వారా ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నాను.

నాడు-నేడు ద్వారా ఇన్ని సౌకర్యాలు కలుగచేస్తున్నప్పటికీ, ఇంత మంది సిబ్బంది నియామకం, వైద్యుల నియామకం చేపడుతున్నప్పటికీ పేద ప్రజలు షుగర్, బీపీ పరీక్షలు, ఎక్స్‌రే తీయించుకునేందుకు, రక్త పరీక్షలు చేయించుకునేందుకు ప్రభుత్వ ఆసుపత్రులకు వెళ్లడం లేదు. సిబ్బంది ఉన్నారు. ఎక్విప్‌మెంటు ఉంది. అన్ని సౌకర్యాలున్నాయి. ఏ కారణం చేత వాళ్లు ప్రభుత్వ ఆసుపత్రికి వెళ్లడం లేదో తెలియడం లేదు. పేద ప్రజలు క్లినికల్ ల్యాబ్స్‌లో వందలాది రూపాయలు ఖర్చు పెట్టి పరీక్షలు చేయించుకుంటున్నారు. ఈరోజున చాలా మందికి షుగర్, బీపీ ఉంటున్నాయి. ఎక్స్‌రే, ఈసీజీ తీయించుకోవాలంటే, బయట ప్రయివేటు పరీక్షా కేంద్రాలను ఆశ్రయిస్తున్నారు. దయచేసి మంత్రి గారికి విజ్ఞప్తి చేసేదేమంటే ప్రభుత్వ ఆసుపత్రులను బలోపేతం చేయాలి. సిబ్బంది ఉన్నారు, ఎక్విప్‌మెంటు ఉంది కాబట్టి తప్పనిసరిగా ప్రభుత్వ ఆసుపత్రుల్లోనే షుగర్ టెస్టు, ఈసీజీ, ఎక్స్‌రే తీయాలని మీరు కచ్చితంగా ఆదేశాలివ్వాలని మనవి చేస్తున్నాను. ఈరోజున పీలేరు ఆసుపత్రి వంద పడకలకు పెంచారు. రాష్ట్రంలో ఎక్కడైనా వంద పడకలు ఉన్న ప్రభుత్వ ఆసుపత్రుల్లో డయాలసిస్ యంత్రాలను ఏర్పాటు చేయాలి. ఎందుకంటే డయాలసిస్ రోగులు తీవ్రమైన డిప్రెషన్‌లో ఉంటారు. మరణానికి రోజులు లెక్కబెడుతుంటారు. ఎప్పుడు చనిపోతారో తెలియదు. అటువంటి పరిస్థితుల్లో 50, 100 కిలోమీటర్లు వెళ్లి ఎక్కడో నగరాల్లో ఉన్న డయాలసిస్ కేంద్రాల్లో డయాలసిస్ చేయించుకోవాలంటే ఇబ్బంది. కాబట్టి దయతో, సానుభూతితో, మానవతా దృక్పథంతో ఈ అంశాన్ని పరిశీలించి వంద పడకల ఆసుపత్రుల్లో డయాలసిస్ యంత్రాలను ఏర్పాటు చేసే దిశగా ప్రభుత్వం ఆలోచించాలని తమరి ద్వారా మంత్రి గారికి విజ్ఞప్తి చేస్తున్నాను.

**శ్రీ సామినేని ఉదయభాను (SRI SAMINENI UDAYA BHANU)ః** అధ్యక్షా, ప్రభుత్వ ఆసుపత్రుల్లో నాడు-నేడు కార్యక్రమం కింద వైద్య, ఆరోగ్య శాఖా మంత్రి గారికి ముఖ్యమైన సలహా ఇస్తున్నాను. నాడు-నేడు కార్యక్రమం ద్వారా సి.హెచ్.సి. సెంటర్లను నాబార్డు నిధులతో అభివృద్ధి

చేస్తున్నారు. అభివృద్ధి పనులు ఈ మధ్య వేగవంతంగా జరగడం లేదు. ఆ పనులను త్వరితగతిన చేయాలని కోరుతున్నాను. ఆరోగ్యమే  మహా భాగ్యం. ఆరోగ్యం బాగుంటేనే ఈ రాష్ట్రమంతా బాగుంటుంది. ఆ క్రమంలో ప్రభుత్వ ఆసుపత్రులన్నీ నాడు-నేడు కార్యక్రమం కింద ఆధునీకరణ చేస్తున్నారు. ఆ ఆధునీకరణలో భాగంగా సి.హెచ్.సీ.ల్లో డిజిటల్ ఎక్స్‌రేలు అందుబాటులో లేనందున డిజిటల్ ఎక్స్‌రేల కోసం జిల్లా హెడ్ క్వార్టర్లకు వెళ్లాల్సి వస్తోంది. చిన్న యాక్సిడెంట్ అయినా, సామాన్య ప్రజానీకం జిల్లా ఆసుపత్రికి వెళ్లాల్సి వస్తుంది. కాబట్టి ప్రతీ సీ.హెచ్.సీ, పీ.హెచ్.సీ. ఆసుపత్రులలో డిజిటల్ ఎక్స్‌రే యంత్రాలను ఏర్పాటు చేస్తే ఆర్థోపెడిక్ డాక్టర్లు వెంటనే చూసి చికిత్స అందించడానికి అవకాశం ఉంటుంది. వెంటనే డిజిటల్ ఎక్స్‌రే యంత్రాలను ఏర్పాటు చేయాలని మీద్వారా మంత్రి గారిని కోరుతున్నాను.

సీ.హెచ్.సీల్లో, నగరాల్లోని ప్రభుత్వ ఆసుపత్రులలో డాక్టర్ల కొరత చాలా ఎక్కువగా ఉంది. పదేపదే అడుగుతున్నప్పటికీ ఇంటర్వ్యూలు జరుగుతున్నాయి, అవుతున్నాయని చెబుతున్నారు తప్ప నియామకం జరగడం లేదు. ఆలస్యమవుతోంది. దానివలన పేద రోగులు ఇబ్బందికి గురవుతున్నారు. కరోనా సమయంలో రోగులను జిల్లా హెడ్‌క్వార్టర్స్‌కు పంపిస్తే బ్రహ్మాండంగా జిల్లా ఆసుపత్రిలో చికిత్స జరిగింది. కానీ జిల్లా హెడ్‌క్వార్టర్స్ వరకూ వెళ్లకుండా నియోజకవర్గ హెడ్ క్వార్లర్లలో, కమ్యూనిటీ హెల్తు సెంటర్లలో ఆక్సిజన్ ప్లాంట్లు పెట్టాలని మీద్వారా మంత్రి గారిని కోరుతున్నాను.

**శ్రీ ఆళ్ల కాళీకృష్ణ శ్రీనివాస్ (ఆళ్ల నాని) (SRI ALLA KALI KRISHNA SRINIVAS)(ALLA NANI)ఃఅధ్యక్షా**, గౌరవ సభ్యులు మాట్లాడుతూ వారి వారి ప్రాంతాల్లో ఉన్న ఆసుపత్రుల్లో ఉన్న సమస్యలను ప్రస్తావించారు. అవన్నీ కూడా నోట్ చేసుకున్నాను. వాటికి సంబంధించి సత్వరమే చర్యలు తీసుకునే విధంగా ముందుకు వెళతామని తమరి దృష్టికి తీసుకువస్తున్నాను. ప్రధానంగా గౌరవ శాసనసభ్యులు మాట్లాడుతూ CT&MRI స్కాన్స్‌కు కి సంబంధించి కొన్ని ఆసుపత్రుల్లో ఆ సౌకర్యం లేదు, అక్కడ ఆ సౌకర్యం ఏర్పాటు చేయమని అడుగుతున్నారు. గౌరవ ముఖ్యమంత్రి  జగన్మోహన్ రెడ్డిగారు బాధ్యతలు స్వీకరించే నాటికి దాదాపుగా రాష్ట్రంలో ఉన్న జిల్లా కేంద్ర ప్రభుత్వ ఆసుపత్రిలో, ఏరియా ఆసుపత్రుల్లో ఎక్కడా ఏ విధమైన ఎక్విప్‌మెంటు పనిచేసే పరిస్థితి లేదు. తరువాత గౌరవ ముఖ్యమంత్రి గారి దృష్టికి అనేక మంది ప్రజా ప్రతినిధులు తీసుకు వెళ్లిన తరువాత జీజీహెచ్-శ్రీకాకుళం, జీజీహెచ్-ఒంగోలు, జీజీహెచ్- నెల్లూరు, జీజీహెచ్-కడప ప్రాంతాల్లో CT&MRI యంత్రాలను ఏర్పాటు చేయడం జరిగింది. గతంలో ఆసుపత్రుల్లో CT&MRI యంత్రాలున్నప్పటికీ ఎక్కడా టెక్నీషియన్స్ ఉండేవారు కాదు. వాళ్లున్నా ఎక్కడా సక్రమంగా పనిచేసే పరిస్థితి ఉండేది కాదు. అటువంటి పరిస్థితుల్లో ఈ ఆసుపత్రుల్లో మనం CT&MRI యంత్రాలను ఏర్పాటు చేసుకోవడంతోపాటు అవసరమైన టెక్నీషియన్లను, సిబ్బందిని నియమించాలి. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న మిగిలిన అన్ని టీచింగ్ ఆసుపత్రుల్లో, జిల్లా ఆసుపత్రులలో ఎక్కడెక్కడ అయితే CT&MRI యంత్రాల కొరత ఉందో అవన్నీ త్వరితగతిన ఏర్పాటు చేయడానికి చర్యలు తీసుకుంటాము. కొన్ని ఆసుపత్రులలో

డాక్టర్ల కొరత ఉందని సభ్యులు తమరి ద్వారా నా దృష్టికి తీసుకొచ్చారు. అంతకు ముందు జరిగిన శాసనసభ సమావేశాల్లో కూడా చాలా వివరంగా చెప్పాను. స్వాతంత్ర్యం వచ్చిన తరువాత రాష్ట్ర వ్యాప్తంగా ఇంత పెద్దయెత్తున వైద్య, ఆరోగ్యశాఖలో ఎప్పుడూ రిక్రూట్‌మెంటు జరగలేదు. గత సంవత్సరం 26,000 మందిని డాక్టర్లు, పారామెడికల్ సిబ్బందిని రిక్రూట్ చేశాము. మరలా ముఖ్యమంత్రి గారి ఆదేశాల మేరకు దాదాపుగా 14,000 మంది డాక్టర్లు, పారామెడికల్ సిబ్బందిని నియమించడానికి సన్నాహాలు చేస్తున్నాం. కొంత వరకు ఆ నియామక ప్రక్రియ మొదలైంది. టీచింగ్ ఆసుపత్రుల్లో, జిల్లా ఆసుపత్రుల్లో, ఏరియా ఆసుపత్రుల్లో, కమ్యూనిటీ హెల్తు సెంటర్లలో డాక్టర్లు, సిబ్బంది కొరత తీర్చడానికి ఇప్పటికే నోటిఫికేషన్స్ ఇచ్చామని సభ్యులకు మనవి చేస్తున్నాను. ఒకటీ, రెండు నెలల్లో అవి కూడా పూర్తి చేయడానికి ప్రభుత్వం సన్నాహాలు చేస్తోంది.

గౌరవ సభ్యులు బాబూరావు గారు ట్రామా కేర్ సెంటర్ గురించి అడిగారు. తప్పకుండా వారి ప్రతిపాదనను కూడా పరిగణనలోకి తీసుకుంటాను. డయాలసిస్ సెంటర్లకు సంబంధించి కూడా అడిగారు. దాదాపుగా అన్ని ప్రభుత్వ ఆసుపత్రుల్లో డయాలసిస్ సెంటర్లు ఏర్పాటు చేయడం జరుగుతుంది. వంద పడకల ఆసుపత్రుల్లో డయాలసిస్ సెంటర్లు ఏర్పాటు చేస్తే కొంత వరకు రోగులు దూరప్రాంతాలకు వెళ్లకుండా, ఇబ్బంది లేకుండా ఉంటుందని గౌరవ సభ్యులు చెప్పారు. ప్రస్తుతానికి టీచింగ్ ఆసుపత్రుల్లో, జిల్లా ఆసుపత్రుల్లో డయాలసిస్ సెంటర్లు ఏర్పాటు చేస్తున్నాం. వంద పడకల ఆసుపత్రుల్లో కూడా అక్కడున్న అవసరాన్ని బట్టి తప్పకుండా ఏర్పాటు చేస్తాం. తమరికి తెలియంది కాదు. శ్రీకాకుళం జిల్లాలోనే పలాస, హరిపురం ప్రాంతాల్లో తాగునీటి సమస్య వలనో, ఇతరత్రా సమస్యల వలనో అక్కడ కిడ్నీ వ్యాధులు ఎక్కువగా ఉండటం వలన, వాటిని దృష్టిలో పెట్టుకుని, ఆ మారుమూల ప్రాంతంలో 10 పడకల డయాలసిస్ సెంటర్‌ను ముఖ్యమంత్రి గారు ఏర్పాటు చేశారు. ఎక్కడైనా కిడ్నీ వ్యాధులకు సంబంధించిన రోగులు ఎక్కువగా ఉంటే, తప్పకుండా డయాలసిస్ సెంటర్లకు సంబంధించిన ప్రతిపాదన ఏదైనా ఉంటే గౌరవ ముఖ్యమంత్రి గారి దృష్టికి తీసుకు వెళతామని సవినయంగా మీకు తెలియచేస్తున్నాను.

**ఉ.10.10**

నాడు-నేడులో వర్కుల ప్రోగ్రెస్‌ను తొందరగా ముందుకు తీసుకుపోతే బాగుంటుందని సభ్యులు చెబుతున్నారు. తప్పకుండా నాడు-నేడు వర్కులకు సంబంధించి రాష్ట్ర వ్యాప్తంగా చరిత్రలో ఇంతకుముందెన్నడు లేని విధంగా దాదాపు రూ.16 వేల కోట్ల పనులకు ఇప్పటికే టెండర్ల ప్రక్రియను పూర్తి చేశాము, అగ్రిమెంట్లు కూడా పూర్తయ్యాయి. చాలా ప్రాంతాల్లో వర్కులు కొనసాగుతున్నాయి. కొన్ని ప్రాంతాల్లో పనులు పూర్తి చేసుకునే పరిస్థితి ఉంది. మీ ప్రాంతాలకు సంబంధించి ఎక్కడైనా నాడు-నేడు కార్యక్రమానికి సంబంధించిన పనుల్లో జాప్యం జరిగితే, వాటిని సరిదిద్ది ఆ జాప్యాన్ని నివారించే కార్యక్రమం చేపడతామని తమరి ద్వారా గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను. మిగిలిన అన్ని

అంశాల విషయంలో ఏ అంశాలైతే ఇప్పుడు నా దృష్టికి తీసుకొచ్చారో వాటన్నిటి విషయంలో తప్పకుండా చర్యలు తీసుకుంటామని తమరి ద్వారా గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను.

**శ్రీ పర్వత శ్రీ పూర్ణచంద్ర ప్రసాద్ (SRI PARVATHA SRI PURNACHANDRA PRASAD)(ప్రత్తిపాడు)ః** నాకు అవకాశం ఇచ్చిన అధ్యక్షులవారికి ధన్యవాదాలు. తూర్పు గోదావరి జిల్లా, ప్రత్తిపాడు నియోజకవర్గంలో మూడు సీహెచ్‌సీలు, అయిదు పీహెచ్‌సీలు పని చేస్తున్నాయి. గత ప్రభుత్వంలో ఈ సీహెచ్‌సీలు, పీహెచ్‌సీల పట్ల నిర్లక్ష్య ధోరణిని ప్రదర్శించారు. కానీ ఈనాడు మన గౌరవ ముఖ్యమంత్రి నాడు-నేడు కార్యక్రమాన్ని ప్రవేశపెట్టి మా నియోజకవర్గంలో ఉన్న మూడు సీహెచ్‌సీలు, అయిదు పీహెచ్‌సీలకు రూ.20 కోట్ల గ్రాంటును మంజూరు చేసి పనులు ప్రారంభించారు. ఆ ఆసుపత్రులను ఆధునీకరించడానికి మాకు తోడ్పాటునిచ్చిన గౌరవ ముఖ్యమంత్రి గారికి ధన్యవాదాలను తెలియజేస్తున్నాను. ఆ ఆసుపత్రుల్లో జరుగుతున్న పనుల్లో జాప్యం జరుగుతున్న నేపథ్యంలో ఆయా పనులు త్వరితగతిన పూర్తి చేసే విధంగా చూడాలని, ఆ ఆసుపత్రుల్లో సిబ్బందిని కూడా నియమించేలా చర్యలు తీసుకోవాల్సిందిగా గౌరవ మంత్రిగారిని తమరి ద్వారా కోరుతున్నాను. గత రెండు సంవత్సరాల నుంచి కరోనాతో ప్రజలు బాధపడుతున్న నేపథ్యంలో అప్పటి కలెక్టర్ మురళీధర్‌రెడ్డిగారి సహకారంతో మాకున్న మూడు సీహెచ్‌సీలలో కరోనా పేషెంట్లను అడ్మిట్ చేసుకొని వైద్యాన్ని అందించిన ఆయా ఆసుపత్రుల సిబ్బందిని నేను అభినందిస్తూ ఈ అవకాశం ఇచ్చిన తమరికి ధన్యవాదాలను తెలియజేసుకుంటూ సెలవు తీసుకుంటున్నాను.

**ప్రశ్న నెం.1325** (40) **రెవెన్యూ కుంటలు, చెరువులు, వాగులు, నదుల ఆక్రమణ**

**శ్రీ మానుగుంట మహీధర్‌రెడ్డి, ఎమ్మెల్యే.**

**గౌరవనీయులైన ఉప ముఖ్యమంత్రి (రెవెన్యూ) దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా?**

అ) రాష్ట్రంలో రెవెన్యూ కుంటలు, ట్యాంకులు, వాగులు, నదులు ఆక్రమణకు గురైన విషయం వాస్తవమేనా?

ఆ) అలా అయితే, ఆ విషయంలో తీసుకున్న చర్యలేమిటి?

ఇ) ప్రకాశం జిల్లాలో ఆక్రమణకు గురైన విస్తీర్ణం ఎంత? అందుకు సంబంధించి ప్రభుత్వం తీసుకున్న చర్యలేమిటి?

ఈ) ఈ విషయంలో సుప్రీంకోర్టు స్పష్టమైన ఆదేశాలిచ్చిన విషయం వాస్తవమేనా? కాదా?

ఉ) అయితే బాధ్యులైన వ్యక్తులపై తీసుకున్న చర్యలేమిటి?

**గౌరవనీయులైన ఉప ముఖ్యమంత్రి (రెవెన్యూ) (శ్రీ ధర్మాన కృష్ణదాస్) గారి సమాధానం**

అ) అవునండీ.

ఆ) ఆంధ్రప్రదేశ్ భూఆక్రమణల చట్టం, 1905 ప్రకారం ఆక్రమణలను తొలగించుటకు తగు చర్యలు తీసుకుంటున్నాం.

ఇ) జిల్లా కలెక్టర్ నివేదిక ప్రకారం కొన్ని చెరువులు, కుంటలు ఆక్రమించబడినట్లు తెలియవచ్చింది. కావున విచారణ జరపమని కలెక్టర్లను ఆదేశించడం జరిగింది. ఆ తదుపరి అవసరమైన చర్యలను తీసుకోవడం జరుగుతుంది.

ఈ) సుప్రీంకోర్టు ఆదేశాలిచ్చిన మాట వాస్తమేనండి.

ఉ) ఆంధ్రప్రదేశ్ భూఆక్రమణల చట్టం, 1905 ప్రకారం ఆక్రమణలను తొలగించుటకు తగు చర్యలు తీసుకుంటున్నాం. మరియు తప్పని తేలినట్లయితే నిర్లక్ష్యంగా వ్యవహరించిన సంబంధిత అధికారులపై శాఖాపరమైన చర్యలు తీసుకోబడతాయి.

**శ్రీ మానుగుంట మహీధర్ రెడ్డి (SRI MANUGUNTA MAHIDHAR REDDY)(కందుకూరు) :** అధ్యక్షా ఈ సమయంలో రావాల్సిన ప్రశ్న ఇది. ఎందుకంటే అనేక ప్రాంతాల్లో వర్షా కాలంలో ఇబ్బంది లేకుండా సజావుగా నీటిని తరలించాల్సిన వాగులు, నీటిని నిల్వ చేసుకునే చెరువులు, కుంటలు ఇవన్నీ దశాబ్దాల కాలం నుంచి ఆక్రమణలకు గురవుతున్నాయి. ఇవి కుంచించుకుపోయినందు వలన ఈ రోజు వరదల భీభత్సాన్ని మనం అనేక ప్రాంతాల్లో చూస్తున్నాము. వేలాది మంది ప్రజలు నిరాశ్రయులైన సంగతి మీకు తెలుసు.

అధ్యక్షా ఆక్రమణకు గురైన మాట వాస్తవమేనా? అని అడిగితే "అవునండి" అన్నారు. ఆక్రమణకు గురవుతుందని ఈ అసెంబ్లీలోనే కాదు, నేను అనేక సందర్భాలో ఈ ప్రశ్నను అడగటం, ఆక్రమణలకు గురైనవని చెప్పడం, శాఖాపరంగా చర్యలు తీసుకుంటున్నామని చెప్పడం ఒక సాధారణమైన సమాధానంగా మారిపోయింది. కానీ గౌరవ అత్యున్నత న్యాయ స్థానం దీని మీద తీవ్రమైన చర్యలు తీసుకోబడతాయి. సంబంధిత జిల్లా కలెక్టర్లను, సూపరింటెండింగ్ ఇంజనీర్లను బాధ్యులను చేస్తూ ఎక్కడైనా ఆక్రమణలు జరిగాయని మా దృష్టికి వస్తే చర్యలు తీసుకుంటామని చెప్పినప్పటికీ వీటిని యధేచ్ఛగా వెబ్‌పోర్టింగ్ చేస్తూ, లేనివారికి ఆ వాగులను ధారాదత్తం చేస్తూ ఇవన్నీ వివిధ కోర్టుల్లో ఈరోజుకు కూడా పెండింగ్ కేసులుగా నమోదైన మాట వాస్తవమా కాదా అనేది నా మొదటి ప్రశ్న.

రెండోది, ఈ రాష్ట్రంలో సుదీర్ఘ కాలం ముఖ్యమంత్రిగా పని చేశానని చెప్పుకుంటున్న పెద్దాయన, వారు ఈరోజు సభలో లేరు. మనకు దగ్గరలో ఉన్న కరకట్ట లోపలి భాగంలో విలాసవంతమైన భవనంలో, తాను అధికారంలో ఉన్న 5 సంవత్సరాలు ఎలాంటి వరదలు రావన్న భరోసాని ప్రజలకు కల్పిస్తూ ఆయనే దానికి మార్గదర్శకుడై ఈ రాష్ట్రంలో ఆక్రమణల పర్వానికి తెర తీసిన ఘనుడు నారా చంద్రబాబు నాయుడు గారని ఈ సందర్భంగా చెప్పక తప్పదు. ఆ ఫలితమే ఈ రోజు అనేక పట్టణాల్లో, పల్లె

ప్రాంతాల్లో ఇవన్నీ ఆక్రమణలకు గురయ్యాయి. నేను అడుగుతున్న సూటి ప్రశ్న ఒక్కటే, ప్రకాశం జిల్లాలో గానీ, మా నియోజకవర్గంలోగానీ ఎన్ని రెవెన్యూ కుంటలు ఆక్రమణలకు గురైనాయి? ఈ ఆక్రమణలకు గురైన విషయం ఇంతవరకు సంబంధిత క్షేత్రస్థాయి అధికారులకు తెలియదా? ఒక విస్తారమైన గ్రామ, వార్డు సచివాలయ వ్యవస్థను గౌరవ ముఖ్యమంత్రి గారు ఏర్పాటు చేశారు. దాంట్లో విఆర్ఓలను, సర్వేయర్లను అపాయింట్ చేశారు. వీళ్లందర్నీ సమర్థవంతంగా వినియోగించుకోవడంలో మనం ఎందుకు విఫలమవుతున్నాం అనేది నా రెండో ప్రశ్న. అలాగే ఈ కరకట్ట లోపల ఉండే ప్రముఖుల భవనాల మీద ఎలాంటి చర్యలు లేనందు వలన వీటిని నిర్మించేటప్పుడు నియంత్రించలేకపోవడం వలన, మిగతా వారికి ఏ రకమైన సందేశాన్ని ఈ సభ ద్వారా మనం ఇవ్వదల్చుకున్నామనేది నా మూడో ప్రశ్న. వివిధ కోర్టుల్లో చాలా కేసులు పెండింగ్ ఉన్నాయి. ఈ కేసుల పరిష్కారం విషయంలో మనం అపాయింట్ చేసుకున్న జీపీలు, ఏజీలు ఏ విధమైన పురోగతిని చూపించగలుగుతున్నారు?

రెవెన్యూ కుంటలు, పంచాయితీ కుంటలు ఇవన్నీ ఒక సదుద్దేశంతో పశువుల కొరకు, భూగర్భ జలాల పెంపు కొరకు మన పూర్వీకులు ఏర్పాటు చేశారు. ఈ రోజు ఆ కుంటలను రికార్డుల పరంగా లేకుండా చేసి వాటిని వేరేవాళ్ల పేర్ల మీద, ప్రైవేటు వ్యక్తుల పేర్ల మీద మనం వెబ్‌పోర్టింగ్ చేశాము. వాటిని తాకాలంటే ఒక ప్రక్క కోర్టు కేసులు, రెండో ప్రక్క ఎప్పటికీ ఎడతెగకుండా గత 15, 20 సంవత్సరాల నుంచి కోర్టుల్లో పెండింగ్ ఉంటున్న విషయాలు. వీటి మీద మంత్రిగారు ప్రత్యేక చొరవ చూపించాలని తమరి ద్వారా కోరుతున్నాను.

ఒక ప్రక్క ఈ కేసులు నడుస్తుంటే, రెండో ప్రక్క ఎప్పుడైనా కోర్టుల్లో కేసు వేసినప్పుడు అప్పుడున్న అధికారులు రాసే నివేదికలో ఇది ఆక్రమణకు గురైంది, ఈ భూములను ప్రైవేటు వ్యక్తుల పేరున తప్పుడు పోర్టింగ్ జరిగిందని రాస్తున్నారు గానీ, బాధ్యులైన అధికారుల మీద చిత్తశుద్ధితో చర్యలు తీసుకొని ఉంటే, ఈ రోజు ఈ పరిస్థితి వచ్చేది కాదు. దీనిపైన ఎటువంటి చర్యలను భవిష్యత్తులో తీసుకోబోతున్నారో తెలియజేయాల్సిందిగా గౌరవ మంత్రిగారిని తమరి ద్వారా కోరుతున్నాను. రెవెన్యూ కుంటల మీద సమగ్రమైన దర్యాప్తు జరిపిస్తామంటున్నారు. ఈ రోజుకు కూడా అనేక రెవెన్యూ గ్రామాలలో ఎఫ్ఏల్ఆర్‌లు, ఆర్ఎస్ఆర్‌లు సంపూర్ణంగా లభ్యతలో లేని మాట వాస్తవమా కాదా అని అడుగుతున్నాను.

**ఉ.10.20**

మా నియోజకవర్గంలోనే సుమారు 24 గ్రామాలకు సంబంధించిన రెవెన్యూ రికార్డులు పూర్తిస్థాయిలో లభించడం లేదని 15 సంవత్సరాల నుంచి అడుగుతుంటే నాకు ఒక సమాధానం ఇచ్చారు. 70వేల సర్వే నంబర్లకు సంబంధించిన రికార్డులు ప్రకాశం జిల్లాలోని పంచాయితీల్లో కనిపించడం లేదని చెబితే, కేవలం 35వేల సర్వే నంబర్లకు సంబంధించిన రెవెన్యూ రికార్డులు మాత్రమే కనిపించడం లేదని సమాధానమిచ్చారు. ఇప్పటికైనా దీనికి సంబంధించిన రికార్డులను పూర్తిస్థాయిలో

సరిదిద్దగలిగారా అని మీ ద్వారా ప్రభుత్వాన్ని అడుగుతున్నాను. ఇటువంటి పరిస్థితులను ఊహించి గౌరవ ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్మోహన్ రెడ్డి గారు శాశ్వత భూపరిరక్షణ పథకాన్ని ప్రవేశపెట్టి 1900వ సంవత్సరం నాటి రెవెన్యూ రికార్డులను సరిదిద్దే కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ రోజు ఏ మండలంలో కూడా అసైన్డ్ భూముల రికార్డులు లేవు. డి-ఫార్మ్ భూములు ఎక్కడున్నాయో కూడా తెలియదు. ఇటువంటి విపత్కర పరిస్థితుల్లో ఉన్న రెవెన్యూ శాఖను ఏ రకంగా పటిష్టపరుస్తారో తెలియజేయవలసిందిగా మీ ద్వారా మంత్రి గారిని కోరుతున్నాను.

**శ్రీ శెట్టిపల్లి రఘురామి రెడ్డి (SRI SETTIPALLY RAGHURAMI REDDY)(మైదుకూరు):** అధ్యక్షా, గౌరవసభ్యులు మహీధర్ రెడ్డి గారు చెప్పినట్లు రాష్ట్రంలోని చాలా చెరువులు, కుంటలు ఆక్రమణకు గురయ్యాయి. చెరువులను పూర్తిగా నింపకపోవడం వల్ల దాదాపు 400ఎకరాల ఆయకట్టు భూమి ఆక్రమణకు గురై సాగు చేసుకోవడం జరుగుతోంది. మా నియోజక వర్గంలో చెరువును ఆక్రమించి రెండంతస్థుల భవనాన్ని నిర్మించారు. ఈ విషయాన్ని ఎన్నోసార్లు అసెంబ్లీలో, జిల్లా పరిషత్ సమావేశాల్లో కూడా చెప్పినప్పటికీ ఎటువంటి చర్యలు లేవు. పంచాయితీ మరియు సాగునీటి చెరువుల యొక్క సరిహద్దుల్లో నాలుగు అడుగుల లోతులో ట్రెంచెస్ పెట్టినట్లయితే ఆ భూమి ఆక్రమణకు గురి కాకుండా ఉంటుంది. ఈ విషయాన్ని నేను అధికారుల దృష్టికి తీసుకువెళ్లినప్పటికీ ఇంతవరకూ ఎటువంటి చర్యలు తీసుకోలేదు. సర్వేయర్ల ద్వారా సరిహద్దులను సరిదిద్ది చెరువుల సరిహద్దుల్లో ట్రెంచెస్ నిర్మించడం కోసం రెవెన్యూ శాఖ మంత్రి గారు తగిన చర్యలు తీసుకోవాలని మీ ద్వారా కోరుతున్నాను.

అధ్యక్షా, కోర్టు కేసులకు సంబంధించి మన అధికారులు సరైన సమాచారం ఇవ్వకపోవడం వల్ల కొంతమంది ఆక్రమణదారులు స్టే ఉత్తర్వులను తెచ్చుకోవడం జరిగింది. అటువంటి కేసుల విషయంలో ప్రభుత్వ న్యాయవాదులకు సరైన సమాచారం ఇప్పించి ఆ స్టే ఉత్తర్వులను వెకేట్ చేయించి ఆక్రమణకు గురైన ప్రభుత్వ భూములన్నింటినీ వెనుకకు తీసుకోవాలని మీ ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

**శ్రీ కరణం ధర్మశ్రీ (SRI KARANAM DHARMASRI):** అధ్యక్షా, మంత్రిగారు సమాధానం చెబుతూ రాష్ట్రంలో కొన్ని చెరువులు, కుంటలు ఆక్రమణకు గురయ్యాయని చెప్పారు. ఆక్రమించుకున్న వారిని మేము పిలిచి అక్రమంగా ప్రభుత్వ భూమిని ఆక్రమించుకున్నారని చెబితే "కరణం" అనే మా ఇంటి పేరును మీరు పిలిచినట్లు అక్కడ రణం అయిపోతుంది. చోడవరంలో బానయ్య కోనేరు అని ఉంది. అది రికార్డుల్లో చెరువు అని ఉంది. గతంలో సుప్రీంకోర్టు ఆదేశాలు లేకపోవడం వల్ల ఆ చెరువులో కొంతమంది పేదవారు ఇళ్లను నిర్మించుకున్నారు. ఇప్పుడు వారిని ఖాళీ చేయమంటే మమ్మల్ని ఖాళీ చేస్తారనే భయం వేస్తోంది. అక్కడ ఆయకట్టు కూడా లేదు. చోడవరం పట్టణంలో ఉన్న ద్వారకానగర్‌లో గతంలో తెలుగుదేశం పార్టీ వారు ప్రోత్సహించడం వల్ల ఎటువంటి అనుమతులు లేకుండా ఎవరికి వారు

ఇళ్లను నిర్మించుకున్నారు. మన ప్రభుత్వం వచ్చిన తర్వాత రహదారులు నిర్మించడం జరిగింది. వారు అక్కడ నుంచి ఖాళీ చేయడం లేదు. రాష్ట్రంలో ఈ విధంగా అనేక చెరువుల భూములు దురాక్రమణకు గురైన పరిస్థితులు ఉన్నాయి. ఆయకట్టు లేకపోవడం వల్ల చాలామంది ఇళ్లు నిర్మించుకున్నారు. కనీసం 20 సంవత్సరాలకు ముందు నుంచి అక్కడ ఇళ్లు నిర్మించుకున్న వారి తరఫున ఏవైనా ప్రత్యామ్నాయ చర్యలు తీసుకోవడం జరుగుతుందా? గ్రామ ప్రాంతాల్లో కొంతమంది భూస్వాములు నీరును నిల్వ చేసుకోవడం కోసం ప్రయివేటుగా చెరువులను తవ్వించుకునేవారు. అటువంటి చెరువుల విషయంలో కూడా ప్రభుత్వం ఎటువంటి చర్యలు తీసుకుంటుందో మంత్రిగారు తెలియజేయాలి. కరవు ప్రాంతంలో నీటిని నిల్వచేసుకోవడం కోసం చెరువులు అవసరమే గానీ, ఆయకట్టు లేకపోతే కనీసం 10 లేక 20 సంవత్సరాల క్రితం ఇళ్లు నిర్మించుకున్న వారి కోసం సానుకూలమైన చర్యలు తీసుకోవాలని మీ ద్వారా మంత్రి గారిని కోరుతున్నాను.

**శ్రీ ధర్మాన కృష్ణదాస్ (SRI DHARMANA KRISHNADAS):** అధ్యక్షా, భూ ఆక్రమణలు అనేవి ఇది ఒక్క రోజులో జరిగే ప్రక్రియ కాదు. అనేక సంవత్సరాల నుంచి ఒక నిరంతర ప్రక్రియగా మారిపోయింది. దీనిని పూర్తిగా ప్రక్షాళన చేయడం కోసం ఒక మంచి ఆలోచనతో బ్రిటీషు కాలంలో జరిగిన సర్వేను రీ సర్వే చేయించి స్వచ్ఛమైన రికార్డులను తయారుచేసి రైతులు, ఇతర ప్రజలందరికీ ఎటువంటి సమస్యలు లేకుండా ఉండాలనే ఉద్దేశంతో గౌరవ ముఖ్యమంత్రి గారు ముందుకు రావడం జరిగింది. రీ సర్వే అనేది ఒక చారిత్రాత్మకమైన విషయం. ప్రభుత్వాధికారులు సమర్థవంతంగా ఈ కార్యక్రమాన్ని చేపట్టడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని దశల వారీగా చేపట్టి సరైన భూ రికార్డులను తయారుచేయడం కోసం ప్రయత్నించడం జరుగుతోంది.

అధ్యక్షా, జిల్లాల్లో ఎన్ని చెరువులు ఈ విధంగా ఆక్రమణకు గురయ్యాయని గౌరవ సభ్యులు మహీధర్ రెడ్డి గారు అడిగారు. మొత్తం 1216 గ్రామాల్లో 5236.73 ఎకరాల భూమిని ఆక్రమించడం జరిగింది. వెబ్‌ల్యాండ్ నందు భూమిని రీ–సర్వే చేయించడం ద్వారా ఇటువంటి ఆక్రమణలను సరిచేసే ప్రయత్నం జరుగుతోంది. మహీధర్ రెడ్డి గారు అడిగిన ఇతర ప్రశ్నలకు వ్రాతపూర్వకంగా మేము సమాధానాలు ఇవ్వడం జరుగుతుంది.

**ఉ.10.30**

పెద్దలు చెప్పినట్లుగా బౌండరీలలో ట్రెంచెస్ కడితే ఆక్రమణలు తగ్గుతాయి, వాటితో మనకు కూడా కొంత ప్రయోజనం ఉంటుంది, ఇది వాస్తవం. ఇటువంటివన్నీ ఆచరణలో ఎంతవరకు సాధ్యపడుతుందో చూసి సాధ్యమైన ప్రతి ఒక్క విషయాన్ని ప్రభుత్వం పరిగణలోకి తీసుకుని పరిశీలిస్తుంది. ఇవన్నీ దశల వారీగా తప్పకుండా చేస్తాము. సభ్యులు ధర్మశ్రీ గారికి ప్రాస ఎక్కువ. అనేక విషయాలు ఒక దానికొకటి జోడించి చాలా చక్కగా చెబుతారు. చోడవరంలో కూడా చెరువుల ఆక్రమణ జరిగింది, దానిపై కూడా చర్యలు తీసుకుంటాము. ఈ కార్యక్రమం అంతా ఒక రోజులో జరిగే కార్యక్రమం కాదు కాబట్టి కొంత

సమయం తీసుకుని కచ్చితంగా దీనిని సరిచేయాలనే లక్ష్యంతో గౌరవ ముఖ్యమంత్రిగారు ఈ కార్యక్రమాన్ని చేపట్టారు. రీ సర్వే తరవాత కొత్త రికార్డులు తయారవుతాయని భావించి ఈ రోజు పెద్ద ఎత్తున రూ.1000కోట్లతో మూడు దశల్లో 2023కల్లా పూర్తి చేయాలనే లక్ష్యం గౌరవ ముఖ్యమంత్రిగారి వద్ద ఉంది. సరైన రికార్డులు ప్రభుత్వానికి కూడా అవసరమే. ఈ వ్యవస్థలో ఇది ఒకరి తప్పు కాదు. అనేకమంది అశ్రద్ధ. మనకు అవసరమైనప్పుడు రియాక్ట్ అవుతున్నాము తరవాత మళ్లీ మరిచిపోతున్నాము. ప్రభుత్వాలు మారిపోతున్నాయి. ఈ సమస్య ప్రతి గ్రామంలో ఉంది. సభ్యులు మహీధర్ రెడ్డిగారు చెప్పిన మాట 100శాతం వాస్తవం. ఇటువంటి ఇబ్బందులు మేమందరం కూడా పడుతున్నాము. మేము కూడా రైతులమే. ఇవన్నీ సరిచేసేందుకు ప్రభుత్వం చిత్తశుద్ధితో పని చేస్తోంది. మాకు మంచి అధికారులున్నారు. అందరం కలిసి సరైన పద్ధతిలో దీనిని పరిష్కరించడానికి ప్రయత్నిస్తాము అధ్యక్షా.

**శ్రీ మానుగుంట మహీధర్ రెడ్డి (SRI MANUGUNTA MAHIDHAR REDDY)**ః అధ్యక్షా, ఈ సందర్భంగా మంత్రిగారికి ఒక విషయాన్ని మీద్వారా చెప్పదలుచుకున్నాను. 2007, 2008వ సంవత్సరంలో అసైన్‌మెంట్ భూములకు సంబంధించి ప్రతి మండలంలో పూర్తి స్థాయి రికార్డులను తయారు చేయించాము. జిల్లా స్థాయిలో కూడా మొత్తం రికార్డులను పొందుపరిచాము. దీనిని సీడీ రూపంలో కూడా అన్ని మండలాలకు పంపించాము. 2008 నాటికి ఎంత మందికి మనం అసైన్‌మెంట్ భూములు ఇచ్చాము, ఏయే సర్వే నంబర్లు, ఎంత విస్తీర్ణం ఇచ్చామనే వివరాలతో తయారు చేశాము. అయితే దురదృష్టవశాత్తు ఇప్పుడు ఆ రికార్డులను సమూలంగా మిస్‌ప్లేస్ చేయడం జరిగింది. తరవాత 2016వ సంవత్సరంలో గౌరవ న్యాయస్థానం ఇచ్చిన ఆదేశాల మేరకు 22-1(ఎ) కింద మళ్లీ బుక్ చేశాము. అలా చేసినప్పుడు ఎవరైతే ఆక్రమణదారుల కింద 2008లో ఉన్నారో, వాళ్లందరినీ 2016 రికార్డుల్లో assignees కింద చూపించడం జరిగింది. దీని వలన మా ప్రాంతంలోనే సుమారు నాలుగున్నర వేల ఎకరాలు లబ్ధిదారుల చేతిల్లో నుంచి ఆక్రమణదారులు, కొనుగోలుదారుల పేర్ల మీదకు మారిపోయిన సంగతి గౌరవ మంత్రివర్యుల దృష్టికి వచ్చిందా అని అడుగుతున్నాను.

అదే విధంగా ఆర్ అండ్ బి మరియు ఇరిగేషన్ శాఖలకు సంబంధించి వారి స్థలాలను వారు ఎందుకు ప్రొటెక్ట్ చేసుకోలేదని అడిగితే, దీనికి సంబంధించి గౌరవ హైకోర్టు ఇచ్చిన ఉత్తర్వుల మేరకు అప్పుడున్న అడిషనల్ అడ్వకేట్ జనరల్ గారు "మీ అంతట మీరు ఎన్‌క్రోచ్‌మెంట్స్‌ను కూలదోయడానికి లేదు, మీరు రెవెన్యూ శాఖ దృష్టికి తీసుకెళ్లి వారికి చూపించి, వారు ఇచ్చిన కొలతలు, ఆదేశాల మేరకు మాత్రమే వాటిని తొలగించాలని" ఆర్ అండ్ బి శాఖకు ఒక సర్క్యులర్‌ను పంపించారు. ఇది వాస్తవమేనా? అదే ప్రాక్టీసు నడుస్తోందా అని మీద్వారా మంత్రిగారిని అడుగుతున్నాను.

**శ్రీ కొట్టు సత్యనారాయణ (SRI KOTTU SATYANARAYANA) (తాడేపల్లిగూడెం)**ః ధన్యవాదాలు అధ్యక్షా. గౌరవ శాసనసభ్యులు అడిగిన ప్రశ్న మాకు సంబంధించి కూడా దీంట్లో కొన్ని

ఇబ్బందులున్నాయి. తాడేపల్లిగూడెంలో కూడా కుంటల పేరు మీద రెవెన్యూ భూమి ఏదైతే ఉందో, పట్టణ పరిధిలోకి వచ్చిన తరవాత సంవత్సరాల తరబడి ఆ కాంటూరు నీళ్లంతా చెరువులోకి కాకుండా మామూలుగా ఫ్లాట్‌లాండ్ కింద జమ అయి పూడుకుపోయింది. రెవెన్యూ రికార్డుల్లో చెరువు రూపేనా ఉండడం మూలాన చుట్టు ప్రక్కల ఉన్న రైతులందరూ కలిపేసుకుని సాగుచేసుకునే పరిస్థితికి వస్తున్నారు. ఇవాళ పట్టణాల్లో మీ అందరికీ తెలుసు. పట్టణాల్లో గార్బేజ్ డంపింగ్ ఎక్కడైనా చేయాలంటే, గార్బేజ్ వాల్యూం పెరుగుతున్న దృష్ట్యా డంప్ చేయడానికి చాలా ఇబ్బందికర పరిస్థితులు ఉన్నాయి. ఈ విషయాన్ని డీడీఆర్‌సీ మీటింగ్‌లో కూడా చర్చించాము. ఆ రోజు ఏమి సూచించారంటే, శాటిలైట్ పిక్చర్ తీసుకుని కాంటూరు లెవల్‌లో ఎక్కడ పర్మిట్ చేస్తుందో చూసి అది ఆక్రమణకు గురవ్వకుండా, ప్రజలకు ఉపయోగపడేలా అక్కడ ఎటువంటి కట్టడాలు లేకుండా ఉపయోగించుకోడానికి ఏదైనా అవకాశం ఇచ్చినట్లయితే, ఈ గార్బేజ్ డంపింగ్, డీ కంపోజ్ అయిన తరవాత ఎప్పటికప్పుడు తీసేస్తుంటారు. అప్పుడు అక్కడ ఎవరికీ మిస్‌యుటిలైజేషన్ కూడా కాదు, ఆ రకమైన వెసులుబాటు. ఎందుకంటే వాళ్లు కోర్టుకు వెళ్లి స్టే ఆర్డర్ తెచ్చుకుంటున్నారు. ఆక్రమణలు అలా కొనసాగుతున్నాయి. కానీ ప్రభుత్వ భూమిని రక్షించుకునే పరిస్థితి లేకుండా పోతోంది. దీనిమీద మంత్రిగారిని కోరేదేమంటే ఇవాళ కోర్టులను కాదని మనం కూడా ఏమీ చేయలేని పరిస్థితి ఉంది. మాకంతా అర్థమవుతోంది.

**మిస్టర్ స్పీకర్ (MR.SPEAKER)**ః ఇక్కడ ఒక అంశం ఉంది. ఈ దేశ అత్యున్నత న్యాయస్థానం ఒక జడ్జిమెంట్ ఇచ్చింది. ఆ జడ్జిమెంట్ సంగతి ఏంటి, దాని ఫేట్ ఏంటి?

**శ్రీ కొట్టు సత్యనారాయణ (SRI KOTTU SATYANARAYANA)**ః నేను కోరేదేమంటే, ప్రజలకు ఉపయోగపడేలా ఆదేశాలు ఇచ్చినట్లయితే ఆ భూములన్నీ ఆక్రమణలకు గురవ్వకుండా, ప్రజలకు ఉపయోగంలోకి వస్తాయని, అలాగే ఇరిగేషన్‌కు సంబంధించి కూడా డ్రెయిన్ కింద ఉన్న ఎకరాల కొద్దీ ల్యాండ్ అంతా కూడా ఆ ఏరియా ఆయకట్టు తగ్గిన మూలంగా అక్కడ డ్రెయిన్ బయటికెళ్లే వాల్యూం తగ్గిపోయింది. అక్కడున్న ఎకరాల ఎకరాలు ఆక్రమణకు గురవుతున్నాయి. ఏదైనా చేయడానికి కూడా అక్కడ అవకాశం లేకుండా పోతోంది. (బెల్స్) దీనిమీద ఏదైనా డైరెక్షన్ గౌరవ మంత్రిగారికి ఇచ్చి, మంత్రిగారు కూడా దీనిమీద పరిశీలన చేసి కుంటలు పేరు మీద ఉన్న రెవెన్యూ భూమిని ప్రజలకు ఉపయోగపడేలా, ప్రభుత్వ ఆధీనంలో ఉండేలా చర్యలు తీసుకోవలసిందిగా మీద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

**శ్రీ ధర్మాన కృష్ణదాస్ (SRI DHARMANA KRISHNADAS)** ః అధ్యక్షా, గౌరవ సభ్యులు అడిగిన అనేక ప్రశ్నలు వాస్తవమే. అయితే అది చేస్తున్నది కూడా ఎవరో కాదు, మనమే. ఎవరికి వీలైన దగ్గర వాళ్లు ఆక్రమించేసి మళ్లీ మనమే ప్రశ్నలు వేస్తున్నాము. అక్కడ జరిగిందదే. గ్రామాల్లో రాజకీయ అవసరాలు కొంత ఉదాసీనంగా ఉండడం జరుగుతోంది. ఇవన్నీ కూడా.. ఏదైనా ఒక వ్యవస్థ బాగుపడాలంటే ఏ ఒక్కరి వల్లో సాధ్యపడదు. అధికారులు, ప్రజా ప్రతినిధులు, ప్రజలు అందరూ కలిసి

వచ్చిననాడే ఇది సాధ్యపడుతుంది. తప్పకుండా ఆ దిశగా ఇప్పుడు ప్రయత్నాలు ప్రారంభమయ్యాయి. ప్రభుత్వం పారదర్శకంగా ఉండాలనే ఒక నిర్ణయం గౌరవ ముఖ్యమంత్రిగారు తీసుకున్నారు. సభ్యులందరూ అందుకు సహకరించి పనిచేయడం జరుగుతోంది. భవిష్యత్తులో ఇవన్నీ చాలావరకు సద్దుమణుగుతాయని అనుకొంటున్నాను. ఇప్పటికే ప్రభుత్వం అసైన్‌మెంట్ రికార్డులను కంప్యూటరీకరణ చేయడం జరుగుతోంది. రీ సర్వే చేసిన తరవాత మంచి రికార్డులుగా తయారు చేయడానికి ప్రయత్నం చేస్తాం. ఇటువంటి ఆక్రమణలు క్రమబద్ధీకరణ చేసే విధంగా కూడా చర్యలు తీసుకుంటాము. ఇంకా ఏవైనా స్పెసిఫిక్‌గా ఆ యా నియోజకవర్గాల్లో ఉన్న సమస్యలు మాకు రాతపూర్వకంగా ఇస్తే దానికి సరైన సమాధానం పంపించటం జరుగుతుంది.

(శ్రీ మానుగుంట మహీధర్ రెడ్డి మైకు లేకుండా)మాట్లాడుతూ ఆర్ అండ్ బి కి సంబంధించిన సమాధానం రాలేదని అన్నారు)

**మిస్టర్ స్పీకర్ (MR.SPEAKER)**ః మహీధర్ రెడ్డి గారూ దయచేసి కూర్చోండి. ప్రభుత్వం దగ్గరున్న సమాచారం, సమాధానం మీకు ఇచ్చారు. ఇంకా సమాచారం కావాలంటే మీరు మంత్రిగారి చాంబర్ దగ్గరకు వెళ్లి మాట్లాడండి ప్లీజ్.

**L.A.Q.No.1419 (31)** **PROCUREMENT OF PADDY IN KHARIF**

**Notice given by:**

Dr. Nimmala Rama Naidu, M.L.A.
Sri Anagani Satya Prasad, M.L.A.
Sri Nimmakayala China Rajappa, M.L.A.
Sri Gorantla Butchaiah Chowdary, M.L.A.

Will the Minister for Civil Supplice be pleased to state:

**QUESTION**

a) the estimated quantum of production of paddy in Kharif Season of 2021 in the state;
b) the Minimum Support Price announced by the Government for Paddy; and
c) the steps being taken by the Government for procurement of paddy to avoid hardships of Rhoths?

**ANSWER**

**Sri Kodali Sri Venkateswara Rao (Nani) (Minister for Civil Supplies)**

a) The estimated paddy production for KMS (Khari Season) 2021-22 in the state is 77.65Lakh Metric Tonnes which includes preferred & marketable varieties, seed and domestic consumption varieties, varieties procured under MSP.

**b)** The Minimum Support Prices (MSP) for Average Quality (FAQ) paddy fixed by Government of India for Kharif Marketing Season 2021-22 are as follows:

Grade-A: Rs.1960/- per quintal.
Common: Rs.1940/- per quintal.

**c)** Government have constituted a Group of Ministers (GoM) to suggest measures for improvement of paddy procurement process. As per the recommendations of GoM the following measures are taken:

i. Payment of 100% MSP to farmers.
ii. Paddy Procurement Centers (PPCs) shall be established at all paddy growing Rythu Bharosa Kendras (RBKs) across the state for the easy access of the farmers. Procurement Support Agencies (PSAs) will be engaged to run the paddy procurement operations by PPCs at RBKs.
iii. Procurement of paddy shall be done on the bais of e-crop and e-KYC data of Agriculture Department.
iv. If quality of paddy is in adherence of Fair Average Quality (FAQ) norms paddy shall be procured immediately.
v. Aadhar based payment shall be made to farmers based on e-Crop and e-KYC data shared by Agriculture Department within 21 days of the procurement.

**L.A.Q.No.1439 (33)** **HOUSES REGULARIZED THROUGH G.O.463**

**Notice given by:**

Sri Ramakrihna Babu Velapudi, M.L.A.
Sri PGVR Naidu, M.L.A.

Will the Minister for Civil Supplice be pleased to state:

**QUESTION**

a) Wheather it is a fact that Below Poverty Line (BPL) and above poverty line (APL) families who were sanctioned houses under GO Nos.296, 388, 301 during 2014-2019 in Visakhapatnam have not yet been given the right to sell their houses even after the completion of mandatory period of two years;
b) whether it is also fact that GO No.463 has been issued after 2019 to regularized of the said houses; and
c) if so, the District wise details of Houses regualarized under the said GO?

**ANSWER**

**Sri Dharmana Krishna Das (Deputy Chief Minister (Revenue)**

a) No Sir. However there are certain Court judgements prohibiting sale of assigned lands.

**b)** No Sir.

**c)** Abstract-II annexed.

సంక్షిప్తి – II

G.O.Ms.No.463, dt.06.12.2019 ఉత్తర్వుల ప్రకారం క్రమబద్ధీకరించబడినవి

| క్రమ సంఖ్య | జిల్లా | G.O. Ms. No. 463, Dt. 6.12.2019 |
|---|---|---|
| 1 | 2 | 3 |
| 1 | శ్రీకాకుళం | 34 |
| 2 | విజయనగరం | 7 |
| 3 | విశాఖపట్నం | 0 |
| 4 | తూర్పుగోదావరి | 11 |
| 5 | పశ్చిమగోదావరి | 0 |
| 6 | కృష్ణ | 11744 |
| 7 | గుంటూరు | 283 |
| 8 | ప్రకాశం | 52 |
| 9 | ఎస్ పి ఎస్ ఆర్ నెల్లూరు | 0 |
| 10 | చిత్తూరు | 94 |
| 11 | పై ఎస్ ఆర్ కడప | 7 |
| 12 | అనంతపురము | 184 |
| 13 | కర్నూల్ | 14 |
| వెరశి మొత్తము | | 12430 |

**L.A.Q.No.1336 (34)** **PROHIBITION OF LIQUOR**

**Notice given by:**

Sri Angani Satya Prasad, M.L.A.
Dr. Dola Sree Bala Veeranjaneya Swamy, M.L.A.
Sri Ashok Bendalam, M.L.A.
Dr. Nimmala Rama Naidu, M.L.A.

Will the Hon'ble Deputy Chief Minister for Excise be pleased to state:

**QUESTION**

a) Wheather the Government has given assurance to the people to prohibit liquor in the State;

b) If so, the time by which it will be implemented;

c) The details of revenue and expenditure through liquor sales from the year 2019;

**d)** The year-wise details of liquor shops which are being reduced by the Government in the State from the year 2019; and

e) The measures being taken by the Government to reduce the consumption of liquor?

**ANSWER**

**Sri Kalattur Narayanaswamy (Deputy Chief Minister (Excise)**

(a) to (e) :

The Government is committed to its avowed policy of reduction in consumption of liquor and has taken a number of effective and bold measures to implement this:

- As a stepping stone for implementation of reduction of consumption of liquor, the Governement **reduced the number of shops from 4380 to 3500 and further reduced this to 2934.** The Government has taken-over the Retail Trade and entrusted the task to the Andhra Pradesh State Beverages Corporation Limited, a Government-owned Corporation.
- The business hours of the retail outlets have been reduced **from 10.00 AM – 10.00 PM to 11.00 AM – 08.00 PM** to reduce the availability of liquor.
- Given away the system of **Permit Rooms** in which consumption of liquor was allowed previously.
- **The liquor rates** have been increased to keep the poor people away from the consumption of liquor.
- The Government have notified and **reduced** the maximum quantity of intoxicants that a person may have in his possession at a time without a permit or license.
- At every Retail Shop, a badge illustrating **"Consumption of liquor injurious to Health"** has been displayed both in English and Telugu to enlighten the Public.
- At present (840) Bars are functioning in the State and the Government took a decision to reduce the number of 2B Bars by 40% (487) excluding Bars functioning at 3 Star and above category Hotels (which is subjudice).
- The Government have also constituted a Committee called **"Madhya vimochana Prachara Committee"** to campaign against the ill effects of consumption of liquor in a big-way.
- The Consumption of Liquor and Beer has comedown drastically due to the new Excise Policy adopted. Due to the new policy measures there was substantial reduction in consumption of liquor byu 37% in IMFL and 77% in Beer.
- The Government have taken stringent action on ID Liquor and created special Enforcement Bureau to escalate the policy objectives and curb illegal activities such as Inter-state smuggling, eradication of spurious liquor and illegal mining of sand. All the Enforcement powers vested with Prohibition & Excise Department

have been transferred to the Special Enforcement Bureau (SEB) by making amendments to the relevant Acts.

The following are the details of revenue and expenditure through liquor sale from the year 2019:-

| S.No | Year | Revenue on liquor sales (Rs. In Crores) | Expenditure on liquor sales (Rs.in Crores) | Supplier payments (Rs.in Crores) | Total Expenditure incl. suppliers payments (Rs.in Crores) |
|---|---|---|---|---|---|
| 1 | 2019 (from Jan'2019 to Dec'2019) | 17625.78 | 727.69 | 4356.35 | 5084.04 |
| 2 | 2020 (from Jan'2020 to Dec'2020) | 16979.44 | 459.94 | 3083.85 | 3543.79 |
| 3 | 2021 (from Jan'2021 to Aug'2021) | 14375.23 | 498.16 | 1871.51 | 2369.67 |

The Andhra Pradesh State Beverages Corporation Limited is paid 6% of sales for its O&M expenditure.

**L.A.Q.No.1401 (36)** **MILK PROCUREMENT BY AMUL**

**Notice given by:**

Sri Yeluri Sambasiva Rao, M.L.A.
Sri Anagani Satya Prasad, M.L.A.
Sri Atchamnaidu Kinjarapu, M.L.A.
Dr. Dola Sree Bala Veeranjaneya Swamy, M.L.A.
Dr. Nimmala Rama Naidu, M.L.A.

Will the Minister for Animal Husbandry, Dairy Development & Fisheries be pleased to state:

**QUESTION**

a) the details of amounts spent by the Government towards milk procurement for Amul company in the State;
b) whether it has been brought to the notice of the Government that the milk producers were reluctant to sell their produce to the Amul company; and
c) the month-wise details of milk procured from the date of Amul entry into the State to till date?

**Dr. Seediri Applala Raju (Minister for Animal Husbandry, Dairy Development & Fisheries)**

a) No sir.

**b)** No such instances were noticed.

**c)** The month wise details of milk procured by the Mahila Dairy Sahakara Sanghalu (MDSS) from inception till date are furnished below:

| S.No | Month | Quantity in Lakh liters |
|---|---|---|
| 1 | Nov-20 | 0.66 |
| 2 | Dec-20 | 5.53 |
| 3 | Jan-21 | 9.69 |
| 4 | Feb-21 | 10.05 |
| 5 | March-21 | 8.75 |
| 6 | Apr-21 | 8.09 |
| 7 | May-21 | 9.61 |
| 8 | Jun-21 | 13.32 |
| 9 | Jul-21 | 14.71 |
| 10 | Aug-21 | 14.33 |
| 11 | Sep-21 | 15.34 |
| 12 | Oct-21 | 18.18 |
| 13 | Nov-21 | 9.43 |
| | **Total** | **137.68** |

**L.A.Q.No.1410 (37)** **FISHING HARBOURS IN THE STATE**

**Notice given by:**

Sri Ponnada Venkata Satish Kumar, M.L.A.
Sri Kakani Govardhana Reddy, M.L.A.
Sri Dwarampudi Chandrashekar Reddy, M.L.A.
Sri Pendem Dorababu, M.L.A.

Will the Minister for Industries & Commerce be pleased to state:

**QUESTION**

a) the number of fishing harbours being constructed in the State;
b) the number of fishing harbours being built by the State Government;
c) the estimated cost and the number of fishermen to be benefited; and
d) the details thereof?

**Sri Mekapati Goutham Reddy (Minister for Industries, Commerce, Information Technology)**

a) Nine (9) Sir.

**b)** Four (4) Fishing Harbours in Phase-I and Five (5) Fishing Harbours in Phase-II.
**c)** The estimated cost (Administrative sanction) for the 9 Fishing Harbours is Rs.3,507.57crores and the total number of Fishermen proposed to be benefited is 76,230.
**d)** As detailed above.

**L.A.Q.No.1412 (38)** **KOPPARTHI MEGA INDUSTRIAL HUB**

**Notice given by:**

Sri Pocharamareddy Ravindranath Reddy, M.L.A.
Sri Mule Sudheer Reddy, M.L.A.

Will the Minister for Industries & Commerce be pleased to state:

**QUESTION**

a) whether the Kopparthi Mega Industrial Hub has started functioning;
b) the incentives and exemptions extended for setting up of industries in the said hub;
c) the activities in which the said hub is involved; and
d) the quantum of employment estimated to be generated and the employment offered at present?

**Sri Mekapati Goutham Reddy (Minister for Industries, Commerce, Information Technology)**

a) Yes Sir.

**b)** G.O.Ms.No.87, Ind & Com (Infra) Dept, dt.01.12.2020 for "YSR Jagananna Mega Industrial Hub" at Kopparthy, YSR Kadapa District notifying Special package of Incentives for the industrial units to be established in this park, has been issued.

**c)** It is a multi-product Industrial Park.
d) An employment of 2.5lakh people is estimated. Presently, 42 Industries with a committed employment of 7410, have been allotted land in the park.

**L.A.Q.No.1434 (39)** **BLC SCHEME IN VISAKHAPATNAM**

**Notice given by:**

Sri Ramakrishna Babu Velagapudi, M.L.A.
Sri P.V.G.R.Naidu, M.L.A.

Will the Minister for Housing be pleased to state:

**QUESTION**

a) whether it has been brought to the notice of the Government that the bills of the Houses constructed in Visakhapatnam City under Beneficiary Led Construction (BLC) Scheme were not settled;
b) If so, the number of persons and the quantum of amount yet to be paid; and
c) the time by which, the said bills would be settled?

**Sri Cherukuvada Sriranganadha Raju (Minister for Housing)**

a) Government has been Clearing the bills from time to time in Visakhapatnma City under BLC Programme.

**b)** The House payments are made to the beneficiaries based on the stage of the construction of the house. After the beneficiary reaches the specified stage of construction, the concerned Engineer measures and records the stage and updates in the Housing Corporation web-site. Payments arew then released to the beneficiaries.

**c)** The said bills will be settled at the earliest.

All the Papers included in the agenda are deemed to have been laid on the Table of the House.

**PAPERS LAID ON THE TABLE**

1."Copies of 42nd, 43rd and 44th Annual Report and Accounts of Leather Industries Development Corporation of Andhra Pradesh Limited for the Years 2014-15 (01.04.2014 to 01.06.2014 & 02.06.2014 to 31.03.2015) and 2015-16 (01.04.2015 to 31.03.2016) as required under section 619-A (3) of the Companies Act, 1956".

2. "Copies of Statement on Quarterly Review of the trends in Receipt and Expenditure in relation to the Budget at the end of the first and second quarters of Financial Year 2021-22, as required under section 11 (1) of the Andhra Pradesh Fiscal Responsibility and Budget Management Act, 2005".

Now, Short Discussion on "Welfare of Minorities".

**శ్రీ అమ్జత్ బాషా షేక్ బేపారి (SRI AMZATH BASHA SHAIK BEPARI)**ః అధ్యక్షా, మైనారిటీ సంక్షేమం గురించి మాట్లాడే అవకాశం కల్పించిన మీకు, గౌరవ ముఖ్యమంత్రిగారికి ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. మైనారిటీ సంక్షేమం అంటేనే ఈ రాష్ట్ర ప్రజలకు ముందుగా గుర్తొచ్చే నాయకుడు ఆ మహా నేత, దివంగత ముఖ్యమంత్రి డా.వై.ఎస్.రాజశేఖరరెడ్డిగారు. ఇవాళ ఆయన మన మధ్య లేకపోయినా కూడా ముస్లిం మైనారిటీ సోదరలంతా ఆయన్ని గుండెల్లో పెట్టుకున్నారు. ఇవాళ ఈ దేశ జనాభాలో దాదాపు 15 నుంచి 20శాతం మైనారిటీలున్నారు. కానీ ఏ ప్రభుత్వాలు, ఏ రాజకీయ

పార్టీలు వాళ్లను ఓటు బ్యాంకుగా మాత్రమే వినియోగించుకున్నారు. విద్య, ఆర్థిక, సామాజిక పరిస్థితిని మెరుగుపరిచే దిశలో ఎవరూ అడుగులు ముందుకు వేయలేదు.

**ఉ.10.40**

అనేక సందర్భాల్లో కేంద్ర ప్రభుత్వం కొన్ని కమిటీలను నియమించింది. Justice Rajinder Sachar Committee, Justice Ranganath Mishra Committee ఈ రెండు కమిటీలు వారి నివేదికల్లో ప్రభుత్వాలకు స్పష్టంగా తెలియపరచడం జరిగింది. అదేమంటే "ఈ దేశంలో అన్ని వర్గాల కన్నా మైనారిటీ వర్గాలు చాలా దుర్భరమైన పరిస్థితుల్లో ఉన్నాయి. విద్య, ఆర్థిక, సామాజిక, రాజకీయ పరంగా వారిని అభివృద్ధి చేయాల్సి ఉంది. వారందరికీ రిజర్వేషన్లు కల్పించాలని" కేంద్ర ప్రభుత్వానికి నివేదికల్ని సమర్పించాయి. ఆ నివేదికలు బుట్ట దాఖలు అయ్యే పరిస్థితులు ఉన్నాయి. ఆ సిఫార్సులు భారతదేశంలో అమలైన రాష్ట్రాలు ఏవైనా ఉన్నాయంటే అది మన రాష్ట్రమని గర్వంగా చెప్పుకోవాల్సిన అవసరం ఉంది.

ఈ రాష్ట్రంలో మైనారిటీల అభివృద్ధికి కావలసిన విద్య, ఉపాధి, రాజకీయ సాధికారతకు చిత్తశుద్ధితో కృషి చేసిన వారిలో ఆద్యులు దివంగత ముఖ్యమంత్రి డా.వై.ఎస్.రాజశేఖర్ గారైతే తండ్రికి తగ్గ తనయుడిగా, తండ్రి కంటే నాలుగు అడుగులు ముందుకు వేసి మైనారిటీల అభివృద్ధికి తోడ్పడుతున్న నాయకుడు దేశంలో ఎవరైనా ఉన్నారంటే అది మన ప్రియతమ ముఖ్యమంత్రి వై.ఎస్. జగన్మోహన్ రెడ్డి గారని గర్వంగా చెప్పుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

దివంగత ముఖ్యమంత్రి డా.వై.ఎస్.రాజశేఖర్ రెడ్డి గారు ఆనాడు పాదయాత్రలో మైనారిటీల వెనుకబాటుతనానికి కారణాలు చూశారు. వారిలో విద్య లేకపోవడం వల్లనే వెనుకబాటుకు గురయ్యారని ఆలోచించారు. మహనీయులు డా.బి.ఆర్.అంబేడ్కర్, మహాత్మ జ్యోతిరావు ఫూలే, మౌలానా అబ్దుల్ కలాం గార్ల ఆశయాలను కొనసాగిస్తూ, మైనారిటీలకు నాలుగు శాతం రిజర్వేషన్లు కల్పించారు. ఈ రిజర్వేషన్ల వల్లనే ఈనాడు మైనారిటీల స్థితిగతుల్లో మార్పులు చూస్తున్నాం.

మైనారిటీల్లో అక్షరాస్యత శాతం గణనీయంగా పెరగడానికి కారణం ఆనాడు డా.వై.ఎస్.రాజశేఖర్ రెడ్డి గారు చేసిన రిజర్వేషన్లు, ఫీజు రీయింబర్స్‌మెంట్ ప్రవేశ పెట్టడం వాటి వల్ల ముస్లిం మైనారిటీలు చదువుకోవడం జరుగుతోంది.

రాజశేఖర్ రెడ్డి గారి పాలనకు ముందు, తరవాత పాలనను మనం ఒకసారి గమనించాలి. రాజశేఖర్ రెడ్డి గారు ప్రవేశ పెట్టిన సంక్షేమ పథకాల ద్వారా ప్రతి సంవత్సరం రెండు వందల మంది డాక్టర్లు అవుతున్నారు. మైనారిటీల్లో వేలాది మంది ఇంజనీర్లు అవుతున్నారు. ఎంబీఏ, ఏంసీఏ లాంటి ఉన్నత చదువులు చదివి ప్రభుత్వ, ప్రైవేటు ఉద్యోగాల్లో స్థిరపడుతున్నారు. వారు రాజశేఖర్ రెడ్డి గారిని శాశ్వతంగా గుర్తు పెట్టుకుంటారు.

జగన్మోహన్ రెడ్డి గారు ప్రతిపక్ష నాయకుడిగా ఉన్నప్పుడు 3,648 కిలోమీటర్లు సుదీర్ఘ పాదయాత్ర చేశారు. ఒక కఠినమైన దీక్షతో వారి పాదయాత్ర కొనసాగింది. ఆ పాదయాత్ర సమయంలో అన్ని వర్గాల ప్రజలను కలిశారు. రైతులు, మహిళలు, విద్యార్థులు, బడుగు బలహీన వర్గాలు, మైనారిటీ ప్రజలను కలిశారు. వారి స్థితిగతులను దగ్గరగా కళ్లారా చూశారు. ఇవన్నీ చూసిన తరవాత నవరత్నాల రూపంలో ఎన్నికల మేనిఫోస్టోను మన రాష్ట్రంలో తయారు చేశారు.

ఈనాటి నవరత్నాల రూపశిల్పి వై.ఎస్.జగన్మోహన్ రెడ్డి గారు, ఆ నవరత్నాలే మా మేనిఫెస్టో. సాధారణంగా ఎప్పుడు ఎన్నికలు వచ్చినా కూడా ప్రతి రాజకీయ పార్టీ మేనిఫెస్టో రిలీజ్ చేస్తుంది. మాకు ఓటు వేస్తే మేము ఇచ్చిన హామీలన్నీ నెరవేరుస్తామని  మేనిఫెస్టో రూపంలో ప్రతి రాజకీయ పార్టీ ప్రజల ముందు ఉంచుతారు.

భారతదేశానికి స్వాతంత్ర్యం వచ్చి ఇన్ని సంవత్సరాలు అయినా కూడా అనేక రాజకీయ పార్టీలు కేవలం పేరుకు మాత్రమే ఎన్నికల మేనిఫేస్టోను ప్రజల ముందు ఉంచి, అధికారంలోకి వచ్చిన తరవాత ఐదేళ్ల కాలంలో ఏవో అరకొర హామీలు మాత్రమే నెరవేర్చిన ప్రభుత్వాలను మనం చూశాం. ఈనాడు నవరత్నాల రూపంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టో ఏదైతే ఉందో అది రెండే రెండు పేజీల మేనిఫెస్టో. దానిని మన ప్రియతమ ముఖ్యమంత్రి గారు ఒక భగవద్గీతలా, ఒక బైబిల్‌లా, ఒక ఖురాన్‌లా భావిస్తారు.

భగవద్గీతను హిందూ సోదరులు ఎంతో పవిత్ర గ్రంథంగా భావిస్తారు. బైబిల్‌ను క్రైస్తవ సోదరులు ఎంతో పవిత్ర గ్రంథంగా భావిస్తారు, అదే విధంగా ఖురాన్‌ను ముస్లిం సోదరులు ఎంతో పవిత్ర గ్రంథంగా భావిస్తారు. ఈ మూడు గ్రంథాలు ఎంత పవిత్రమో అదే విధంగా మేనిఫెస్టోను మన ముఖ్యమంత్రి అంత పవిత్రంగా భావించారు. ప్రజల దీవెనలతో, ప్రజల ఆశీర్వాదాలతో ఏర్పాటైన వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం రెండున్నర సంవత్సరాల కాలంలో ప్రజలకు ఇచ్చిన హామీల్లో తొంభై ఐదు శాతం పూర్తి చేసింది. ఇలాంటి ప్రభుత్వం భారతదేశంలో ఏ రాష్ట్రంలో అయినా ఉందంటే అది కేవలం జగనన్న ప్రభుత్వమని గర్వంగా చెప్పుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను.

నేను ఆంధ్ర రాష్ట్ర ఉప ముఖ్యమంత్రిగా, మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రిగా ఈనాడు అనేక సంక్షేమ కార్యక్రమాలు జగన్మోహన్ రెడ్డి గారి ప్రభుత్వంలో చేపడుతున్నాను. మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలే కాకుండా మేనిఫెస్టోలో లేని అనేక సంక్షేమ ఫలాలను ఈనాడు ప్రజలకు అందిస్తున్నాం.

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ముస్లిం, క్రైస్తవ, సిక్కు, బౌద్ధ, జైన్, పార్సీ మైనారిటీ వర్గాల విద్య, ఉద్యోగ మరియు ఆర్థికాభివృద్ధికై మొదటిసారి ఈ శాఖను 1993లో ఏర్పాటు చేశారు.  2014 జనాభా లెక్కల

ప్రకారం మన రాష్ట్ర జనాభా సుమారు నాలుగు కోట్ల తొంభై లక్షలు ఉంటే, అందులో నలభై నాలుగు లక్షల మంది అంటే 8.8 శాతం మైనారిటీల జనాభా ఉందని తెలియజేస్తున్నాను.

మైనారిటీ సంక్షేమ శాఖకు సంబంధించి గత ప్రభుత్వం తన ఐదేళ్ల కాలంలో ఎంత ఖర్చు పెట్టిందో గమనించాలి. చంద్రబాబు నాయుడు గారి హయాంలో మైనారిటీలను ఏ విధంగా విస్మరించారో ఈ రాష్ట్ర ప్రజలందరకీ తెలిసిన విషయమే. రాజకీయ చరిత్రలో మైనారిటీల ప్రాతినిధ్యం లేని ప్రభుత్వం ఈ ఆంధ్ర రాష్ట్రంలో ఉందంటే అది గతంలో చంద్రబాబు నాయుడు ప్రభుత్వంలోనే అని తెలియజేస్తున్నాను. 2014 నుంచి 2019 వరకు ఖర్చు చేసిన నిధులు కేవలం రూ.2,665 కోట్లు మాత్రమే. అదే ఈనాడు మా ప్రభుత్వ హయాంలో జూన్ 2019 నుంచి అక్టోబర్ 2021, రెండు సంవత్సరాల నాలుగు నెలల కాలంలో రూ.7,676.79 కోట్లు ఖర్చు చేశాం. ఇందులో ప్రత్యక్ష ప్రయోజనాల (డీబీటీ) ద్వారా రూ.4,712.70 కోట్లు 28,62,390 మందికి లబ్ధి చేకూర్చారు. అదే విధంగా పరోక్ష ప్రయోజన (నాన్-డీబీటీ) బదిలీ రూ.2,964.09 కోట్ల వ్యయంతో 15,04,684 మందికి లబ్ధి చేకూర్చాం.

**ఉ.10.50**

ఈ రెండు కలిపి రూ.7676.79కోట్ల ఖర్చుతో 43,67,074 మందికి డిబిటి మరియ నాన్ డిబిటి ద్వారా లబ్ధి చేకూర్చాము. ఈ రాష్ట్రంలో మైనారిటీ జనాభా 44లక్షల మంది ఉంటే ఈ పథకాల ద్వారా 43,67,074 మందికి లబ్ధి చేకూరింది. ప్రతి ఇంటికి ఒకటి లేదా రెండు సంక్షేమ పథకాలు అందిస్తున్న ప్రభుత్వం జగన్మోహన్‌రెడ్డిగారి ప్రభుత్వమని తెలియజేస్తున్నాను. గౌరవ ముఖ్యమంత్రిగారి మానసపుత్రిక అయిన నవరత్నాల కార్యక్రమం కింద మైనారిటీలకు మైనారిటీ సంక్షేమ శాఖ ద్వారా ఎలాంటి మధ్యవర్తులు, దళారులు లేకుండా సంక్షేమ పథకాలు అందించడం జరుగుతోంది. చంద్రబాబునాయుడుగారు పాలించిన ఐదేళ్ల కాలంలో ఏ సంక్షేమ పథకం అందాలన్నా జన్మభూమి కమిటీల ద్వారా జరిగేవి. జన్మభూమి కమిటీలో సభ్యులు తెలుగు దేశం పార్టీకి సంబంధించిన నాయకులు ఉండేవారు. వారు సంతకాలు పెడితేనే గతంలో పథకాలు అందే పరిస్థితి. దానికి భిన్నంగా ఇవాళ మా ప్రభుత్వంలో ముఖ్యమంత్రిగారు తీసుకున్న నిర్ణయాలు సచివాలయ వ్యవస్థ, వాలంటీర్ వ్యవస్థ ద్వారా కులం, మతం, ప్రాంతం, పార్టీలకతీతంగా కేవలం అర్హత ప్రామాణికంగా తీసుకొని ఎవరైతే అర్హులు ఉన్నారో వారందరికీ ఈరోజు సంక్షేమ ఫలాలు అందిస్తున్న ప్రభుత్వం మా జగనన్న ప్రభుత్వమని ఈ సందర్భంగా తెలియజేసుకుంటున్నాను.

జగనన్న అమ్మ ఒడి పథకం ఒక అద్భుతమైన పథకం. మైనారిటీ సోదరులు చదువులేని సామాజిక వర్గానికి చెందిన వారు. వాళ్లలో చదువు చాలా తక్కువగా ఉంటుంది. తల్లిదండ్రులు చదువుకోరు, వాళ్ల ఆర్థిక పరిస్థితి అంతంత మాత్రంగానే ఉంటుంది. కాబట్టి, వాళ్ల పిల్లల్ని స్కూల్‌కి పంపించకుండా చిన్న చిన్న పనులకు పంపుతారు. టీ కొట్లలో చూసినా, తోపుడు బండ్లలో, చిన్న చిన్న

వ్యాపారాలు చేసే వారు మైనారిటీ సోదరులు ఉంటారు. రిక్షా మెకానిక్, సైకిల్ మెకానిక్ ఎక్కడ చూసినా మైనారిటీ సోదరులు ఉంటారు. వాళ్లు చదువుకోనందువలన, వాళ్ల ఆర్థిక పరిస్థితి బాగోలేనందువలన, వాళ్ల తల్లిదండ్రులు స్కూల్‌కి పంపించనందు వలనే వాళ్లు ఆ స్థాయిలో ఉన్నారు. మన ముఖ్యమంత్రిగారు తమ పాదయాత్రలో అవన్నీ కళ్లారా చూశారు. కాబట్టే ఈ పథకాన్ని ప్రవేశపెట్టారు. జగనన్న అమ్మ ఒడి  పథకం ద్వారా 3,06,078 మంది తల్లుల అకౌంట్‌లో రూ.15,000ల చొప్పున రూ.918.24 కోట్లను ఇప్పటికే జమ చేయడం జరిగింది.

జగనన్న విద్యా దీవెన కూడా ఒక అద్భుతమైన కార్యక్రమం. ఆనాడు దివంగత నేత డా. వై.ఎస్. రాజశేఖర్‌రెడ్డిగారు ఫీజు రీయింబర్స్‌మెంట్ పథకాన్ని ప్రవేశపెట్టారు. తరవాత, గత ఐదేళ్లు పాలించిన చంద్రబాబునాయుడు గారు దానిని నీరు గార్చడం జరిగింది. కాలేజీలో ఫీజులు విపరీతంగా పెంచేసి ఫీజు రీయింబర్స్‌మెంట్ అమౌంట్ పెంచక, వాళ్లకు మంచి మంచి కాలేజీల్లో సీటు వచ్చినా కూడా వాళ్లు కాలేజీల్లో చేరలేని పరిస్థితి ఉండేది. దానికి భిన్నంగా జగన్మోహన్‌రెడ్డిగారు “జగనన్న విద్యా దీవెన” ద్వారా ఏ కాలేజీలో సీటు వచ్చినా, ఎంత ఫీజు ఉన్నా కూడా పూర్తి స్థాయిలో ఈ రాష్ట్ర ప్రభుత్వం చెల్లించడం జరుగుతోంది. ఈ పథకం ద్వారా 1,41,439 మంది విద్యార్థుల అకౌంట్లలో రూ.494.94కోట్లు ఇప్పటికే జమ చేయడం జరిగింది.

జగనన్న వసతి దీవెన ద్వారా  కాలేజీలో సీటు వచ్చి ప్రభుత్వమే ఫీజు కట్టినా కూడా వాళ్ల హాస్టల్ ఛార్జీలకు, మెస్ ఛార్జీలకు కూడా డబ్బులు కట్టలేని కుటుంబాలు చాలా ఉన్నాయి. వాళ్లను దృష్టిలో పెట్టుకొని బహుశా భారతదేశంలో ఎక్కడా ఏ రాష్ట్రంలో లేని విధంగా మన రాష్ట్రంలో మన ప్రియతమ ముఖ్యమంత్రిగారు జగనన్న వసతి దీవెన ద్వారా ఐటిఐ చదివిన వారికి రూ.10,000లు, డిప్లమా చేసిన వారికి రూ.15,000లు, డిగ్రీ చదివిన వారికి ప్రతి ఏటా రూ. 20,000లు అందించడం జరుగుతోంది. ఈ పథకం ద్వారా 1,38,227 మంది విద్యార్థులకు రూ.161.91కోట్లు వారి అకౌంట్లలో జమ చేయడం జరిగింది.

విదేశీ విద్యా దీవెన పథకాన్ని ఈ ప్రభుత్వం రద్దు చేయడం జరిగిందని ఇవాళ ప్రతిపక్షాలు మాట్లాడుతున్నాయి. గౌరవ ముఖ్యమంత్రిగారితో మాట్లాడినప్పుడు, వారు ఒక్కటే చెప్పారు “విదేశాలకు చదువుకోవడానికి కజకిస్తాన్, ఉక్రెయిన్ , ఫిలిప్పీన్స్‌కి” వెళుతున్నారు. ఇవాళ ప్రపంచంలో విద్యా వ్యవస్థ పటిష్టంగా ఉందంటే అది మన భారతదేశమేనని మనందరికీ తెలిసిందే. అక్కడ ఎంబిబిఎస్ చదివి ఇక్కడికి వచ్చిన తరవాత ఇక్కడ క్వాలిఫై అవాల్సిన అవసరముంది.  అక్కడ చదివి ఇక్కడికి వచ్చిన తరవాత 80 నుంచి 90 శాతం మంది ఇక్కడి టెస్టులో క్వాలిఫై కావడం లేదు. ఇవన్నీ దృష్టిలో పెట్టుకొని, వారికి ఇస్తున్న డబ్బులు వృథా అవుతున్నాయని గౌరవ ముఖ్యమంత్రిగారు ఒక నిర్ణయం తీసుకున్నారు. ప్రపంచంలో ఉన్న టాప్ 100 యూనివర్సిటీలలో వాళ్లకు సీట్లు వస్తే ప్రభుత్వం అన్ని రకాలుగా విదేశీ విద్య ద్వారా వారందరికీ లబ్ధి చేకూర్చే విధంగా చర్యలు చేపడతామని గౌరవ ముఖ్యమంత్రిగారు చెప్పారు.

అలాగే వైఎస్సార్ రైతు భరోసా పథకం. మైనారిటీ రైతుల దగ్గర భూములు ఉండవు. మైనారిటీ రైతులందరు కూడా కౌలు రైతులు. మొట్టమొదటిసారిగా ఈ రైతు భరోసా కౌలు రైతులందరికీ ఇవ్వడమనేది చరిత్ర. ఈ పథకం ద్వారా మైనారిటీ రైతులకు ఎంతో మేలు జరుగుతోంది. ఈ పథకం ద్వారా 64,951 మంది రైతులకు రూ.13,500 చొప్పున రూ.166.52కోట్లు ఇప్పటికే వారి అకౌంట్‌లో జమ చేసిన పరిస్థితి ఉంది.

వైఎస్సార్ సున్నా వడ్డీ పంట రుణాల పథకం ద్వారా 73,123 మందికి 13కోట్ల 71లక్షల రూపాయలు ఇప్పటికే వాళ్ల అకౌంట్‌లో జమ చేయడం జరిగింది. ఇవాళ వైఎస్సార్ ఫ్రీ క్రాప్ ఇన్సూరెన్స్ ద్వారా 38,522 మంది రైతులకు రూ.46.97కోట్లు వాళ్ల అకౌంట్‌లో జమ చేయడం జరిగింది.

ఇన్‌పుట్ సబ్సీడీ పథకం ద్వారా 16,999 మంది రైతులకు రూ.13.08కోట్లు వాళ్ల అకౌంట్‌లలో జమ చేశాం. వైఎస్సార్ సున్నా వడ్డీ పథకం ద్వారా 4,34,065 మంది స్వయం సహాయక సంఘాలు, డ్వాక్రా మహిళలు లబ్ధి పొందారు. ఇవాళ ఒక్కసారి వెనక్కి వెళ్లి ఆలోచన చేయాల్సిన అవసరం ఉంది. చంద్రబాబునాయుడు గారి ప్రభుత్వంలో సున్నా వడ్డీ ఇస్తామని మహిళల్ని మోసం చేసిన పరిస్థితి గమనించాం. దానికి భిన్నంగా ఇవాళ మా ప్రభుత్వం వైఎస్సార్ సున్నా వడ్డీ పథకం ద్వారా రూ.130.17కోట్లు ఇప్పటికే మహిళల బ్యాంకు ఖాతాలలో జమ చేశాం.

వైఎస్సార్ పింఛను కానుక పథకం ఆనాడు మహానేత డా. వై.ఎస్. రాజశేఖర్‌రెడ్డిగారు శాచ్యురేషన్ మోడ్‌లో పేద ప్రజలందరికి పింఛను ఇవ్వాలని ఒక బృహత్తరమైన నిర్ణయం తీసుకున్నారు. చంద్రబాబునాయుడు గారి హయాంలో ఏదో ఒక గ్రామానికో, ఒక వార్డుకో, ఒక డివిజన్‌కో, 10మందికో, 20మందికో పింఛను ఇచ్చే పరిస్థితి ఉండేది. ఇతరులకు పింఛను రావాలంటే ఆ పింఛనుదారుల్లో ఎవరో ఒకరు చనిపోతే తప్ప వాళ్ల స్థానంలో ఇంకొకరికి పింఛను వచ్చే పరిస్థితి ఉండేది కాదు.

**ఉ.11.00**

ఆనాడు రాజశేఖర్‌రెడ్డిగారు saturation mode లో అర్హత కల్గిన ప్రతి ఒక్కరికి పెన్షన్ ఒకటవ తేదీనే ఇవ్వాలని నిర్ణయం తీసుకున్నారు. ఈ రోజు 2,48,622 మంది లబ్ధిదారులకు ఇప్పటికి రూ.1461.71 కోట్లు పింఛను రూపంలో అందిస్తున్నాం. గతంలో పింఛను తీసుకోవాలంటే ముసలి వాళ్లందరు పింఛను కేంద్రం వద్ద పడిగాపులు కాసేవారు. ఉదయం నుంచీ వందల సంఖ్యలో పింఛనుదారులు కేంద్రం వద్ద ఉండేవారు. సాయంకాలం వరకు పింఛను అందని పరిస్థితి మనం చూశాం. దానికి భిన్నంగా ఈరోజు మన ముఖ్యమంత్రి గారు వాలంటీర్ వ్యవస్థ తీసుకు వచ్చి ప్రతి నెల 1వ తేదీన తెల్లవారుజామున ఐదు గంటలకే వాళ్ల తలుపు తట్టి అవ్వ–తాతలకు సంబంధించిన పింఛను ఇంటికి అందిస్తున్న ఘనత మా ప్రభుత్వానిదని తెలియజేస్తున్నాను.

**వై.ఎస్.ఆర్.చేయూత పథకం:** గతంలో 46-60 ఏళ్ల లోబడిన మహిళల గురించి ఏ ప్రభుత్వాలు, ఎవ్వరూ ఆలోచన చెయ్యని విధంగా మన ముఖ్యమంత్రి గారు ఆలోచన చేసి వాళ్లందరికీ ఏదో రకంగా మేలు చెయ్యాలని వై.ఎస్.ఆర్. చేయూత పథకాన్ని ప్రవేశపెట్టారు. ఈ పథకం ద్వారా ప్రతి ఏటా రూ.18,750లు చొప్పున నాలుగు సంవత్సరాలలో రూ.75,000 వాళ్లకు ఉచితంగా ఇస్తున్నాం. ఈ పథకం ద్వారా 2,46,436మంది లబ్ధిదారులకు రూ.830.02కోట్లు ఇప్పటికే జమ చేశాం. వాళ్లకు డబ్బులు ఇవ్వడమే కాకుండా వాళ్లందరినీ చిన్న, చిన్న entrepreneursగా తయారు చెయ్యాలి, చిన్న, చిన్న వ్యాపారాలు చేసుకోవడానికి వాళ్లకు అవకాశం కల్పించాలని పెద్ద, పెద్ద MNC కంపెనీలతో టైఅప్ కావడం జరిగింది. రిలయన్స్, ITC, Procter & Gamble, అమూల్ వంటి కంపెనీలతో టైఅప్ చేసుకోవడం జరిగింది. వాళ్లందరు వ్యాపారాలు చేసుకుని ఆర్థికంగా అభివృద్ధి చెందాలని మన ముఖ్యమంత్రి గారు ఈ నిర్ణయం తీసుకున్నారు. ఈ నిర్ణయం వల్ల అనేక మహిళలల్లో మార్పు చూస్తున్నాం. మనం ఎక్కడకు వెళ్లినా మహిళలు చిన్న, చిన్న వ్యాపారాలు చేసుకుంటూ, కుటుంబాన్ని వాళ్లు పోషించుకునే విధంగా ఆర్థికంగా బలోపేతం కావడం చూస్తున్నాం.

**వై.ఎస్.ఆర్.ఆసరా పథకం:** ఈ పథకం ద్వారా 1,68,982 స్వయం సహాయక సంఘాలకు రూ.277.36 కోట్లు వారి అకౌంట్లలో జమ చేశాం. గతంలో చంద్రబాబునాయుడు గారు మహిళలందర్ని మోసం చేశారు. 2014 ఎన్నికల ముందు మేము అధికారంలోకి వస్తే డ్వాక్రారుణాలు పూర్తి స్థాయిలో రుణమాఫీ చేస్తానని మహిళలందరికీ హామీ ఇచ్చారు. మహిళలందరు ఆయన మాటలు నమ్మి 2014లో అధికారాన్ని కట్టబెడితే ఐదేళ్లలో ఎక్కడా రుణమాఫీ చెయ్యలేదు. వాళ్లందరినీ మోసం చేశారు. 2019 ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో మరొక్కసారి మహిళలను మోసం చెయ్యాలనే ఆలోచనతో పసుపు-కుంకుమ కింద రూ.10000 ఇస్తామని చెప్పిన విషయం మనందరికీ తెలుసు. దానికి భిన్నంగా మన ముఖ్యమంత్రిగారు ఆయన పాదయాత్రలో నాలుగు విడతలలో మహిళలకు సంబంధించిన రుణాన్ని అంతా కూడా మీ అకౌంట్లలో జమ చేస్తానని ఏదైతే మాట ఇచ్చారో ఆ మాటకు అనుగుణంగా వై.ఎస్.ఆర్.ఆసరా పథకం ద్వారా డ్వాక్రాకు సంబంధించి మహిళల అకౌంట్లలో ఇప్పటికే రెండవ విడత కూడా జమ చేశాం.

**వై.ఎస్.ఆర్.బీమా:** వై.ఎస్.ఆర్.బీమా పథకం ద్వారా 349 మంది తెల్లరేషన్ కార్డు కలిగిన పేదలకు రూ.7.34కోట్లు జమ చేశాం.

**వై.ఎస్.ఆర్.నేతన్న నేస్తం:** వై.ఎస్.ఆర్.నేతన్న నేస్తం ద్వారా 57 మంది చేనేత కార్మికులకు రూ.5.29కోట్లు ఇవ్వడం జరిగింది.

**వై.ఎస్.ఆర్.చేదోడు పథకం:** టైలర్లు, ధోబీలు మరియు బార్బర్ల గురించి గతంలో ఏ ప్రభుత్వము ఆలోచన చెయ్యలేదు. మన ముఖ్యమంత్రి గారు అలాంటి వాళ్లను దృష్టిలో పెట్టుకుని వాళ్లందరికీ ప్రతీ ఏటా రూ.10,000లు ఇస్తున్నారు. ఈ పథకం ద్వారా రూ.17.40కోట్లు ఇప్పటికే వాళ్ల అకౌంట్లో జమ చేశాం.

**వై.ఎస్.ఆర్.లా.నేస్తంః** వై.ఎస్.ఆర్ లా నేస్తం ద్వారా 130 మంది మైనారిటీ న్యాయవాదులకు రూ.85లక్షలు వాళ్ల అకౌంట్లో జమ చేశాం.

**వై.ఎస్.ఆర్.వాహన మిత్రఃు** ఈ పథకం మైనారిటీలకు ఒక వరం లాంటిది. ఎందుకంటే ఎక్కువ శాతం మంది మైనారిటీ సోదరులంతా ఆటో డ్రైవర్లు, ట్యాక్సీ డ్రైవర్లే ఉంటారు. వాళ్లు ప్రతీ ఏటా వెహికల్‌కు సంబంధించి ఎఫ్‌సి, ఇన్సూరెన్స్ చేసుకోవాలి. వాళ్లు వెహికల్స్‌ని ఫైనాన్స్‌లో తీసుకుంటారు. ప్రతి నెలా వాళ్ల సంపాదన ఫైనాన్స్‌లో అప్పులు కట్టుకోవడానికే సరిపోతుంది. మరొక వైపు వాళ్ల కుటుంబ పోషణ. ప్రతీ ఏటా వాళ్లు ఎఫ్‌సి, ఇన్స్యూరెన్ చేసుకోవాలంటే రూ.5లకు, రూ.10.లకు డబ్బులు వడ్డీకి తెచ్చుకుని ఆ వెహికల్‌ను ఎఫ్‌సి చేసుకునే పరిస్థితి నెలకొంది. వాటిపై గౌరవ ముఖ్యమంత్రి గారు ఆలోచన చేసి వాళ్లకి కూడా ప్రతీ ఏటా రూ.10,000లు వై.ఎస్.ఆర్ వాహన మిత్ర పథకం ద్వారా ఈరోజు 30,165 మంది ఆటో మరియు ట్యాక్సీ డ్రైవర్‌లకు రూ.80.19కోట్లు ఇప్పటికే వాళ్ల అకౌంట్లో జమ అయ్యింది.

**వై.ఎస్.ఆర్.ఆరోగ్య ఆసరా పథకంః** ఇది ఒక బృహత్తరమైన కార్యక్రమం. దివగంత మహానేత డా.వై.ఎస్.రాజశేఖర్‌రెడ్డి గారు ఆరోగ్యశ్రీ పథకాన్ని ప్రవేశపెట్టి ఈరోజు రాష్ట్రంలో లక్షలాది మందికి ప్రాణదాతగా మారారు. ఆరోగ్యశ్రీ ద్వారా జబ్బు నయం చేసుకుని ఇంటికి వచ్చిన తరువాత డాక్టర్ చెప్పిన రెస్ట్ పీరియడ్‌లో 10రోజులు కానీ, 15రోజులు, పెద్ద పెద్ద జబ్బులు ఉంటే ఒక నెలా, రెండు నెలలు లేదా మూడు నెలలు రెస్ట్ పీరియడ్ ఉంటుంది. వై.ఎస్.ఆర్.ఆరోగ్య ఆసరా పథకం ద్వారా వాళ్లకి ఆ రెస్ట్ పీరియడ్‌కు కూడా రాష్ట్ర ప్రభుత్వం డబ్బులు చెల్లిస్తోంది. ఈ పథకం ద్వారా 39,268 మంది లబ్ధిదారులకు ఇప్పటికే రూ.24.83కోట్లు వాళ్ల అకౌంట్లో జమ చేశాం.

**అగ్రిగోల్డ్ బాధితులుఃు** ఒక ప్రైవేటు కంపెనీ బోర్డు తిప్పేసి ప్రజలందరినీ మోసం చేస్తే ప్రైవేటు కంపెనీ చేసిన మోసాన్ని మన ముఖ్యమంత్రి గారు బాధ్యత తీసుకుని వాళ్లకి సంబంధించిన డబ్బులు చెల్లించారు. ఈ విధంగా భారతదేశ చరిత్రలో మన రాష్ట్రంలోనే జరిగిందని మనం చెప్పుకోవలసిన అవసరం ఎంతైనా ఉంది. 43,680మంది మైనారిటీలకు రూ.20,000 లోపు ఉంటే వాళ్లకు రూ.38.03కోట్లు వాళ్లకు అందించాము.

ఈ 14 సవరణలు ఈ మధ్య కాలంలో జిఎస్టీ యాక్టులో వచ్చినవి and those are all mandatory for State Government also and those amendments have to be passed in

the Legislature. ఎందుకంటే SGST component దీంట్లో ఉంటుంది. Therefore, I request the House to pass this Bill.

**మ.1.40**

**MR.SPEAKER:** The question is:

“That the Andhra Pradesh Goods and Services Tax (Amendment) Bill, 2021 be taken into consideration”.

Those who are for the motion, please say ‘Aye’

Those who are against, please say ‘No’

‘Ayes’ have it, ‘Ayes’ have it

The motion is carried and the Bill is Considered.

I shall now put the Clauses to vote. There are no amendments to Clauses 2 to 15, Clause 1, Enacting Formula and Long Title and they are before the House. The question is:

Those who are for Clauses 2 to 15, Clause 1, Enacting Formula and Long Title

Please say ‘Aye’

Those who are against, please say ‘No’

‘Ayes’ have it, ‘Ayes’ have it,

“The motion is adopted and Clauses 2 to 15, Clause 1, Enacting Formula and Long Title form part of the Bill”.

**MR.SPEAKER:** I shall now request the Minister for Finance, Planning and Legislative Affairs to move the motion for passing the Andhra Pradesh Goods and Services Tax (Amendment) Bill, 2021.

**SRI BUGGANA RAJENDRANATH (MINISTER FOR FINACE, PLANNING AND LEGISLATIVE AFFAIRS):** Sir, I beg to move:

“That the Andhra Pradesh Goods and Services Tax (Amendment) Bill, 2021 be passed”.

**MR.SPEAKER:** Motion moved. Now, the question is:

“That the Andhra Pradesh Goods and Services Tax (Amendment) Bill, 2021 be passed”.

Those who are for the motion, please say ‘Aye’

Those who are against, please say ‘No’

‘Ayes’ have it, ‘Ayes’ have it

The motion is carried and the Bill is Passed.

**3.THE ANDHRA PRADESH ROAD DEVELOPMENT CORPORATION (AMENDMENT) BILL, 2021.**

**MR.SPEAKER:** I shall now request the Minister for Transport on behalf of the Minister for Roads and Buildings to move the motion for leave to introduce the Andhra Pradesh Road Development Corporation (Amendment) Bill, 2021.

**SRI PERNI VENKATARAMAIAH (PERNI NANI) (MINISTER FOR TRANSPORT)** (ON BEHALF OF THE MINISTER FOR ROADS AND BUILDINGS): Sir, I beg to move:

"That leave be granted to introduce the Andhra Pradesh Road Development Corporation (Amendment) Bill, 2021."

**MR.SPEAKER:** Motion moved. Now, the question is:

"That leave be granted to introduce the Andhra Pradesh Road Development Corporation (Amendment) Bill, 2021".

Those who are for the motion, please say 'Aye'

Those who are against, please say 'No'

'Ayes' have it, 'Ayes' have it

The motion is carried and the Bill is Introduced.

**MR.SPEAKER:** I shall now request the Minister for Transport on behalf of the Minister for Roads and Buildings to move the motion for taking into consideration the Andhra Pradesh Road Development Corporation (Amendment) Bill, 2021.

**SRI PERNI VENKATARAMAIAH (PERNI NANI) (MINISTER FOR TRANSPORT)** (ON BEHALF OF THE MINISTER FOR ROADS AND BUILDINGS): Sir, I beg to move:

"That the Andhra Pradesh Road Development Corporation (Amendment) Bill, 2021 be taken into consideration".

**MR.SPEAKER:** Motion moved. Now, the question is:

"That the Andhra Pradesh Road Development Corporation (Amendment) Bill, 2021 be taken into consideration".

Those who are for the motion, please say 'Aye'

Those who are against, please say 'No'

'Ayes' have it, 'Ayes' have it

The motion is carried and the Bill is Considered.

I shall now put the Clauses to vote. There are no amendments to Clause 2, Clause 1, Enacting Formula and Long Title and they are before the House. The question is:

Those who are for Clause 2, Clause 1, Enacting Formula and Long Title

Please say ‘Aye’

Those who are against, please say ‘No’

‘Ayes’ have it, ‘Ayes’ have it,

“The motion is adopted and Clause 2, Clause 1, Enacting Formula and Long Title formpart of the Bill”.

**MR.SPEAKER:** I shall now request the Minister for Transport on behalf of the Minister for Roads and Buildings to move the motion for passing the Andhra Pradesh Road Development Corporation (Amendment) Bill, 2021.

**SRI PERNI VENKATARAMAIAH (PERNI NANI) (MINISTER FOR TRANSPORT)** (ON BEHALF OF THE MINISTER FOR ROADS AND BUILDINGS): Sir, I beg to move:

“That the Andhra Pradesh Road Development Corporation (Amendment) Bill, 2021 be passed”.

**MR.SPEAKER:** Motion moved. Now, the question is:

“That the Andhra Pradesh Road Development Corporation (Amendment) Bill, 2021 be passed”.

Those who are for the motion, please say ‘Aye’

Those who are against, please say ‘No’

‘Ayes’ have it, ‘Ayes’ have it

The motion is carried and the Bill is Passed.

**MR.SPEAKER**: Now short Discussion on Health.

**శ్రీ ఆళ్ల కాళీ కృష్ణ శ్రీనివాస్ (ఆళ్ల నాని) (SRI PERNI VENKATARAMAIAH (ALLA NANI)ः** అధ్యక్షా మన రాష్ట్రంలో గత ప్రభుత్వంలో మాజీ ముఖ్యమంత్రిగా పని చేసిన చంద్రబాబు నాయుడు గారి ఆధ్వర్యంలో భ్రష్టుపట్టి, నిర్వీర్యమైన ఆరోగ్య రంగాన్ని, తిరిగి దానికి జవసత్వాలను కల్పించడం మాత్రమే కాకుండా, ఆరోగ్య రంగంలో ఎన్నో నూతన ఆవిష్కరణలను ప్రవేశపెడుతూ రాష్ట్రంలో ఉన్న పేద ప్రజలందరికీ ఆరోగ్య భద్రతను కల్పించడానికి గౌరవ ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి గారు చిత్తశుద్ధితో, మానవత్వంతో ఏ విధంగా ముందుకెళుతున్నారో మనందరం చూస్తున్నాము. గత 5 సంవత్సరాల చంద్రబాబు నాయుడు గారి పరిపాలనలో ప్రజలు ఆరోగ్య పరంగా ఎన్ని సమస్యలను ఎదుర్కొన్నారో మనందరం చూశాము. గ్రామీణ ప్రాంతాల్లో, ఏజెన్సీ ప్రాంతాల్లో, పట్టణ ప్రాంతాల్లో కూడా చిన్న పాటి జబ్బులకు సరైన సమయంలో సరైన వైద్యం అందక ఎంతో మంది ప్రాణాలను కోల్పోవడం మనం చూశాం. అటువంటి పరిస్థితుల నుంచి పేద ప్రజలందరికీ అది గ్రామీణ ప్రాంతమైనా, ఏజెన్సీ ప్రాంతమైనా, పట్టణ ప్రాంతమైనా, పేద ప్రజలందరికీ ఆరోగ్యం అనేది ఒక హక్కుగా ఉండాలన్న లక్ష్యంతో ప్రజారోగ్య రంగంలో ఎన్నో వేల కోట్ల రూపాయలను వెచ్చిస్తూ ఎన్నో పథకాలను

ప్రజల ముంగిటికే వైద్యాన్ని తీసుకుపోయే విధంగా ఎన్నో కార్యక్రమాలకు రూపకల్పన చేస్తున్న విషయం మనందరికీ తెలుసు.

ఆ కార్యక్రమంలో భాగంగా ఆరోగ్యశ్రీ కార్యక్రమంలో ఎన్నో వినూత్నమైన మార్పులను చేస్తూ, ఎన్నో విస్తృతమైన ప్రయోజనాలను కల్పిస్తూ, ఆరోగ్యశ్రీ ద్వారా ప్రజలందరికీ మరిన్ని వైద్య సేవలను అందుబాటులోకి తీసుకువచ్చే విధంగా, మార్పులు చేర్పులు చేసేందుకు గౌరవ ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి గారు ఎటువంటి కార్యక్రమాలను చేపట్టారో మనందరికీ తెలుసు.

ఈ సందర్భంలో తమరి దగ్గరకు ఒక ప్రస్తావన తీసుకురావాలి. మన గౌరవ ముఖ్యమంత్రి గారు ప్రజల ప్రాణాల ఆరోగ్యం పట్ల ఎంతో చిత్తశుద్ధి కలిగి ఉన్నారు. ఆరోగ్యశ్రీ అనేది ఆ దివంగత మహానేత డా.వై.ఎస్.రాజశేఖరరెడ్డి గారి మనసులో నుంచి, మదిలో నుంచి వచ్చిన ఒక పవిత్రమైన కార్యక్రమం. ఆయన తర్వాత దురదృష్టవశాత్తు అధికారంలోకి వచ్చిన చంద్రబాబు నాయుడుగారు చేసిన కార్యక్రమం ఆ ఆరోగ్యశ్రీ కార్యక్రమానికి ఎన్‌టిఆర్ వైద్యసేవ అని పేరు మార్చి, పోనీ పేరు మార్చారు పోన్లే అనుకుంటే, ఆ ఆరోగ్యశ్రీ కార్యక్రమానికి పేరు మార్చడం తప్ప పేద ప్రజలకు ఎక్కడా సక్రమంగా వైద్య సేవలు అందలేదు. ఆ పథకమంతా నిర్వీర్యమైపోయింది. ఎన్‌టిఆర్ గారి ఆత్మ క్షోభిస్తుందా అన్నంతగా ఆ కార్యక్రమాన్ని నిర్వీర్యం చేశారు. ఆ తర్వాత ప్రజలందరి ఆశీర్వాదాలతో గౌరవ ముఖ్యమంత్రి పదవీ బాధ్యతలను స్వీకరించిన తర్వాత ఆ దివంగత మహానేత రాజశేఖరరెడ్డిగారు ఆరోగ్యశ్రీ కార్యక్రమానికి ప్రత్యేకంగా రూపకల్పన చేస్తే, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఆ కార్యక్రమానికి గౌరవ ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డిగారు ఏ విధమైన మెరుగులు దిద్దారో, ఏ విధమైన విస్తృతమైన ప్రయోజనాలను కల్పించారో మనందరం చూస్తున్నాము. అంతకుముందు 1,059 ప్రొసీజర్స్‌కి మాత్రమే వైద్య సేవలు అందుబాటులో ఉంటే, నేడు 2,500 వరకు ప్రొసీజర్స్‌కి వైద్య సేవలను పెంచుకోగలిగాము. అంతే కాదు, వెయ్యి రూపాయలు పైబడిన వైద్యానికి అయ్యే ఖర్చును ఆరోగ్యశ్రీ పరిధిలోకి తీసుకొచ్చాం. ఆదాయ పరిమితిని రూ.5 లక్షల వరకు పెంచుకోగలిగాము. అంతకు ముందు 919 నెట్‌వర్క్ ఆసుపత్రులు ఉంటే, ఈరోజు హైదరాబాద్, చెన్నై, బెంగళూరు, ఇక్కడున్న 137 నెట్‌వర్క్ ఆసుపత్రులతోబాటు 1,717 నెట్‌వర్క్ ఆసుపత్రులను ఏర్పాటు చేసుకోగలిగాము.

గత ప్రభుత్వ హయాంలో ఒక సంవత్సరానికి ఆరోగ్యశ్రీ కార్యక్రమానికి వెచ్చించిన డబ్బు కేవలం రూ.545 కోట్లు మాత్రమే. మన ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత సంవత్సరానికి రూ.1,582 కోట్ల ఆసుపత్రుల బిల్లులను చెల్లిస్తున్నాము. అంతేకాదు మానవతా దృక్పథంతో ఆలోచన చేసి గౌరవ ముఖ్యమంత్రిగారు ప్రవేశపెట్టిన మరొక కార్యక్రమం, ఆరోగ్యశ్రీ ద్వారా సర్జరీ అయిన తర్వాత ప్రభుత్వ పరంగా మన బాధ్యత తీరిపోయిందని ఆలోచన చేస్తుంటారు. కానీ ఒక మానవత్వం కలిగిన మనిషిగా, వారి కుటుంబ సభ్యుడిలా ఆలోచన చేసి , సర్జరీ జరిగిన తర్వాత ఆ పేదవాడు ఇంటికి వెళ్లిన తర్వాత ఆర్థికంగా ఇబ్బందులు పడకూడదు, పేషెంటుగా ఉండి ఏ విధమైన పని చేయలేని పరిస్థితి ఉంటుంది

కాబట్టి ఆ కుటుంబం పస్తులతో పడుకోకూడదనే ఆలోచనతో, "ఆరోగ్య ఆసరా" అనే కార్యక్రమాన్ని ప్రవేశపెట్టారు. రోజుకు రూ.200ల చొప్పున చెల్లించే విధంగా, రూ.5 వేల వరకు పరిమితిని విధించి ఆరోగ్య ఆసరా కార్యక్రమాన్ని అమలు చేస్తున్నారు. ఆరోగ్య ఆసరా కార్యక్రమం వల్ల ఆరోగ్యశ్రీ పథకం క్రింద సర్జరీ చేయించుకొని డిచ్చార్జ్ అయ్యి ఇంటికి వెళ్లిన తర్వాత కూడా ఎటువంటి ఆర్థిక పరమైన ఆందోళన లేకుండా పిల్లా పాపలతో సంతోషంగా జీవించడం మనం చూస్తున్నాము. గడచిన రెండున్నర సంవత్సరాల కాలంలో 6,90,000 మంది పేషెంట్లకు రూ.451 కోట్లను ఆరోగ్య ఆసరా ద్వారా చెల్లించారు.

**మ.1.50**

చంద్రబాబు నాయుడు గారు అధికారంలో ఉండగా ఆరోగ్యశ్రీ పథకాన్ని నిర్వీర్యం చేయడమే కాకుండా గద్దె దిగిపోయే ముందు రూ.680కోట్ల ఆరోగ్యశ్రీ బిల్లులను పెండింగ్‌లో పెట్టారు. గౌరవ ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి గారు చొరవ తీసుకుని పెండింగ్‌లో ఉన్న ఆ రూ.680కోట్ల బిల్లులను చెల్లించారంటే ప్రజల ప్రాణాల పట్ల, ఆరోగ్యం పట్ల ముఖ్యమంత్రి గారికి ఎంత గౌరవముందో, చిత్తశుద్ధి ఉన్నదో మనందరికీ అర్థమవుతోంది. చంద్రబాబు నాయుడు గారికి ప్రజల ప్రాణాల పట్ల ఎంత చులకన భావం, నిర్లక్ష్య భావం ఉన్నదో ఈ సంఘటన ద్వారా మనందరికీ అర్థమవుతోంది. చంద్రబాబునాయుడుగారు అధికారంలో ఉండగానే ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి ఇచ్చిన చెక్కులు కూడా బౌన్స్ అయ్యా యంటే అది ఎంత సిగ్గుచేటనేది మనమంతా ఆలోచించాలి. మనుషుల ప్రాణాల పట్ల చంద్రబాబు నాయుడు గారు ఎంత నిర్లక్ష్యం వహించారో ఒకసారి ఆలోచించాలని మీ ద్వారా కోరుతున్నాను.

అధ్యక్షా, ఆరోగ్యశ్రీ పథకానికి సంబంధించి గౌరవ ముఖ్యమంత్రి గారు అనేక మార్పులు, చేర్పులు చేసి పెద్దఎత్తున వేలకోట్ల రూపాయలు కేటాయించడం ద్వారా ప్రజలందరికీ మెరుగైన వైద్య సేవలు అందుతున్నాయి. చంద్రబాబు నాయుడు గారి హయాంలో ఒక్క ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని కూడా బాగు చేసిన సందర్భాలు లేవు. ఎన్నికలకు ముందు ఆయన కేవలం కాగితాలకే పరిమితమైన జిఓలను జారీ చేసి ప్రజలను మోసగించడం జరిగింది తప్ప రాష్ట్ర వ్యాప్తంగా ఒక్క ఆసుపత్రిని కూడా అభివృద్ధి చేసిన దాఖలాలు లేవు.

అధ్యక్షా, వై.ఎస్.జగన్మోహన్ రెడ్డి గారు పాదయాత్ర చేసిన సమయంలో మారుమూల మరియు గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలకు సరైన వైద్య సేవలు అందకపోవడం వల్ల అనేకమంది ప్రాణాలు కోల్పోవడం ఆయన స్వయంగా చూశారు. చంద్రబాబు నాయుడు గారి పరిపాలన కారణంగా రాష్ట్రం ఆర్థికంగా నష్టపోయినప్పటికీ ఆనాడు ప్రజలకు ఇచ్చిన మాట ప్రకారం నవరత్నాల్లో భాగంగా నాడు–నేడు కార్యక్రమాన్ని ప్రారంభించి రాష్ట్ర వ్యాప్తంగా దాదాపు రూ.16255కోట్లతో వైఎస్సార్ విలేజ్ క్లినిక్‌ల నుంచి బోధనా ఆసుపత్రుల వరకూ ప్రతి ఆసుపత్రిని అభివృద్ధి చేయడం జరుగుతోంది. గ్రామీణ, మారుమూల ప్రాంతాల్లో నివసించే పేద ప్రజలందరికీ మెరుగైన వైద్యం అందుబాటులో ఉండాలనే మంచి ఉద్దేశంతో 10,011 వైఎస్సార్ విలేజ్ క్లినిక్‌లను ఏర్పాటు చేయడం కోసం రూ.1692కోట్లు

వెచ్చించింది. గ్రామీణ ప్రాంతాల్లో 146 ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల కోసం కొత్త భవనాలను నిర్మించడం, 978 ఆరోగ్య కేంద్రాల పాత భవనాలను ఆధునీకరించడం కోసం రూ.670కోట్లను వెచ్చిస్తున్నాం. పట్టణ ప్రాంతాల్లో 535 ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను రూ.402కోట్లతో నిర్మించడం జరుగుతోంది. చంద్రబాబు నాయుడు గారి హయాంలో శిథిలావస్థకు చేరుకున్న కమ్యూనిటీ ఆరోగ్య కేంద్రాలు, ఏరియా ఆసుపత్రుల కోసం నాడు–నేడు కార్యక్రమంలో భాగంగా రూ.1223కోట్లు కేటాయించి వాటిని అభివృద్ధి చేస్తున్నాం.

అధ్యక్షా, ప్రతి పార్లమెంటు నియోజకవర్గంలో ఒక మెడికల్ కళాశాల, దానికి అనుబంధంగా ఒక నర్సింగ్ కళాశాల కూడా ఉండాలనే ఆలోచనతో అదనంగా రూ.3820కోట్లతో 16 నూతన మెడికల్ కళాశాలలను ఏర్పాటు చేస్తున్నాం. వాటి కోసం టెండర్ల ప్రక్రియ కూడా పూర్తి అయింది.

అధ్యక్షా, ఏజెన్సీ ప్రాంతంలో కూడా మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రులను నిర్మించాలనే ఆలోచన గౌరవ ముఖ్యమంత్రి గారికే వచ్చింది. ఆ కార్యక్రమంలో భాగంగా సీతంపేట, పార్వతీపురం, రంపచోడవరం, బుట్టాయి గూడెం, డోర్నాల ప్రాంతాల్లో ఒక్కొక్క ఆసుపత్రికి సుమారు రూ.50కోట్లు వెచ్చిస్తున్నాం. ముఖ్యమంత్రి గారి అమృత హస్తాల మీదుగా ఆ ఆసుపత్రులకు కూడా శంకుస్థాపన కార్యక్రమాలు పూర్తి చేశాం. వాటి కోసం టెండర్ల ప్రక్రియను పూర్తి చేసుకుని నిర్మాణాలను కూడా త్వరలోనే ప్రారంభించబోతున్నాము. ఎందుకంటే, గిరిజనులు ఏ చిన్న జబ్బు వచ్చినా, ఎటువంటి ప్రమాదకరమైన జబ్బు వచ్చినా వారు నివసించే కొండ ప్రాంతం నుంచి క్రిందకు రావడానికి చాలా సమయం పడుతుంది.

**మ.2.00**

ఆ సేవలను గిరిజనులందరికీ అందజేయాలనే లక్ష్యంతో అక్కడున్న ఏజెన్సీ ప్రాంతంలోనే ఐదు ఐటిడిఏల్లో ఐదు మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రుల నిర్మాణానికి ఏర్పాట్లు జరుగుతున్నాయి. అదే విధంగా రూ.272కోట్లతో కడపలో క్యాన్సర్ సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి నిర్మాణానికి టెండర్ల దశ దాటి నిర్మాణం కూడా జరుగుతున్న విషయం మనందరికీ తెలుసు.

నాడు–నేడు కార్యక్రమంలో భాగంగా రూ.16,000కోట్లతో అక్కడ ఆసుపత్రులు కట్టి మన బాధ్యత పూర్తయింది, వైద్య రంగాన్ని మనం పూర్తిగా అభివృద్ధి చేశాము అని గౌరవ ముఖ్యమంత్రిగారు అనుకోలేదు. ఎంత ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ఉన్నా, కొత్త ఇన్‌స్టిట్యూషన్లు రాకముందే, ఇప్పటికే డాక్టర్లు, స్టాఫ్, టెక్నిషియన్ల కొరతను ఏవిధంగా ఎదుర్కొంటున్నామో మనందరికీ తెలుసు. ఒక పక్క రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న అన్ని పిహెచ్‌సీలను, సబ్ సెంటర్లను, ఏరియా హాస్పిటల్స్, మెడికల్ కాలేజీలకు సంబంధించి నిర్మాణాలు, స్ట్రెంథెనింగ్ పనులన్నీ జరుగుతూ ఉంటే, మరొకపక్క గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న పిహెచ్‌సీల దగ్గరనుంచి టీచింగ్ హాస్పిటల్స్ వరకు ప్రతి హాస్పిటల్‌లో ఉన్న ఖాళీలన్నింటినీ డాక్టర్స్, పారా మెడికల్ సిబ్బంది, ఎవ్వరైనా కావచ్చు, అక్కడ ఒక్క పోస్టు కూడా ఖాళీగా ఉండకూడదని స్పష్టంగా మా అందరికీ

గౌరవ ముఖ్యమంత్రిగారు మార్గనిర్దేశం చేశారు. అన్ని స్థాయిల్లో ఉన్న హాస్పిటల్స్‌లో డాక్టర్లు, పారా మెడికల్ సిబ్బందిని వెంటనే నియమించండని ఆదేశించాము. 2019-20 జూన్ వరకు 26,917పోస్టులను ఒక్క వైద్య ఆరోగ్య శాఖలోనే రిక్రూట్ చేశామని చెప్పడానికి మేము చాలా గర్వపడుతున్నాము. స్వాతంత్ర్యం వచ్చిన తరవాత ఏ ప్రభుత్వమూ ఈ స్థాయిలో రిక్రూట్‌మెంట్ చేయలేదని ప్రజలందరి దృష్టికి తీసుకొస్తున్నాను.

ఆ కార్యక్రమంలో భాగంగానే ఖాళీ పోస్టులను రిక్రూట్‌మెంట్ చేసి ఊరుకోలేదు. ఎక్కడైతే సరిపడా డాక్టర్లు, టెక్నీషియన్లు, స్టాఫ్ లేక ప్రజలు సరైన సేవలు పొందలేకపోతున్నారో అక్కడ ఉన్న ఖాళీలను మరొక్కసారి వెరిఫై చేసి లిస్ట్ ఇమ్మని గౌరవ ముఖ్యమంత్రి మాకు చెబితే, మళ్లీ 14,788 డాక్టర్ల పారా మెడికల్ పోస్టులకు కొద్ది రోజుల ముందనోటిఫికేషన్ ఇచ్చాం. ఈ నోటిఫికేషన్‌తో రాష్ట్రంలో ఉనన హాస్పటల్స్‌లో ఎక్కడా డాక్టర్లు, స్టాఫ్ కొరత లేకుండా, అదే విధంగా మనం కొత్తగా కట్టబోయే హాస్పిటల్స్‌కు సంబంధించి కూడా డాక్టర్లు, సిబ్బంది నియామకాలకు ఒకేసారి చర్యలు తీసుకొంటున్నాం. జనవరి నెలాఖరు లోపు మొత్తం రిక్రూట్‌మెంట్ అంతా పూర్తిచేయాలని ముఖ్యమంత్రిగారు స్పష్టంగా మమ్మల్ని ఆదేశించారు. దానికి అనుగుణంగా అధికారులందరూ తగిన చర్యలు చేపట్టి జనవరి 31నాటికి రాష్ట్రం మొత్తంలో ఉన్న ఏ హాస్పిటల్‌లో పిహెచ్‌సీ స్థాయి నుంచి టీచింగ్ హాస్పిటల్ వరకూ డాక్టర్లు, స్టాఫ్, టెక్నీషియన్లకు సంబంధించి ఎక్కడా ఇబ్బంది లేకుండా గౌరవ ముఖ్యమంత్రిగారు ఇచ్చిన బాధ్యతను సకాలంలో పూర్తిచేయడానికి సిద్ధమయ్యారు.

అధ్యక్షా, ప్రభుత్వ రంగంలో ఉన్న అన్ని ఆసుపత్రులను బలోపేతం చేయడం, వాటిలో ఎక్కడా డాక్టర్లు, స్టాఫ్ కొరత లేకుండా పూర్తిగా అన్నీ ఫుల్‌ఫిల్ చేయడంతోపాటు, గౌరవ ముఖ్యమంత్రిగారి ఆలోచనతో, ఆయన మదిలోంచి వచ్చిన మరొక కార్యక్రమం "హెల్త్ హబ్స్". ఇవన్నీ గతంలో కొవిడ్ సమయంలో చూశాము. కొవిడ్ బారిన పడ్డప్పుడు చాలామంది ఇక్కడ నుండి హైదరాబాదు వెళ్లి అక్కడ చికిత్స పొందడం, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం విడిపోయిన తరవాత చాలా కార్పొరేట్ ఆసుపత్రులు హైదరాబాదుకే పరిమితం కావడం మనం చూశాము. మన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో వైద్యం పరంగా ఉన్న కార్పొరేట్ హాస్పిటల్స్ చాలా తక్కువగా ఉన్నాయి. అదే విధంగా, కార్డియాక్ట్ సర్జరీ, ట్రాన్స్‌ప్లాంటేషన్ సర్జరీ ఇటువంటి సర్జరీలకు చాలామంది హైదరాబాదుకు వెళ్లి కార్పొరేట్ హాస్పిటల్స్‌లో వైద్యం తీసుకుంటున్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఉన్న ప్రజలందరికీ ప్రభుత్వ ఆసుపత్రుల్లో వైద్య సేవలు అందజేయడం మాత్రమే కాకుండా, కార్పొరేట్‌కు సంబంధించిన ప్రైవేటు హాస్పిటల్స్‌కు కూడా మన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో వారికి ప్రాతినిథ్యం ఇవ్వాలి. అంతే కాదు, ఆ కార్పొరేట్ హాస్పిటల్స్‌లో ఆరోగ్యశ్రీ కింద 50శాతం పడకలు కేటాయించాలని ఒక నిబంధన పెట్టి, అంటే, హైదరాబాదు వెళ్లి అక్కడ కార్పొరేట్ వైద్యం చేయించుకునేది ఎగువ మధ్య తరగతి ప్రజలు, ధనవంతులు వెళ్తూ ఉంటారు. కానీ అదే కార్పొరేట్ స్థాయి వైద్యం మన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి తీసుకువచ్చి కార్పొరేట్ హాస్పిటల్స్‌లో పేదవాడికి కూడా ఆరోగ్యశ్రీ సేవలు అందేలా చూస్తున్నాము.

అధ్యక్షా, ఇప్పుడు ఉన్న పరిస్థితుల్లో ఏ కార్పొరేట్ వైద్యం కోసం హైదరాబాదుకు వెళ్తున్నారో, ఆ వైద్యం అంతా కూడా ఇక్కడే అందేలా ఒక బృహత్తరమైన కార్యక్రమాన్ని చేపట్టింది. ఆ కార్యక్రమంలో భాగంగా ఇప్పటికే ప్రతి జిల్లా హెడ్‌క్వార్టర్స్‌లో స్థల సేకరణ కూడా చేశాం. విజయవాడ, తిరుపతి, రాజమండ్రి కార్పొరేషన్ల పరిధిలోని 16 ప్రాంతాల్లో ఇప్పటికే గౌరవ ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డిగారి ఆదేశాలతో స్థల సేకరణ కూడా చేపట్టాము. ఇప్పటికే ప్రీ-బిడ్డింగ్ కూడా పూర్తయింది. దానికి సంబంధించి దేశ వ్యాప్తంగా ఉన్న అనేక కార్పొరేట్ సంస్థలను, హాస్పిటల్స్‌ను పిలిచి వారందరికీ మన గౌరవ ముఖ్యమంత్రిగారి ఉద్దేశం,వారి ఆలోచన ఏమిటో అధికారుల స్థాయిలో జరిగిన సమావేశంలో వారికి చెప్పారు. ఆ సమావేశంలో ఎఐజి, అపోలో, కిమ్స్, సన్‌షైన్, రెయిన్‌బో, నారాయణ హృదయాలయ, మణిపాల్ వంటి ప్రముఖ సంస్థలు పాల్గొన్నాయి. ఐదు ఎకరాల స్థలం వారికి ఉచితంగా ఇవ్వడంతోపాటు, ఆరోగ్యశ్రీకి కనీసం 50శాతం పడకలు కేటాయించాలని, రూ.100కోట్లు కచ్చితంగా పెట్టుబడి పెట్టాలని అక్కడ కొన్ని షరతులు మనం పెట్టాము. ఎందుకంటే పట్టణ, నగర ప్రాంతాల్లో మనం ఇచ్చే స్థలం చాలా విలువైనది. కార్పొరేట్ హాస్పిటల్స్‌కు రూ.100కోట్లు పెట్టుబడి పెట్టడమనేది పెద్ద కష్టమైన పనేమీ కాదు. రూ.100కోట్లు పెట్టుబడి పెట్టగల సామర్థ్యం ఉన్న ఈ కార్పొరేట్ సంస్థలే కాదు, పెట్టుబడి పెట్టగల ఏ సంస్థ అయినా కూడా ఒక పవిత్రమైన లక్ష్యంతో ముందుకు వచ్చి ఒక కార్పొరేట్ హాస్పిటల్‌ను పెట్టి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రజలందరికీ ఇక్కడ అందుబాటులో లేని సేవలను అందించవచ్చు, మరింత మెరుగైన వైద్యం అందజేయడానికి ప్రయత్నించవచ్చు. కార్పొరేట్ వైద్యాన్ని ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఉన్న పేద ప్రజలకు అందజేయాలన్న ఒక ఆలోచన నుంచి గౌరవ ముఖ్యమంత్రిగారికి వచ్చిన ఆలోచనే ఈ హెల్త్ హబ్స్. వీటి కోసం చాలా వేగవంతంగా స్థల సేకరణ పూర్తిచేయడం, ప్రీ-బిడ్డింగ్‌కు వెళ్లడం, ఈ స్థలాలకు సంబంధించి వాటికి కాలవసిన పరిపాలన కార్యక్రమాలన్నీ త్వరితగతిన పూర్తి చేస్తున్నాం.

అధ్యక్షా, ఇన్ని సమర్థవంతమైన కార్యక్రమాలు, అధికారంలోకి వచ్చిన రెండు సంవత్సరాల్లోనే ఒక్క వైద్య రంగంలో ఇన్ని వేల కోట్ల రూపాయలు పెట్టుబడి పెట్టి ఇంత అభివృద్ధి సాధించిన ముఖ్యమంత్రి బహుశా దేశ చరిత్రలోనే ఎవరూ లేరు.

(అధికార పార్టీ సభ్యులు బల్లలు చరిచారు)

ఆయన సమర్థవంతమైన నాయకత్వం గురించి మనం ప్రస్తావిస్తే, ఇటీవలి కాలంలో కొవిడ్ మేనేజ్‌మెంట్‌కు సంబంధించి ఎంతో సమర్థవంతంగా, ఇతర రాష్ట్రాలకు ఎంతో ఆదర్శవంతంగా, ఇతర రాష్ట్రాల ముఖ్యమంత్రులు, ప్రధానమంత్రి సైతం ప్రశంసించారు. కొవిడ్ మేనేజ్‌మెంట్‌లో సాక్షాత్తూ ముఖ్యమంత్రిగారు, మమ్మల్ని, అధికారులను భాగస్వాములు చేస్తూ, మాకు మార్గనిర్దేశం చేస్తూ ప్రతి రోజూ సమీక్షలు చేస్తూ, దిశానిర్దేశం చేస్తూ ఎంతో సమర్థవంతంగా కొవిడ్‌ను నియంత్రించగలిగారు.

కోవిడ్ మేనేజ్‌మెంట్‌లో భారతదేశానికే ఆదర్శంగా నిలిచిన వ్యక్తి గౌరవ ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డిగారని మనందరికీ తెలుసు.

**మ.2.10**

ఆ విధంగా అంత సమర్థవంతంగా నియంత్రించగలిగాం. కరోనా సమయంలో రోజుకు దాదాపు ఇరవై ఐదు వేలకు పైగా కేసులను ఎదుర్కోవడం మనం చూశాం. ఈ రోజు మన రాష్ట్రంలో రెండు వందల లోపలే కేసులు నమోదు అవుతున్నాయి. ఎంతో సమర్థవంతంగా, ఎక్కడా కూడా ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా, ప్రాణ నష్టం ఎక్కువగా వాటిల్లకుండా, కొవిడ్ వచ్చిన పేషంట్‌కు ఫలాన హాస్పిటల్‌లో బెడ్ లేదు, ఫలాన హాస్పిటల్‌లో సరైన చికిత్స అందలేదన్న మాట లేకుండా 104 కాల్ సెంటర్‌ను పెట్టడం ద్వారా, ప్రతి చిన్న విషయాన్ని స్వయంగా గౌరవ ముఖ్యమంత్రి గారు పర్యవేక్షించి మాకు ఆదేశాలు ఇచ్చిన తరమిలా ఎంతో సమర్థవంతంగా నిర్వహించగలిగాం. ఈ విధంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కొవిడ్ నుంచి ప్రజలందరికీ రక్షణ కల్పించగలిగాం. గత శాసనసభ సమావేశాల్లో కూడా కొవిడ్‌కు సంబంధించి ప్రభుత్వం తీసుకున్న చర్యలన్నింటినీ చాలా వివరంగా చెప్పాం.

కొవిడ్‌కు సబంధించి ఇటీవలి కాలంలో కొన్ని వార్తలు మనం వింటున్నాం. థర్డ్ వేవ్ వచ్చే అవకాశం ఉంది. డబ్ల్యూహెచ్ఓ, ఐసీఎంఆర్ లాంటి సంస్థల నుంచి ఎక్కడా కూడా మనకు థర్డ్ వేవ్ ఉంటుందన్న సమాచారం గానీ, హెచ్చరికలు గానీ ఎక్కడా రాలేదు. అయినా గౌరవ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి గారు ఎంతో ముందు చూపుతో థర్డ్ వేవ్ వస్తుందని కేంద్ర ప్రభుత్వం నుంచి గానీ, అంతర్జాతీయ సంస్థల నుంచి గానీ ముందస్తు జాగ్రత్తలు, హెచ్చరికలు లేక పోయినా కూడా మనం పూర్తిస్థాయిలో థర్డ్ వేవ్‌ను ఎదుర్కొనేందుకు సంసిద్ధులై ఉండాలని మమ్మల్ని, అధికారగణాన్ని అప్రమత్తం చేశారు.

ఇటీవలి కాలంలో అనేక సందర్భాలలో థర్డ్ వేవ్‌కు సంబంధించి ప్రిపరేషన్ విషయంలో సమీక్షలు భారతదేశంలో ఎక్కడ ఏమి జరుగుతుందో ఎప్పటికప్పుడు గమనిస్తూ ముఖ్యమంత్రి గారు ఆదేశాలు ఇస్తున్నారు.

గతంలో రుయా ఆసుపత్రిలో ఒక దురదృష్టకర సంఘటన జరిగిన విషయం అందరికీ తెలిసిందే. మన తప్పు లేకున్నా దురదృష్టకర సంఘటన మన రాష్ట్రంలో జరిగి పది మంది మరణించడం, దానికి ముఖ్యమంత్రి గారితో సహా మనందరం ఎంత బాధపడ్డామో అందరికీ తెలుసు. థర్డ్ వేవ్‌ను ఎదుర్కోవలసి వస్తే అలాంటి సంఘటన పునరావృతం కాకూడదనే ఆలోచనతో రాష్ట్ర వ్యాప్తంగా యాభై కన్నా ఎక్కువ పడకలున్న అన్ని ప్రభుత్వ హాస్పిటల్స్‌లో *Pressure Swing Absorption* (*PSA*) Oxygen Plants ఏర్పాటు చేయాలన్న ఆలోచన ముఖ్యమంత్రి గారు చేశారు.

ఆక్సిజన్‌ను తీసుకొచ్చే వాహనం రావడం ఆలస్యం కావడం వల్ల ఆ దుర్ఘటన జరిగిన విషయం అందరికీ తెలుసు. అటువంటి సంఘటన రాష్ట్రంలో పునరావృతం కాకూడదన్న ఆలోచనతో ఇప్పటికే రాష్ట్ర వ్యాప్తంగా 146 PSA oxygen plants ను ఏర్పాటు చేయడానికి అన్ని ఏర్పాట్లను చేసింది. 146 PSA oxygen plants లో 61 ఆక్సిజన్ ప్లాంట్లు ఇప్పటికే సిద్ధం చేయబడ్డాయి. మిగిలిన PSA oxygen plants కూడా డిసెంబర్ నెలాఖరు లోపు సిద్ధం కాబోతున్నాయి. కేవలం ప్రభుత్వ రంగంలోనే కాదు వంద పడకలు పైన ఉండి ఆక్సిజన్‌ను ఉత్పత్తి చేసుకునే సామర్థ్యం కలిగిన ప్రతి ప్రైవేట్ హాస్పిటల్‌లో కూడా PSA oxygen plants ఉండే విధంగా ప్రభుత్వం ఒక జీవో జారీ చేసింది.

భవిష్యత్‌లో థర్డ్ వేవ్‌ను ఎదుర్కోవలసి వస్తే PSA oxygen plants ఏర్పాటు చేయడమే కాదు, గతంలో ట్రాన్స్‌పోర్టేషన్‌కు వాహనాలు లేక ఎంత ఇబ్బంది పడ్డామో మనమందరం చూశాం. భవిష్యత్‌లో అటువంటి పరిస్థితులు మరలా ఎదురుకాకుండా 25 Cryogenic Tankers, 27,311 Detached Cylinders and 23,457 Oxygen Concentrators ను కొన్నాం. థర్డ్ వేవ్‌కు సంబంధించి కేంద్ర ప్రభుత్వం నుంచి ఎటువంటి హెచ్చరికలు, సంకేతాలు లేకపోయినా ముందస్తు జాగ్రత్తగా ముఖ్యమంత్రి గారి ఆదేశాలతో అందరం సంసిద్ధులం అవుతున్నాం.

గతంలో ఆక్సిజన్ బెడ్స్ లేక కొన్ని మరణాలు సంభవించినట్లుగా వార్తా పత్రికల్లో చూశాం. అంతకు ముందు 18,268 ఆక్సిజన్ బెడ్స్ ఏర్పాటు చేసుకున్నాం. కొవిడ్ కంట్రోల్ అయింది. ఆక్సిజన్ బెడ్స్, ఇతరత్రా జాగ్రత్తలు తీసుకోనక్కర లేదన్న ఆలోచనలు చేయకుండా గౌరవ ముఖ్యమంత్రి గారు ఆక్సిజన్ బెడ్స్ సంఖ్యను మరింతగా పెంచాలన్న ఆదేశాలనుగుణంగా 6,151 ఆక్సిజన్ బెడ్స్‌ను ఏర్పాటు చేస్తున్నాం. ఈ విధంగా కొవిడ్‌కు సంబంధించి ముందుకు వెళ్తున్నాం.

వ్యాక్సినేషన్‌కు సంబంధించి భారతదేశంలో వ్యాక్సినేషన్ కార్యక్రమం జరిగితే హాస్పిటల్స్‌లో జరగడం ఆనవాయితి. జగన్మోహన్ రెడ్డి గారు అధికారంలోకి వచ్చిన వెంటనే గ్రామ సచివాలయాల వ్యవస్థను ఏర్పాటు చేయడం ద్వారా  పరిపాలనా వ్యవస్థను ప్రజల ఇళ్ళ దగ్గరికే తీసుకువెళ్లడం అనేది పరిపాలనలో వచ్చిన గొప్ప మార్పు. అనేక సందర్భాల్లో విపత్తులు వచ్చినపుడు గ్రామ సచివాలయ వ్యవస్థ ప్రజలకు ఏ విధంగా సేవలు అందించిందో చూశాం. ఆ గ్రామ సచివాలయ వ్యవస్థ ద్వారా వాలంటీర్లు ఎంతో సేవ చేస్తూ ఉన్నారు. గ్రామ సచివాలయ వ్యవస్థ ద్వారా గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో ఉన్న ప్రజలకు సేవలు ఏ విధంగా, ఎంత పారదర్శకంగా అందుతున్నాయో మనం చూస్తున్నాం. దానికి ప్రతిపక్షంలో ఉన్న చంద్రబాబు నాయుడు గారు ఎంత బాధ్యతారాహిత్యంగా మాట్లాడుతున్నారు. వారి పరిపాలనలో ఎవరికైనా ఒక రేషన్ కార్డు, పింఛను కావాలంటే ప్రతి పనికి జన్మభూమి కమిటీ, లంచాలు ఉండేవి. ముసలి వారికి ఇచ్చే పింఛను అని లేదు, పేద వారికి ఇచ్చే రేషన్ కార్డు అని లేదు, ప్రతి పనికి వంద నుంచి లక్ష రూపాయల వరకు లంచం తీసుకున్నా  ఏ పనీ జరిగేది కాదు. అటువంటి పరిస్థితులను తన సుదీర్ఘ పాదయాత్రలో చూసిన జగన్మోహన్ రెడ్డి గారు, తెలుగుదేశం పార్టీ నాయకుల చేతుల్లో  ప్రజలు ఏ

విధంగా బలి అవుతున్నారో తెలుసుకున్నారు. పేద ప్రజల మొర విన్నారు. అత్యంత పారదర్శకంగా గ్రామ వ్యవస్థలో సిబ్బందిని ఏర్పాటు చేశారు. రేషన్ కార్డుకు దరఖాస్తు పెట్టుకున్న తరవాత వాటి పరిష్కారానికి నిర్దిష్టమైన సమయం, పింఛన్ నిర్దిష్టమైన సమయం ఇచ్చారు. నవరత్నాలు కార్యక్రమంలో భాగంగా ప్రతి పథకం యొక్క ప్రతిఫలం ఏ అర్హుడికైనా ఏదైనా కారణంగా అందకపోతే దరఖాస్తు చేసిన తరవాత నిర్దిష్ట సమయంలో పథకం చేరువ అయ్యేలా ఒక బృహత్తరమైన వ్యవస్థకు రూపకల్పన చేశారు. దానికి తోడు ఎంతో అద్భుతమైన వాలంటీర్ల వ్యవస్థను తీసుకొచ్చారు.

ఈనాడు కొవిడ్ నియంత్రణలో వాలంటీర్ల పాత్ర చాలా ముఖ్యమైనది. ఎంతో జాగరుకతతో వారి ప్రాణాలు సైతం లెక్క చేయకుండా ఆ పాత్రను వాలంటీర్లు ఏ విధంగా పోషించారో మనమంతా చూశాం.

(సభ్యులు బల్లలు చరిచారు)

రాష్ట్ర వ్యాప్తంగా ఆయా ప్రాంతాల్లో కొవిడ్‌ను ఎదుర్కొని ఊరూ, వీధి లేదు. ప్రతి వీధిలో, ప్రతి ఇంటిలోంచి ప్రజలు బయటకు వెళ్లి వారి పనులు వారు చేసుకోడానికి భయపడే సమయంలో వాలంటీర్లు ప్రతి ఇంటికీ వెళ్లి సహాయం అందించారు. ముఖ్యమంత్రి గారి ఆధ్వర్యంలో, వారి ఆదేశాల మేరకు ఎన్నో ఫీవర్ సర్వేలు చేశాం.

**మ.2.20**

కొవిడ్‌ను మనం ఎదుర్కొన్నప్పటి నుంచి ఇప్పటి వరకు ఫీవర్ సర్వేలు జరుగుతూనే ఉన్నాయి. ప్రతి ఇంటికీ వాలంటీర్ వెళ్లి, ఇంట్లో కూర్చొని ఎవరికైనా కొవిడ్ లక్షణాలు, జ్వరం లక్షణాలు ఉన్నాయా? ఉంటే వారికి ప్రభుత్వం నుంచి వైద్య సదుపాయాలు ఏవిధంగా చేరువగా తీసుకువెళ్లాలనే ఆలోచన చేసేవారు. అక్కడున్న బాధితులకు అండగా నిలుస్తూ, వారందరికీ వైద్య సహాయం అందేలా చేయడంలోను, కొవిడ్‌ను నియంత్రించడంలోను వాలంటీర్లు ఎంతో కీలక పాత్ర పోషించారని మనందరికీ తెలుసు. ప్రజలందరికీ ఇన్ని సేవలు చేసిన వాలంటీర్ వ్యవస్థ, గ్రామ సచివాలయ వ్యవస్థ గురించి తెలుగుదేశం నాయకులు, చంద్రబాబునాయుడు గారు ఏ విధంగా చులకనగా మాట్లాడారో మనందరం కూడా చూశాం. మీ బాధ్యతలు మీరు నిర్వర్తించండి, మీకు నేను అండగా ఉంటానని ముఖ్యమంత్రిగారు వారికి భరోసా ఇచ్చారు. కొవిడ్ మన రాష్ట్రాన్ని అతలాకుతలం చేసిన సమయంలో, వారి సేవ అందించి, కొవిడ్‌ను కంట్రోల్ చేయడంలో, వారు కీలకమైన బాధ్యతలను ఎలా నిర్వర్తించారనేది మనందరం కూడా చూశాం.

వ్యాక్సినేషన్‌కి సంబంధించి కూడా వాలంటీర్లు, గ్రామ సచివాలయ వ్యవస్థ ఇంత కీలకంగా వ్యవహరించ బట్టి ఈరోజు 5కోట్ల 73లక్షల మంది రాష్ట్ర వ్యాప్తంగా వ్యాక్సినేషన్ చేసుకున్నారు. అందులో మొదటి డోసు పొందిన వారి సంఖ్య 3కోట్ల 39లక్షల మంది ఉంటే, సెకండ్ డోసు పొందిన వారు 2కోట్ల 34 లక్షల మంది ఉన్నారు. ఇంకా వ్యాక్సిన్ పొందాల్సిన వారు 3కోట్ల 90లక్షల మంది ఉన్నారు. ఈ

విధంగా వ్యాక్సినేషన్ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించాము. వ్యాక్సినేషన్‌ని ఇంత పకడ్బందీగా విజయవంతంగా ప్రజలందరికీ అందించడంలో గౌరవ ముఖ్యమంత్రిగారు ఎంత సమర్థవంతంగా యంత్రాంగాన్ని నడిపించారో మనందరికీ అర్థం అవుతోంది.

కొవిడ్‌ను నియంత్రించడం మాత్రమే కాదు, భవిష్యత్తులో కొవిడ్ అనే మహమ్మారిని రాష్ట్రం నుంచి తరిమి వేయాలంటే వ్యాక్సినేషన్ ఒక్కటే మార్గమన్న ఏకైక లక్ష్యంతో విస్తృత ప్రచారం కల్పించారు. వ్యాక్సినేషన్‌కి లోటు లేకుండా వ్యాక్సినేషన్ లేదనే మాట ఎక్కడా రాకుండా మేనేజ్ చేయడం, అధికారులకు తగిన ఆదేశాలు ఇవ్వడం, పటిష్టమైన నిర్ణయాలు తీసుకోవడం వలన వ్యాక్సినేషన్ కార్యక్రమాన్ని విజయవంతంగా పూర్తి చేసుకోగలుగుతున్నాం. ఒక పక్క వ్యాక్సినేషన్ కార్యక్రమాన్ని ప్రజలందరికీ చేరువగా తీసుకెళ్లడానికి కింద స్థాయిలో ఉన్న గ్రామ సచివాలయాల నుంచి టీచింగ్ హాస్పిటల్స్ వరకు మనం ఏర్పాట్లు చేసుకుంటున్నాం. ఇప్పటివరకు ప్రజలెవ్వరు వ్యాక్సిన్ అందుబాటులో లేదని అనకుండా  సుమారుగా 63లక్షల మందికి సరిపోయే వ్యాక్సిన్లు సిద్ధంగా ఉంచామని తెలియజేస్తున్నాను.  ప్రతి గామ సచివాలయం నుంచి టీచింగ్ హాస్పిటల్స్ వరకు, ప్రజలందరికీ ఎప్పుడు వ్యాక్సిన్ అవసరమైతే అప్పుడు వ్యాక్సిన్ అందజేసేందుకు సిద్ధంగా ఉన్నాం.

(ప్యానల్ చైర్మన్ శ్రీ పీడిక రాజన్న దొర అధ్యక్ష స్థానంలో ఉన్నారు)

ఇవన్నీ ఒక ఎత్తైతే, జగన్మోహన్‌రెడ్డిగారి మదిలో ఒక బృహత్తరమైన కార్యక్రమం రూపుదిద్దుకుంది.  పట్టణ ప్రాంతాల్లో మనందరికి ఏవిధంగా అయితే ఒక ఫ్యామిలీ డాక్టర్ గానీ ఫ్యామిలీ ఫిజీషియన్ గానీ ఉంటారో అదే విధంగా గ్రామీణ, మారుమూల ప్రాంతాల్లో ఉన్న వారందరికీ కూడా ఒక ఫ్యామిలీ డాక్టర్ ఉండాలని ఇటీవలి కాలంలో జరిగిన సమీక్షల్లో గౌరవ ముఖ్యమంత్రిగారు చెప్పిన మాట. “ఒక ఫ్యామిలీ డాక్టర్ ప్రతి పేద కుటుంబానికి ఉండటం వల్ల 104 వాహనం ఆ ప్రాంతానికి వెళ్లినప్పుడు, అక్కడున్న డాక్టర్ వైద్య సహాయం అందజేస్తే, ఆ పేషెంట్‌కి డాక్టర్‌కు మధ్య రిలేషన్ ఏర్పడుతుంది. వ్యాధి నిన్న ఎలా ఉంది, ఇవాళ ఎలా ఉంది అనే అవగాహన ఆ డాక్టర్‌కు ఉంటుంది. వారు అవగాహన చేసుకున్న తరవాతనే పేషెంట్‌కి చికిత్స చేయడం కూడా జరుగుతుంది. ఈ విధంగా పేషెంటుకు, డాక్టర్‌కు మంచి రిలేషన్ ఉండటం వలన ఒక పేషెంట్‌కు సంబంధించి పూర్తి స్థాయి అవగాహన డాక్టర్‌కి ఉంటుందని చెప్పారు. ఎందుకంటే ఆ గ్రామానికి షెడ్యూల్ ప్రకారం డాక్టర్ వెళ్లి ట్రీట్‌మెంట్ చేసి, మళ్లీ 15రోజుల తరవాత వెళ్లి, అదే పేషెంట్‌కి చికిత్స చేస్తే ఆ పేషెంట్ పైన డాక్టర్‌కి ఒక అవగాహన ఉంటుంది. ఈవిధంగా ఒక ఫ్యామిలీ డాక్టర్ కాన్సెప్ట్” తీసుకొచ్చారు.  ముందురోజే మేము ఒక క్యాలెండర్ కూడా పెడతాం. ఏ మండలంలో, ఏ గ్రామానికి 104 వెహికల్ ఎప్పుడు వెళుతుందో, ముందురోజే ఆ గ్రామ సచివాలయంలో గానీ, అక్కడున్న విలేజ్ క్లినిక్‌లో గానీ, పిహెచ్‌సీలో గానీ సమాచారం అందించడం జరుగుతుంది.  అక్కడ ఎవరైతే వ్యాధిగ్రస్తులు ఉన్నారో, మిగిలిన పరిసర ప్రాంతాల్లో ఉన్న ప్రజలందరికీ కూడా అక్కడున్న ఆశా వర్కర్, ఏఎన్ఎమ్ “ప్రతి ఇంటికి వెళ్లి రేపు డాక్టర్ గారు వస్తారని” చెబుతారు.

ఎందుకు ఈ విషయం చెప్పాలంటే ఆ డాక్టర్ వచ్చే ముందు రోజు చెప్పకపోతే వారు కూలీ, నాలీ చేసుకునే పేద ప్రజలు, మధ్య తరగతి ప్రజలు, డాక్టర్ గారు వచ్చినప్పుడు ముందస్తుగా తెలియకపోతే వారు పనికి వెళితే అందాల్సిన చికిత్స సరైన సమయంలో అందక వారి ఆరోగ్యం మరింత క్షీణించే అవకాశం ఉంటుంది. ముఖ్యమంత్రిగారి ఆదేశాల మేరకు వాహనం వెళ్లినప్పుడు ముందే ఆయా ప్రాంతాల్లో డిస్‌ప్లే చేసినా కూడా "ముందు రోజు ప్రతి ఇంటికి వెళ్లి రేపు డాక్టరు గారు వస్తారు, మీరు అందుబాటులో ఉండండని చెప్పాల్సిన బాధ్యత ఏఎన్ఎమ్‌ది, ఆశా వర్కర్‌ది ఆ స్థాయిలో కూడా బాధ్యతలు అప్పజెప్పడం జరిగింది".

ఆ కార్యక్రమంలో భాగంగానే 104 వెహికల్ ఒక మండలానికి లేదా ఒక గ్రామానికి ఒకటి రెండు సార్లు వెళ్లేది. అంతకుముందు 104 వాహనాలు 656 ఉంటే అదనంగా రూ.107కోట్లతో 432 వాహనాలను కొనుగోలు చేశాం. మొత్తం 1088 వాహనాలను కొనుగోలు చేసి ప్రతి పిహెచ్‌సీకి ఒక 104 వాహనం అంటే మండలానికి రెండు పిహెచ్‌సీలు. రెండు పిహెచ్‌సీలకు రెండు 104 వాహనాలు అందుబాటులో ఉన్నాయి. ఇటీవలి కాలంలో గౌరవ ముఖ్యమంత్రిగారి సమక్షంలో జరిగిన సమీక్షలో అధికారులందరికీ డాక్టర్ నెలలో కనీసం రెండుసార్లకు తక్కువ కాకుండా గ్రామాలకు వెళ్లాలని స్పష్టంగా ఆదేశించారు. అధికారులు ఇచ్చిన ప్రజేంటేషన్‌లో ముఖ్యమంత్రిగారు చేసిన సూచనల ఫలితం ఒక గ్రామానికి, ఒక ప్రాంతానికి అయితే రెండు సార్లు కాదు, మూడు సార్లు, నాలుగు సార్లు వెళ్లేటువంటి అవకాశం కూడా కొన్ని గ్రామాలకు ఉంది. ఆ విధంగా ఫ్యామిలీ డాక్టర్ కాన్సెప్ట్‌ను పేద గ్రామీణ ప్రాంత ప్రజలకు అందుబాటులోకి తీసుకొస్తున్నాం. 104 వాహనంలో ఒక డాక్టర్, ఒక డ్రైవర్, ఒక డిఈఓ కూడా అందుబాటులో ఉంటారు. ఆ వాహనంలో పూర్తి స్టాఫ్‌ను, పూర్తి ఎక్విప్‌మెంట్‌ను ఉంచి సుమారుగా 74రకాల మందులు ప్రజలందరికీ ఇస్తారు. తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు పిహెచ్‌సీల్లో, జిల్లా ఆసుపత్రుల్లో కూడా 74 రకాల మందులు ఉండేవి కావు.

**మ.2.30**

ఈ రోజు 104 వాహనాలలో దాదాపు 74 రకాల మందులు అందుబాటులో ఉంటున్నాయి. బ్లడ్ టెస్ట్‌లు, ఇతరత్రా టెస్టులు మొత్తం 18 రకాల టెస్టులను అందుబాటులోకి తీసుకువచ్చాం. ఈ విధంగా గ్రామీణ ప్రాంతాలలో ప్రజల ముంగిటకే వైద్యాన్ని తీసుకువెళ్లిన ఘనత కేవలం మన గౌరవ ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి గారికి మాత్రమే దక్కుతుందని మీ అందరికీ మనవి చేస్తున్నాను. ఈ రోజు రిక్రూట్‌మెంట్‌లో ప్రతి పిహెచ్‌సిలో ఇద్దరు డాక్టర్లు ఉండే విధంగా చర్యలు తీసుకుంటున్నాం. ఫ్యామిలీ డాక్టర్ కాన్సెప్ట్‌లో ఒక డాక్టర్ గ్రామాలు సందర్శించి రోగులకు చికిత్సను అందజేస్తారు. ఆ కార్యక్రమంలో భాగంగా పేషెంట్‌కు, డాక్టర్‌కు ఒక మంచి రిలేషన్ ఏర్పడుతుంది. ప్రతి మండలానికి రెండు పి.హెచ్.సీలకు తక్కువ కాకుండా ఉండాలని గౌరవ ముఖ్యమంత్రి గారు ఆదేశించారు. అదే ఏజెన్సీ ప్రాంతాలలో అయితే ఇంకొక పిహెచ్‌సీ అదనంగా ఉన్నా నష్టం లేదు. ఏజెన్సీ ప్రాంతాలకు ఉన్న ప్రాధాన్యతను బట్టి నిర్ణయం తీసుకోండి. కానీ ప్రతి మండలానికి రెండు పిహెచ్‌సీలు కచ్చితంగా

ఉండాలని చెప్పడం మాత్రమే కాదు. ఆ పిహెచ్‌సీల్లో ఏమేమి లోటుపాట్లు ఉన్నాయి? డాక్టర్లు, స్టాఫ్, ఎక్విప్‌మెంట్ కొరత ఎక్కడ ఉంటే అక్కడ ప్రతి పిహెచ్‌సీలోను ఇద్దరు డాక్టర్లు ఉండే విధంగా చర్యలు తీసుకుంటున్నాం. ఫ్యామిలీ డాక్టర్ కాన్సెప్ట్‌లో ఒక డాక్టర్ పిహెచ్‌సీలో అందుబాటులో ఉంటారు. ఇంకొక డాక్టర్ 104 వాహనంలో వెళ్లి ప్రజలందరకీ వైద్య సేవలు అందించే పనిలో ఉంటారని తెలియజేస్తున్నాను. ఈ కార్యక్రమాన్ని రూపొందించడంలో గౌరవ ముఖ్యమంత్రి గారు ప్రత్యేక శ్రద్ధ తీసుకున్నారు. నగరాలలో, పట్టణాలలో కార్పొరేట్ హాస్పిటల్స్ పెట్టడమో, లేకపోతే ఏదైనా ప్రాంతంలో ఉన్న టీచింగ్ హాస్పిటల్స్‌ను, జిల్లా హాస్పిటల్స్‌ను అభివృద్ధి చెయ్యడం మాత్రమే కాదు గ్రామీణ, ఏజెన్సీ ప్రాంతాలలో ఉన్న పేద ప్రజల ప్రాణాల పట్ల ముఖ్యమంత్రి గారికి ఎంత ప్రేమ, చిత్తశుద్ధి, నిజాయితీ, మానవత్వం ఉందో ఈ కార్యక్రమాన్ని చూస్తే మనందరికీ అర్థం అవుతుంది. ఈ కార్యక్రమాలే కాదు. ఇంకా కంటి వెలుగు కార్యక్రమం, అలాగే రాష్ట్రంలో ఉన్న పేద ప్రజలకు, బడుగు, బలహీన వర్గాల వారికి, మధ్య తరగతి ప్రజలకు సంబంధించిన అనేక కార్యక్రమాలు చేపడుతున్నారు. ధనిక వర్గాల వారు వారి దగ్గర ఉన్న నిధులతో వైద్యం చేయించుకుని ఆరోగ్యంగా ఇంటికి వచ్చే పరిస్థితులు ఉంటాయి. కానీ గతంలో పేద, మధ్య తరగతి ప్రజలకు అటువంటి అవకాశం ఉండేది కాదు. ఇప్పుడు మన గౌరవ ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి గారి ఆధ్వర్యంలో చేపట్టిన కార్యక్రమాలు, సంస్కరణలు, ఆవిష్కరణల వల్ల రాష్ట్రంలో ఏ ఒక్క పేద మనిషి, పేద కుటుంబం డబ్బు లేదనో లేకపోతే తగిన వనరులు లేవనో తగిన అవకాశాలు, సౌకర్యాలు లేవనో ఇబ్బంది పడకూడదు. ఆ పేద కుటుంబం పెద్ద మరణిస్తే వారి కుటుంబం రోడ్డున పడకూడదన్న పవిత్రమైన ఆలోచనతో ముఖ్యమంత్రిగారు చేస్తున్న ఈ కార్యక్రమాలకు ప్రజలందరూ మద్దతుగా నిలవాలని నేను అభ్యర్థిస్తున్నాను. ముఖ్యమంత్రి గారు పవిత్రమైన ఆలోచనతో, లక్ష్యంతో ఇన్ని వేల కోట్ల రూపాయలు ఖర్చుపెట్టి రాష్ట్రంలో పటిష్టంగా వైద్య, ఆరోగ్య రంగాన్ని అభివృద్ధి చేస్తుంటే చంద్రబాబునాయుడు గారు ప్రతి కార్యక్రమాన్ని అవహేళన చేస్తూ, అడ్డు తగులుతున్నారు. కార్యక్రమాలు విజయవంతమైతే ముఖ్యమంత్రిగారికి ఏవిధంగా ప్రజలందరూ మద్దతు పలుకుతారో, ఎంతగా ఆశీర్వదిస్తారో అన్న ఒక కుతంత్రంతో, కుట్రతో, అసూయ, ద్వేషంతో ప్రతి కార్యక్రమాన్ని అడ్డుకుంటున్నారు. ప్రజల ఇళ్ల స్థలాల కార్యక్రమాన్ని అడ్డుకున్నారు. ఇతరత్రా పథకాలను, ప్రతి కార్యక్రమానికి సంబంధించి కోర్టులకు వెళ్లడం, దుష్ప్రచారం చెయ్యడం ద్వారా అడ్డుకుంటున్నారు. అతనికి మానవత్వం లేదు. ప్రజల ప్రాణాల పట్ల, ఆరోగ్యం పట్ల ఎటువంటి జాలి, దయ లేదనడానికి ఇవి నిదర్శనాలు. గత ప్రభుత్వ హయాంలో చివరి ఆరు నెలలు వైద్య, ఆరోగ్య శాఖకు సంబంధించిన బాధ్యతను ఆనాటి ముఖ్యమంత్రిగా ఉన్న చంద్రబాబునాయుడు గారే చూశారు. ఆ ఆరు నెలల కాలంలోనే వైద్య, ఆరోగ్య శాఖ ప్రతిష్ట మరింత దిగజారిపోయి భ్రష్ట పట్టిపోయింది. అవన్నీ మనం ఆలోచన చేస్తే చంద్రబాబునాయుడు గారి మనస్తత్వం ప్రజల ప్రాణాల పట్ల ఆయనకు ఎంత చులకన భావమో మనందరికీ అర్థం అవుతుంది. అటువంటి పరిస్థితి నుంచి ఈనాడు ఒక మానవత్వం కలిగిన మనిషిలా ఆలోచన చేస్తూ వైద్య, ఆరోగ్య రంగాన్ని మరింత బలోపేతం చేస్తూ ప్రజలందరికీ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని ఆరోగ్య ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంగా మార్చాలని తపన పడుతున్న గౌరవ ముఖ్యమంత్రి

జగన్మోహన్‌రెడ్డి గారికి చంద్రబాబునాయుడు గారి దగ్గర నుంచి, తెలుగుదేశం నాయకుల దగ్గర నుంచి అటువంటి శక్తుల నుంచి వచ్చే కుట్రలు తిప్పి కొట్టే విధంగా ప్రజలందరూ అండగా నిలబడాలని, ఆ విధంగా నిలబడిన నాడు ఈ వ్యవస్థలో అభివృద్ధిని తీసుకు రావడానికి, సాధించడానికి మరింతగా ముందుకు వెళ్లేందుకు అవకాశం వస్తుందని ప్రజలందరికీ తెలియజేస్తూ అవకాశం ఇచ్చిన మీకు నా ధన్యవాదాలు తెలియజేసుకుంటూ సెలవు తీసుకుంటున్నాను.

(అధికారపక్ష సభ్యులు బల్లలు చరిచారు)

**శ్రీ చెట్టి ఫల్గుణ (SRI CHETTY PALGUNA) (అరకు వ్యాలీ):** ధన్యవాదాలు అధ్యక్షా, వైద్యంపై చర్చలో పాల్గొనేందుకు అవకాశం కల్పించిన మీకు, సభలో అవకాశం కల్పించిన ప్రియతమ ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి గారికి, అరకు ఆదివాసి ప్రజలకు శిరసు వంచి నమస్కరిస్తున్నాను. గతంలో పరిపాలించిన పాలకులు గిరిజన ప్రాంతాన్ని, గిరిజన వైద్యాన్ని గాలిలో వదిలి గిరిజనుల పట్ల, వైద్యం పట్ల చాలా నిర్లక్ష్యం వహించారు. ఉదాహరణకు గతంలో అరకులో ఆంథ్రాక్స్, మలేరియా, డెంగ్యూ, టైఫాయిడ్, డయేరియా వచ్చాయి. ఈ జబ్బులన్నీ గిరిజన ప్రాంతంలో ఎందుకు వస్తాయంటే గిరిజనులు శుభ్రంగా ఉండరు.

(ఉప సభాపతి అధ్యక్ష స్థానం వహించారు)

గిరిజనులు కుళ్లిన మాంసం తింటారు. శుభ్రంగా ఉండరు అందుకే జబ్బులు వచ్చాయని చెప్పి గత పాలకులు, గత వైద్య శాఖా మంత్రి గారు ఆరోజు చెప్పారు. ఇప్పుడు మన ప్రియతమ ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్మోహన్‌రెడ్డి గారు గిరిజనుల ఆరోగ్యంపై అశ్రద్ధ వద్దు, గిరిజనుల ఆరోగ్యమే ముద్దు అని చెప్పిన భారతదేశంలో ఏకైక ముఖ్యమంత్రి. ఈరోజు గిరిజన వర్గానికి పెద్దపీట వేసి గిరిజనులు పూర్తి ఆరోగ్యంగా ఉండాలి, గిరిజన మరణాలు సంభవించకూడదని చెప్పి పాడేరులో రూ.500కోట్లతో మెడికల్ కళాశాల ఏర్పాటు చేస్తున్నారు. గిరిజన ప్రాంతంలో అన్ని పిహెచ్‌సిలలో 24X7 సిబ్బంది హాస్పిటల్‌లో వర్క్ చేస్తారు. సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్స్ ఏర్పాటు చేస్తున్నారు. గతంలో కొవిడ్ సంభవించిన ప్రాంతంలో ఆక్సిజన్ సరఫరా లేక విశాఖపట్నం కెజిహెచ్‌కు పేషెంట్లను తరలించేవాళ్లం. గిరిజన ప్రాంతంలో హెడ్‌క్వార్టర్స్‌లో పూర్తి స్థాయిలో ఆక్సిజన్ ప్లాంట్స్, ఎమ్ఆర్ఐ, సిటి స్కాన్స్, ఆపరేషన్ థియేటర్స్ ప్రియతమ ముఖ్యమంత్రిగారి దయ వల్ల అందుబాటులోకి వస్తున్నాయి. దీనికి ప్రత్యేకంగా ప్రియతమ ముఖ్యమంత్రి గారికి ధన్యవాదాలు తెలియజేసుకుంటున్నాను. గత పాలకులు మాపై అసహనం చూపించేవారు. గతంలో పిహెచ్‌సిలో సిబ్బంది లేకుండా, హాస్పిటల్స్‌లో నర్సులు లేక చాలా ఇబ్బందులు పడి మా గిరిజన ప్రాణాలు గాలిలో కలిసిపోయాయి.

**మ.2.40**

కానీ ఇప్పుడు ప్రియతమ ముఖ్యమంత్రి గారు అన్ని ఆసుపత్రుల్లో డాక్టర్లు, సిబ్బంది ఉండాలని పూర్తి స్థాయిలో వారిని నియమించారు. అందులో భాగంగానే 3010 మంది ఆశా వర్కర్లు, ఏఎన్ఎమ్‌లు,

పూర్తి స్థాయిలో సిబ్బందిని నియమించడం వలన గిరిజనులు సంతోషంగా ఉన్నారు. కొవిడ్ సందర్భంలో 19 శాతం గిరిజనులు కొవిడ్ బారినపడ్డా వారంతా బ్రతికి బయటపడ్డారంటే ఆ ఘనత ప్రియతమ ముఖ్యమంత్రి గారికే దక్కుతుంది. గిరిజన ప్రాంతంలో ఒక గ్రామం నుంచి మరొక గ్రామానికి వెళ్లాలంటే 10 నుంచి 20 కిలోమీటర్ల వరకు దూరం ఉంటుంది. కానీ ఎంత కష్టమైనా సరే అన్ని ప్రాంతాల్లో కొవిడ్ వ్యాక్సిన్స్ 90 శాతం మంది వేయించుకోవడం జరిగింది.

అధ్యక్షా, గత పాలకుల వలన మలేరియా, చికున్‌గున్యా, డయేరియా వంటి వ్యాధులతో చాలా మంది గిరిజనులు మరణించారు. కానీ ఇప్పుడు గిరిజన ప్రాంతంలో మలేరియా టైఫాయిడ్, డెంగ్యూ వ్యాధులు నిల్. అంటే మరణాల రేటు తగ్గి ఈ గిరిజన ప్రాంతంలో వ్యాధులు లేవంటే దానికి కారణం ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డిగారు. నాడు-నేడు కార్యక్రమంలో భాగంగా ఆసుపత్రుల అభివృద్ధి చాలా చక్కగా గిరిజన ప్రాంతంలో జరుగుతోన్నది. గిరిజన ప్రాంతంలో ప్రస్తుతం 100 శాతం వైద్యం అందుతోంది. గత పాలకుల వలన ట్రాన్స్‌పోర్టేషన్ లేక చాలా మంది గిరిజనులు చనిపోయారు. కానీ ఇప్పుడు అంబులెన్సులను ప్రవేశపెట్టి మా ప్రాంతాన్ని అన్ని విధాలుగా ఆదుకుంటున్నారు. గిరిజన ప్రాంతంలో 11 మండలాలు, 6,55,000 మంది జనాభా ఉండగా చాలా అద్భుతంగా గిరిజన ప్రాంతంలో మెడికల్ సిబ్బంది పనిచేస్తున్నారు. వాస్తవానికి డాక్టర్లు, మెడికల్ సిబ్బంది, గిరిజన ప్రాంతంలో పనిచేయడం చాలా కష్టమైన పని అయినప్పటికీ చాలా చక్కగా వారు విధులు నిర్వహిస్తున్నారు. గతంలో కొవిడ్ సమయంలో కూడా అన్ని శాఖల అధికారులు, పోలీసు, రెవెన్యూ, మెడికల్ శాఖల సమన్వయంతో కొవిడ్ రేటు  చాలా తక్కువగా ఉంది. ప్రస్తుతం మా గిరిజన ప్రాంతంలో కొవిడ్ నిల్.

గిరిజనులకు సంబంధించి కొన్ని ఇస్యూస్ ఉన్నాయి తమరి ద్వారా ప్రభుత్వానికి విన్నవిస్తున్నాను. గిరిజన ప్రాంతంలో గిరిజన బాల, బాలికలు sickle cell anemia వ్యాధితో చాలా మంది చనిపోతున్నారు. గిరిజన ఏరియాలో వాతావరణం సూట్ అవ్వక ఈ జబ్బు వస్తుంది. వారిని విశాఖపట్టణానికి తరలించి ఒక ఆసుపత్రిని ఏర్పాటు చేసి sickle cell anemia వ్యాధికి చికిత్సనందిస్తే ఈ వ్యాధి తగ్గే అవకాశముంటుందని మనవి చేస్తున్నాను. గిరిజన ప్రాంతంలో మెడికల్ సిబ్బంది మరియు డాక్టర్లు పనిచేయుటకు ప్రత్యేకంగా ఒక జీఓను తీసుకుని రావాలని తమరి ద్వారా ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నాను. ఎంబిబిఎస్, పీజీ చేసిన డాక్టర్లను కనీసం రెండు సంవత్సరాలు గిరిజన ప్రాంతంలో పనిచేయాలని రిక్వెస్ట్ చేస్తున్నాం. ఎందుకంటే గిరిజన ప్రాంతంలో సౌకర్యాలు ఉండవు. సరైన వసతి, సరైన శాలరీ లేదని మా ప్రాంతానికి రారు. కాబట్టి ప్రత్యేకంగా ఒక జీ.ఓ.తీసుకుని వచ్చి కచ్చితంగా రెండు సంవత్సరాలు గిరిజన ప్రాంతంలో పనిచేసేలా ఉత్తర్వులు ఇవ్వాలని మంత్రి గారికి విజ్ఞప్తి చేస్తున్నాను.

అధ్యక్షా, మూడు జిల్లాలకు తలమానికమైన విశాఖపట్టణం కె.జి.హెచ్.లో ట్రైబల్ సెల్ ఉంది. ఈ ట్రైబల్ సెల్‌ని గత పాలకులు పట్టించుకోలేదు. కానీ ఇటీవల గౌరవ మంత్రి గారు సందర్శించారు. ఆ

ట్రైబల్ సెల్‌ని పటిష్టపరచాల్సిన అవసరముంది. కొన్ని మందులు కొన్ని స్కానింగ్ యంత్రాలు లేవు. కె.జి.హెచ్.లో అందుబాటులో లేవు. ప్రైవేటు ఆసుపత్రికి తీసుకు వెళ్లి స్కానింగ్ చేయడమంటే మా గిరిజనులకి చాలా కష్టమైన పని కాబట్టి ట్రైబల్ సెల్‌ని బలోపేతం చేయాలని తమరి ద్వారా గౌరవ మంత్రి గారికి విజ్ఞప్తి చేస్తున్నాను. మారుమూల ప్రాంతాల నుంచి 30, 40 కిలోమీటర్లు ప్రయాణిస్తే గానీ హెడ్‌క్వార్టర్స్ రాదు. అటువంటి ప్రాంతాలు బూసుకుడ్తి, పెదకూడపల్లి, రంగవేలి, తీగలవలస, గుంటసీమ, సరియాపల్లిబస్తీ గ్రామాల్లో మినీ పిహెచ్‌సీలు ఏర్పాటు చేయమని తమరి ద్వారా రిక్వెస్ట్ చేస్తున్నాను.

మరో ముఖ్య విషయం ఏమిటంటే 2002లో డి.ఎస్సీ ద్వారా ఎంపిహెచ్ఎ, ఎంపిహెచ్ఎఫ్ ఫిమేల్స్ 140 మంది అపాయింట్ అయ్యారు. ఇప్పటిదాకా వాళ్లకు సర్వీసు రూల్స్ లేవు. రెగ్యులరైజేషన్ చేయలేదు. 50 సంవత్సరాలు దాటిపోయి కొవిడ్ వచ్చి కొంత మంది చనిపోయారు. కొవిడ్ వచ్చి చనిపోయిన వారి కుటుంబాలకు ఉద్యోగ భద్రత లేదు కాబట్టి కారుణ్య నియామకాలు ఏర్పాటు చేయాలని తమరిద్వారా రిక్వెస్ట్ చేస్తున్నాను.

అధ్యక్షా, సిబ్బంది కష్టపడి కొవిడ్ సమయంలో పనిచేశారు. వాళ్లందరికీ ధన్యవాదాలు తెలుపుకుంటూ వైద్యంపై మన ముఖ్యమంత్రి గారు ప్రత్యేక శ్రద్ధ వహిస్తూ గిరిజనులు బాగుండాలి, గిరిజనులకు వైద్యం పూర్తిగా అందాలనే కృతనిశ్చయంతో ఉన్నారు. వారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియచేసుకుంటూ సెలవు తీసుకుంటున్నాను.

**శ్రీ శిల్పా రవిచంద్రా కిశోర్ రెడ్డి (SRI SILPA RAVI CHANDRA KISHORE REDDY) (నంద్యాల)ः** ధన్యవాదాలు అధ్యక్ష. ఈరోజు ఆరోగ్య విధానంపై మాట్లాడే అవకాశం కల్పించినందుకు మీకు ధన్యవాదాలు తెలియచేస్తున్నాను. అధ్యక్షా, "ఆరోగ్యమే మహాభాగ్యమని" పెద్దలు ఎపుడూ చెబుతుంటే మనం చిన్నప్పటి నుంచీ వింటున్నాం. అయితే గతంలో ఆ భాగ్యం అందరికీ కాకుండా కేవలం కొంత మందికే అందేదని మనందరికీ తెలిసిన విషయమే. ప్రభుత్వ వైద్యశాలలను పూర్తిగా నిర్వీర్యం చేసి వైద్యం అంటే కేవలం ప్రైవేటు ఆసుపత్రులే, కార్పొరేట్ ఆసుపత్రులే అనే స్థాయికి దిగజార్చిన వ్యక్తి చంద్రబాబు నాయుడు గారు. కార్పొరేట్ వైద్యం చేయించుకోలేక కొంత మంది పేదలు మరణించడం మనం చూశాం. తమ వాళ్లను ఎలాగైనా దక్కించుకోవాలన్న ఆతృతతో అప్పోసప్పో చేసి కార్పొరేట్ వైద్యం చేయించుకుని తరవాత అప్పులు కట్టలేక ఆత్మహత్యలు చేసుకున్న పరిస్థితులు కూడా చాలా సందర్భాల్లో చూశాం. ఈ పరిస్థితిని గమనించి, ఈ పరిస్థితిని మార్చాలని ఆనాటి ప్రియతమ నాయకులు దివంగత నేత డా.వై.ఎస్.రాజశేఖర్ రెడ్డిగారు ఆరోగ్యశ్రీ పేరుతో పేదవాళ్లందరి కోసం మంచి వైద్యాన్ని తీసుకొచ్చారు. రాజశేఖర్ రెడ్డిగారు మరణించిన 12 సంవత్సరాల తరువాత కూడా ఆయన పేరు చెప్పిన వెంటనే మనకు గుర్తు వచ్చేది ఆరోగ్యశ్రీ. ఈ ఆరోగ్యశ్రీ పథకం వలన పేదవాళ్లు ధైర్యంగా కార్పొరేట్ ఆసుపత్రికి వెళ్లి వైద్యం చేయించుకుని బ్రతికి రాగలుగుతామన్న ఒక నమ్మకాన్ని ఆనాడు

దివంగత నేత మనకు కల్పించారు. ఆనాడు ప్రియతమ నాయకులు వైద్యం మీద దృష్టి పెట్టి రెండు అడుగులు ముందుకు వేస్తే ఈనాడు మన ప్రియతమ నాయకులు మన ముఖ్యమంత్రి గారు నాలుగు అడుగులు ముందుకు వేసి కేవలం టెంపరరీ సొల్యూషన్స్ కాదు, పర్మనెంట్‌గా ఈ సిస్టమ్‌ని మార్చాలి,భవిష్యత్తులో కూడా ఈ హెల్త్‌కేర్ సిస్టమ్ దేశంలోనే ఆదర్శంగా ఉండాలన్న గొప్ప ఆలోచనతో ఈరోజు చాలా నిర్ణయాలు తీసుకుంటున్న పరిస్థితులు మనం చూస్తున్నాం. అధ్యక్షా, విధి చాలా విచిత్రమైనది.

**మ.2.50**

ఒక్కొక్కసారి చాలా కఠినమైన పరీక్షలు పెడుతుంది. అలాంటి కఠినమైన పరీక్షలను అధిగమించినప్పుడే ఒక నాయకుడు గొప్ప నాయకుడని అనిపించుకుంటాడు. అలాంటి ఒక గొప్ప పరీక్షను కొవిడ్–19 రూపంలో మొన్న మనం చూశాము. ఆనాడు ప్రజలందరూ భయభ్రాంతులకు గురవుతున్నప్పుడు, కొంత మంది దేశ నాయకులు కూడా కొవిడ్–19ని చూసి భయపడటం, కన్నీళ్లు పెట్టుకోవడాన్ని మనం టీవీల్లో చూశాము. అలాంటి పరిస్థితుల్లో మన నాయకుడ్ని చూసినప్పుడు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రజానీకానికి ఒక ధైర్యం వచ్చింది. అన్ని వేళలా నేనున్నాను మీరు ధైర్యంగా ఉండండని దిశానిర్దేశం చేశారు. ఎందుకంటే మొదట్లో మనం చూశాం. మీరు ధైర్యంగా ఉండండి, దీనిని అధిగమించగలుగుతామని ముఖ్యమంత్రి గారు అన్నప్పుడు, ప్రతిపక్షాలన్నీ అపహాస్యం చేస్తూ ఆటపట్టిస్తూ మాట్లాడారు. అయితే చివరికి జగన్‌మోహన్‌రెడ్డి గారు చెప్పిందే వాస్తవం, దీనికి పరిష్కారం ఉంది, దీనిని మనం ఎదుర్కోగలం, మనం భయపడాల్సిన అవసరంలేదని చివరికి అందరూ ముఖ్యమంత్రిగారిని చూసి నేర్చుకోవడం మనం చూశాము.

కొవిడ్–19లో ఇంత ఆర్థిక పరమైన ఇబ్బందుల్లో కూడా దాదాపు రూ.3,650 కోట్లను మన ప్రభుత్వం కొవిడ్ మీద ఖర్చు పెట్టింది. One of the highest tests in the Country Andhra Pradesh Government చేసింది. దాదాపు మూడు కోట్ల 2 లక్షల శాంపిల్స్‌ని తేదిః 23.11.2021 నాటికి తీయడం జరిగింది. మన దేశంలో ఉన్న రాష్ట్రాల్లో టాప్ త్రీలో మనం ఉన్నాం. ముఖ్యమంత్రిగారు మొదట్లో చెప్పారు, దీనికి పరిష్కారం ఒకటే “Test, Trace and Treat” అని ఆనాడు చెప్పినప్పుడు ఎవరూ దీనిని గుర్తించలేదు. తర్వాత గౌరవ ప్రధాన మంత్రి గారు కూడా this is the right way to do, ఇది ఇలాగే చేయాలని చెప్పడం చూశాము. ప్రతి ఒన్ మిలియన్ పాపులేషన్‌కి దాదాపు 5.65 లక్షల టెస్ట్‌లను మన రాష్ట్రంలో చేశాము. దేశ వ్యాప్తంగా 4.5 lakh tests per million చేయడం జరిగింది. దేశంలో 1.35 శాతం మార్టాలిటీ రేట్ ఉండగా, మన రాష్ట్రంలో కేవలం 0.7 శాతం మాత్రమే నమోదైయ్యింది. కొవిడ్ సమయంలో అందరూ ధైర్యంగా ఉండి, ప్రజల మధ్యలో మీరు ఉండాలని మన నాయకుడు దిశానిర్దేశం చేస్తే ఆ సమయంలో ప్రతిపక్ష నాయకుడు హైదరాబాద్‌లో దాక్కొని, కొవిడ్ సమయంలో ఎక్కడా కనిపించని పరిస్థితి. ఇది ప్రజలందరూ గుర్తు పెట్టుకోవాల్సిన విషయం. రాష్ట్రంలో కొవిడ్ కేసులు తలెత్తిన ప్రారంభంలో ఆ శాంపిల్స్‌ని టెస్ట్ చేయడానికి ల్యాబ్స్ అందుబాటులో లేని

పరిస్థితులు రాష్ట్రంలో ఉండేవి. కానీ ఈనాడు దాదాపు 150 కొవిడ్ ల్యాబ్స్‌ని రాష్ట్రంలో ఏర్పాటు చేసుకోగలిగాము. At any given point of time, 80 thousand RTPCR tests per day చేయగలిగే స్థాయికి మనం రావడం జరిగింది. ఒక వేళ కొవిడ్ థర్డ్‌వేవ్ వస్తే లక్షా 20 వేల ర్యాపిడ్ యాంటిజెన్ టెస్ట్‌లు చేయగలిగే సామర్థ్యంతో సిద్ధంగా ఉన్నాము.

అలాగే, చాలా ఆసుపత్రుల్లో facilities ramp up చేయడం జరిగింది. ఎక్కడైతే ఫెసిలిటీస్ లేవో తాత్కాలికంగా అప్పటికప్పుడు అన్ని హంగులతో జెర్మన్ షెడ్స్‌ని అందుబాటులోకి తీసుకొచ్చారు. కొవిడ్ కేర్ సెంటర్లను చూస్తే అవి హెల్త్‌కేర్ సెంటర్ల మాదిరిగా లేవు, మన ఇంట్లో ఎలా ఉందో అలాంటి వాతావరణాన్ని అక్కడ ఏర్పాటు చేసుకోగలిగాము. కొవిడ్ కేర్ సెంటర్లలో మంచి భోజన సదుపాయాలను ఏర్పాటు చేయడంతోబాటు ప్రొద్దున్నే యోగా, సాయంత్రం కల్చరల్ ప్రోగ్రామ్స్‌ని ఏర్పాటు చేశారు. ఇంటింటికీ హోమ్ ఐసొలేషన్ కిట్లను పంపించడం, టెలి మెడిసిన్ ఫెసిలిటీని అందుబాటులోకి తీసుకు రావడం, 104 కాల్ సెంటర్‌ను ఏర్పాటు చేసి ప్రజలందరికీ దిశానిర్దేశం చేసిన పరిస్థితులను మనం చూశాము.

ఈ సందర్భంగా కొవిడ్ సమయంలో గ్రామ, వార్డు వాలంటీర్లు అందించిన సేవలను మనం గుర్తుకు తెచ్చుకోవాలి. ఎందుకంటే గ్రామ, వార్డు వాలంటీర్ల వ్యవస్థ ఏర్పాటు ప్రజలందరికీ ఎంతో ఉపయోగకరమనే విషయాన్ని కొవిడ్ నిరూపించింది. ఎందుకంటే గ్రామ, వార్డు వాలంటీర్ల గురించి ప్రతిపక్ష నాయకుడు చాలా అవహేళనగా మాట్లాడుతూ, “గోనె సంచి మోసే ఉద్యోగాలు చేస్తున్నారు, ఊడిగం చేస్తున్నారు, మగాళ్లు లేని సమయంలో వెళ్లి వాళ్లు తలుపులు తడుతున్నారని” చాలా అభ్యంతకరమైన భాషను మాట్లాడిన సందర్భాలను మనం చూశాము. కానీ ఇదే గ్రామ, వార్డు వాలంటీర్ల వ్యవస్థను ఏర్పాటు చేసుకోవడం వలన కొవిడ్ పరిస్థితుల నుంచి బయట పడ్డామని తెలియజేస్తున్నాను. ఎందుకంటే ప్రతి ఇంటికి దాదాపు 25 రౌండ్లు ఫీవర్ టెస్టులను చెయ్యడమే కాక, టెస్ట్ ట్రేస్ అండ్ ట్రీట్‌కు దోహదపడ్డారనే విషయాన్ని తెలియజేస్తున్నాను. అలాగే హోం ఐసొలేషన్ కిట్లను పంపిణీ చేయడం, ప్రతి వ్యక్తికి మూడు మాస్కులను అందజేయడం, వ్యాక్సినేషన్ డ్రైవ్‌ను 90 శాతం మేర విజయవంతం చేయడం ఇవన్నీ గ్రామ, వార్డు వాలంటీర్ల వ్యవస్థ ఏర్పాటు వల్లనే సాధ్యమయ్యాయని తెలియజేస్తున్నాను.

అలాగే కొవిడ్ వ్యాక్సిన్ గురించి మాట్లాడితే, దేశంలోనే కొవిడ్ వ్యాక్సిన్‌ను ఫ్రీగా వేస్తామని చెప్పిన మొట్టమొదటి ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి గారు. ఎవరూ ఒక్క రూపాయి ఖర్చు పెట్టుకోవాల్సిన అవసరం లేదు, ఆంధ్రప్రదేశ్‌లో ఉన్న ప్రజానీకానికి ఉచితంగా వ్యాక్సిన్ వేస్తామని చెప్పిన గొప్ప నాయకుడు మన జగన్‌మోహన్‌రెడ్డి గారు. ఇప్పటికే ఫస్ట్ డోస్ వ్యాక్సినేషన్ ప్రక్రియలో భాగంగా 3.4 కోట్ల వ్యాక్సిన్లను, సెకెండ్ డోస్ వ్యాక్సినేషన్ ప్రక్రియలో భాగంగా 2 కోట్ల వ్యాక్సిన్లను వేయడం జరిగింది. కేవలం వ్యాక్సిన్లను ప్రజలకు వేయడం మాత్రమే కాకుండా బ్లాక్ ఫంగస్ కేసులు వచ్చిన సమయంలో

ప్రజలు ఎంత ఆందోళనకు గురయ్యారో మనందరం చూశాము. అలాంటి సమయంలో కూడా ఎంత డబ్బైనా ఖర్చు పెట్టండి. మన ప్రజల ప్రాణాలను కాపాడుకోవాల్సిన అవసరం ఉందని, దాదాపు రూ.119 కోట్లను బ్లాక్ ఫంగస్ ట్రీట్‌మెంటు నిమిత్తం ఖర్చు చేశారు. ఇది ఒక్కటే కాదు, మన దగ్గర ఉన్న ఫెసిలిటీస్‌ని ర్యాంప్ అప్ చేయాలి, భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని మనం ఆలోచించాలి, టెంపరరీ సొల్యూషన్స్ మాత్రమే కాదు, పర్మినెంట్ సొల్యూషన్స్ గురించి కూడా ఆలోచించాలని, ఈ వైద్యాన్ని ప్రతి ఒక్కరికీ అందుబాటులోకి తీసుకురావాలనే సదుద్దేశంతో దాదాపు 10,032 వైఎస్ఆర్ హెల్త్ క్లినిక్‌లను మన ప్రభుత్వం ఏర్పాటు చేస్తుందని గర్వంగా తెలియజేస్తున్నాను.

అలాగే పీహెచ్‌సీలు చాలా ప్రాంతాల్లో పాడుబడిన పరిస్థితి నుంచి వాటి రెన్నోవేషన్ కొరకు, దాదాపు 146 చోట్ల కొత్త పీహెచ్‌సీలను నిర్మించడానికి, మన ముఖ్యమంత్రిగారు ఆదేశాలిచ్చారని తెలియజేస్తున్నాను. అలాగే అర్బన్ హెల్త్ క్లినిక్‌లు, సీహెచ్‌సీలు, మెడికల్ కాలేజీల ఏర్పాటు కూడా జరిగింది. ఆల్‌రెడీ 11 మెడికల్ కాలేజీలు రాష్ట్రంలో ఉండగా, మరో 16 కొత్త మెడికల్ కాలేజీలను ఏర్పాటు చేసేందుకు అవకాశం కల్పించిన గౌరవ ముఖ్యమంత్రిగారికి ధన్యవాదాలను తెలియజేస్తున్నాను. ఎందుకంటే, కేవలం మెడికల్ కళాశాలు మాత్రమే కాదు, హాస్పిటల్, నర్సింగ్ కాలేజీ కూడా ఇచ్చారని ఈ సందర్భంగా వారికి ధన్యవాదాలను తెలియజేస్తున్నాను. అయితే మన రాష్ట్రంలో ఒక దుర్మార్గమైన ప్రతిపక్షం ఉందని ఈ సందర్భంగా గుర్తు చేస్తున్నాను. ఎందుకంటే మామూలుగా అయితే పేద వాళ్లకు ఏదైతే మంచి అవసరం ఉందో, ఎందుకంటే మా నంద్యాలలో జిల్లా ఆసుపత్రిలో సూపర్ స్పెషాలిటీ ట్రీట్‌మెంట్ లేక మేము చాలాసార్లు కర్నూలు, హైదరాబాదుకు వెళ్లాల్సిన పరిస్థితి వస్తోంది.

**మ.3.00**

వైద్యం కోసం కర్నూలు లేదా హైదరాబాదుకు వెళ్లే లోపు చాలాసార్లు ప్రజలు ప్రాణాలు పోగొట్టుకున్న సందర్భాలు మేము చూశాము. ఈ పరిస్థితి మారాలంటే మా నంద్యాలలో ఒక సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి వస్తే బాగుంటుందని అనుకుంటే ముఖ్యమంత్రి గారి సహకారంతో దాదాపు రూ.500కోట్లతో ఒక మెడికల్ కళాశాల, ఒక నర్సింగ్ కళాశాల నంద్యాలకు మంజూరు చేస్తే ఓర్చుకోలేక ఈ ఆసుపత్రులు వస్తే శాశ్వతంగా జగన్మోహన్ రెడ్డి గారు ప్రజల గుండెల్లో నిలిచిపోతారనే ఒక దుర్మార్గమైన ఆలోచనతో ఈ మెడికల్ కళాశాల రానివ్వకుండా చేయాలనే దురుద్దేశంతో ఈ రోజు ప్రతిపక్షం కోర్టుకు వెళుతోంది. పేదవారి కోసం నిర్మించే ఆసుపత్రుల విషయంలో కూడా కోర్టుకు వెళ్లే పరిస్థితులను నేడు మాత్రమే మనం చూస్తున్నాము. ఆసుపత్రి వద్దని ఎవరైనా కోర్టుకు వెళతారా అని నేడు ప్రజలంతా ముక్కున వేలు వేసుకున్న పరిస్థితి ఉంది. ఇంత దారుణమైన ప్రతిపక్షం రాష్ట్రంలో ఉందని నేడు సిగ్గుతో తలదించుకోవాల్సిన పరిస్థితి వచ్చింది.

అధ్యక్షా, గిరిజన ప్రాంతంలో ఐదు మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రులు, కేన్సర్ మరియు మానసిక వ్యాధి చికిత్సల కోసం కడపలో ఒక సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిని, పలాసలో కిడ్నీ రీసెర్చి సెంటర్‌ను ఏర్పాటు చేయడం నిజంగా పేదవారికి గొప్ప వరమని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను.

అధ్యక్షా, గతంలో 1059 వ్యాధులకు సంబంధించిన చికిత్సలు ఆరోగ్యశ్రీ పథకంలో ఉంటే, ఈ రోజు 2,436 వ్యాధులను ఆరోగ్యశ్రీ పథకంలో చేర్చడమనేది పేద ప్రజలందరికీ ఒక వరమని మనం భావించాలి. గతంలో ఆరోగ్యశ్రీ పథకంలో రూ.2లక్షల వరకూ ఎలిజిబిలిటీ ఉంటే నేడు ఆ మొత్తాన్ని రూ.5లక్షలకు పెంచడమనేది నిజంగా చాలా మంది పేదవారికి ఉపయోగకరంగా ఉంటుందని ఈ సంద ర్భంగా నేను తెలియజేస్తున్నాను. గతంలో ఖరీదైన వైద్య సేవలకు ఆరోగ్యశ్రీ పథకం వర్తించేది కాదు. ఇప్పుడు కాక్లియర్ ఇంప్లాంట్సు అమర్చడం కోసం, బోన్ మ్యారో ట్రాన్స్‌ప్లాంటేషన్ చేయడం కోసం, కేన్సర్ వ్యాధి చికిత్స కోసం ఎటువంటి లిమిట్ లేకుండా మొత్తం ఖర్చును ప్రభుత్వం భరిస్తోంది. ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలోనే కాక హైదరాబాదు, బెంగళూరు, చెన్నై నగరాల్లో కూడా పేదవారు వైద్యం చేయించు కునే అవకాశం ఈ ప్రభుత్వం కల్పిస్తోందని చెప్పడానికి నేను చాలా గర్వపడుతున్నాను.

అధ్యక్షా, మన ప్రభుత్వం రాకముందు 108 అంబులెన్స్‌లు డంప్ యార్డుల్లో కనపడేవి. వాటికి టైర్లు లేని పరిస్థితి, ఆ వాహనాలకు డీజిల్ కూడా పోయలేని పరిస్థితి గతంలో ఉండేది. స్వర్గీయ వై.ఎస్. రాజశేఖర రెడ్డి గారు అధికారంలో ఉండగా 10 నిమిషాల్లో 108 అంబులెన్స్ వస్తుందనే పరిస్థితి నుంచి అసలు 108 అంబులెన్స్‌లు ఉన్నాయా అనే పరిస్థితికి చంద్రబాబు నాయుడు గారు దిగజార్చారు. ఆ పరిస్థితి నుంచి ఈ రోజు గౌరవ ముఖ్యమంత్రి గారు దాదాపు 1068 అంబులెన్స్‌లను ఒకేరోజు ప్రారంభించారు. ఒక్క ఫోన్ కాల్ చేస్తే 10 నిమిషాల్లో 108 అంబులెన్స్‌లు ప్రజలకు అందుబాటులో ఉంటున్నాయి. 104 అంబులెన్స్‌లు ప్రతి గ్రామ సచివాలయానికి నెలకు రెండు సార్లు వెళ్లడం, దాదాపు 74రకాల మందులను పేదల కోసం అందుబాటులోకి తీసుకురావడం చాలా గొప్ప విషయమని తెలియజేస్తున్నాను.

అధ్యక్షా, వైఎస్సార్ ఆరోగ్య ఆసరా పథకం ద్వారా పోస్ట్ ఆపరేటివ్ అలవెన్సును కూడా గౌరవ ముఖ్యమంత్రి గారు అందుబాటులోకి తీసుకువచ్చారు. ఆపరేషన్ తర్వాత రోగుల పరిస్థితి ఏమిటని ఇంతవరకూ ఏ ప్రభుత్వం కూడా ఆలోచించలేదు. కానీ, మన ముఖ్యమంత్రి గారు ఆ విషయాన్ని కూడా ఆలోచించి రోజుకు రూ.225లను రికవరీ పీరియడ్‌కు కూడా డబ్బులు చెల్లిస్తున్న పరిస్థితిని మనం నేడు చూస్తున్నాము.

అధ్యక్షా, వైఎస్సార్ కంటి వెలుగు పథకాన్ని రాష్ట్రమంతా అమలు చేస్తున్నారు. ఇప్పటికే రెండు దశల్లో ఈ పథకాన్ని అమలు చేశారు. మొదటి దశలో పాఠశాలల్లోని దాదాపు 66లక్షల పిల్లలకు కంటి పరీక్షలు చేయడమే కాకుండా 1.60లక్షల పిల్లలకు ఉచితంగా కళ్లజోళ్లు ఇవ్వడం, 309 పిల్లలకు ఆపరే షన్లు కూడా నిర్వహించారు. రెండవ దశలో 60 సంవత్సరాలకు పైబడిన వృద్ధులకు ఈ పథకాన్ని వర్తింప

చేయడమే కాకుండా 14.28లక్షల మందికి పైగా కంటి పరీక్షలు నిర్వహించారు. మొత్తం 7.82లక్షల మందికి ఈ రోజు ఉచితంగా కళ్లజోళ్లు ఇవ్వడం, 1,13,542 మందికి కేటరాక్ట్ ఆపరేషన్లు కూడా ఉచితంగా నిర్వహించారు.

అధ్యక్షా, ఎక్కువ రోజులు బెడ్‌పై ఉన్న రోగులను దృష్టిలో పెట్టుకుని తలసీమియా, సికిల్ సెల్ అనీమియా, లెప్రసీ, పక్షవాత వ్యాధితో బాధపడుతూ వీల్‌చైర్‌కే పరిమితమైన రోగులకు రూ.3వేల నుంచి రూ.10వేల వరకూ పింఛనును ప్రతి నెల 1వ తేదీ ఉదయం 9 గంటల లోపు స్వయంగా వారి చేతుల్లో పెడుతున్న పరిస్థితిని ఈ ప్రభుత్వం పేదవారి కోసం కల్పించిందని చాలా గర్వంగా నేను మీ ద్వారా తెలియజేస్తున్నాను.

అధ్యక్షా, టెలీ మెడిసిన్, టెలీ రేడియాలజీ సర్వీసెస్, ఎక్స్‌రే, సీటీ స్కాన్, ఎం.ఆర్.ఐ.వంటి పరీక్షలను కూడా ఉచితంగా చేయడమే కాకుండా, ఆల్కహాల్‌కు అడిక్ట్ అయిన వారికి డీఅడిక్షన్ సెంటర్లలో ట్రీట్‌మెంట్ ఇప్పిస్తున్నారు. చనిపోయిన తర్వాత అంత్యక్రియల కోసం తీసుకువెళ్లడానికి మహాప్రస్థానం అనే పథకం ద్వారా 53 వాహనాలను కూడా ఈ ప్రభుత్వం ఏర్పాటు చేశారు. రాష్ట్రంలో వైద్య విధానాన్ని దేశానికే ఆదర్శంగా మన ప్రియతమ ముఖ్యమంత్రి గారు తీర్చిదిద్దారు. మా నంద్యాలలో మెడికల్ కళాశాల, నర్సింగ్ కళాశాల, కడప జిల్లాలో ఒక సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిని ఏర్పాటుచేసిన గౌరవ ముఖ్యమంత్రి గారికి నంద్యాల ప్రజల తరఫున హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. త్వరలోనే ఆ ఆసుపత్రికి సంబంధించిన కోర్టు కేసును కూడా క్లియర్ చేయించాలని మనస్ఫూర్తిగా కోరుకుంటూ సెలవు తీసుకుంటున్నాను.

**డా. గోపిరెడ్డి శ్రీనివాస రెడ్డి (DR. GOPIREDDY SRINIVASA REDDY):** అధ్యక్షా, విద్య, వైద్యం సమాజానికి రెండు కళ్లు లాంటివి. సమాజం అభివృద్ధి చెందిందా లేదా అనే దానికి కొలమానం కూడా విద్య, వైద్యం అని చెప్పవచ్చు. నేడు మన గౌరవ ముఖ్యమంత్రి గారు నాణ్యమైన విద్య మరియు వైద్యాన్ని పేదవాడికి అందించడం కోసం అనేక మంచి పథకాలను అమలు చేయడం చాలా గొప్ప విషయం. ముఖ్యంగా గౌరవ ముఖ్యమంత్రి గారు ఇటీవలే మన రాష్ట్రంలో 8,585 విలేజ్ హెల్త్ క్లినిక్‌లను ప్రారంభించారు. గతంలో ఒక ప్రాంతంలో ఒక ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, ఒక ఏరియా ఆసుపత్రి, ఒక మెడికల్ కళాశాల ఉండేవి. అప్పుడు గ్రామాల్లో వైద్యం గురించి ఎవరూ పట్టించుకోలేదు. ఈ రోజు ఒక విలేజ్ హెల్త్ క్లినిక్‌ను గ్రామంలో ఏర్పాటు చేసి, ఒక ఎఎన్ఎమ్, ఎమ్ఎల్‌హెచ్‌పిలను పూర్తిగా ఆ క్లినిక్‌లో నియమించి, ఆ గ్రామంలో ప్రతి వ్యక్తి గురించి, ఆ గ్రామంలో ఉన్న అంటు వ్యాధులు, ఇతర వ్యాధుల గురించి పూర్తి సమాచారం సేకరించి పేదలకు సకాలంలో వైద్య సేవలను అందిస్తున్నారు.

**మ.3.10**

విలేజ్ హెల్త్ క్లినిక్స్ः రేపు విలేజ్ హెల్త్ క్లినిక్స్ నుంచి వాళ్లు పిహెచ్‌సీకు, లేదా ఏరియా హాస్పిటల్‌కు వెళ్లడానికి ఒక రిఫరల్ పాయింట్‌గా ఏర్పాటు చేసి, మన గౌరవ ముఖ్యమంత్రిగారు ఎంతో ముందు చూపుతో అక్కడే 24గంటలూ ఉండటానికి ఒక ఇల్లు కూడా అరేంజ్ చేయడమన్నది చాలా గొప్ప విషయం. ఎందుకంటే ఈరోజు గ్రామంలో అవసరం. అక్కడున్న సమస్యకు వెంటనే హాజరై first aid చేయడమా, లేదా వేరే హాస్పిటల్‌కు రిఫర్ చేసేందుకు విలేజ్ హెల్త్ క్లినిక్స్ చాలా ఉపయోగపడతాయి. అదే విధంగా ప్రతి రోగి సమాచారాన్ని maintain చేయటానికి కూడా విలేజ్ హెల్త్ క్లినిక్స్ బ్రహ్మాండంగా ఉపయోగపడతాయని తెలియజేస్తున్నాను.

అలానే, పిహెచ్‌సీలు. గతంలో మా ప్రాంతంలో ఉన్న పిహెచ్‌సీలను చూస్తే పిచ్చి మొక్కలు మొలిచి, పాములు కూడా తిరిగే పరిస్థితి ఉండేది. వాటిలో 24గంటలూ ఉండాలంటే వైద్యాధికారులు, స్టాఫ్ భయపడి, ఎవరూ కూడా పోని పరిస్థితిలో ఉండేవి. వాటన్నిటికీ ఇవాళ సమూల మార్పులు చేసి, ఎక్కడైతే శిథిలావస్థలో ఉన్నాయో వాటన్నిటినీ పూర్తిగా నిర్మాణం చేయాలి, లేదా రిపేర్లు వరకూ చేస్తే బాగుంటుందంటే రిపేర్లు చేసే కార్యక్రమం చేపట్టి పెద్దయెత్తున ఈ రోజు పిహెచ్‌సీలన్నీ పునరుద్ధరించడం, కన్‌స్ట్రక్షన్ చేయించడం చాలా గొప్ప కార్యక్రమం.

అలాగే Indian Public Health Standards (IPHS) తీసుకు రావడానికి ఈ రోజు గౌరవ ముఖ్యమంత్రిగారు ఎంత కష్టపడుతున్నారంటే, ప్రతి ఒక్క దాంట్లో స్టాండర్డ్స్, క్వాలిటీ ఉండాలని ఈ రోజు ముఖ్యమంత్రిగారు నిర్ణయం తీసుకున్నారు. తదనుగుణంగా భవనాలు కట్టడమే కాదు, భవనాలుండి అక్కడ అవసరమైన సిబ్బంది లేకపోతే ఎవరికీ న్యాయం జరగదని ప్రతి పిహెచ్‌సీకి ఇద్దరు డాక్టర్లు, ల్యాబ్ టెక్నీషియన్లు, ఫార్మసిస్టులు, ఎఎన్ఎంలు ఇలా 14,785 పోస్టులకు ఈరోజు నోటిఫికేషన్ ఇచ్చి పూర్తిగా స్టాఫ్ ఉండే విధంగా చేయడం గొప్ప విషయం. అలానే ఈ రోజు ఆసుపత్రులు, సిహెచ్‌సీలు కూడా అప్‌గ్రేడ్ అవుతున్నాయి.

అలానే కొత్త మెడికల్ కాలేజీలు. ఇది నూతన అధ్యాయం. ఈరోజు 11 మెడికల్ కాలేజీలుంటే, ఎవరైనా నాలుగో, ఐదో మెడికల్ కాలేజీలు పెడదామనుకుంటారు. కానీ, గౌరవ ముఖ్యమంత్రిగారు ఇవాళ 16 కొత్త మెడికల్ కాలేజీలు, అంటే దాదాపు ఈ రోజు కొత్తగా 27 ప్రభుత్వ మెడికల్ కాలేజీలు మన రాష్ట్రంలో వస్తున్నాయంటే ఎంత గొప్పగా ఉంటుందో ఆలోచించుకోవాలి. చంద్రబాబునాయుడుగారి హయాంలో వాళ్ల అనుయాయులకు, సెలెక్టెడ్ పీపుల్‌కు ప్రైవేటు మెడికల్ కాలేజీలు ఇచ్చారు. కానీ మన గౌరవ ముఖ్యమంత్రిగారు అలా కాదు. ప్రభుత్వ మెడికల్ కాలేజీలే ఉండాలి, ఈ ప్రభుత్వ మెడికల్ కాలేజీలనే మనం అభివృద్ధి చేసుకోవాలనే లక్ష్యంతో ఎక్కడా అవకతవకలకు పాల్పడకుండా ఈ రోజు ఏర్పాటు చేయడం చారిత్రాత్మకం. ఎందుకంటే రేపు ఇక్కడ మెడికల్ కాలేజీకు 100 సీట్లు ఇచ్చినా 1600మంది వైద్య విద్యార్థులు ఒకేసారి వైద్య విద్యను పూర్తి చేసి వచ్చినట్లయితే ఈ రోజు రాష్ట్రంలో ఖాళీగా ఉన్న పోస్టులన్నిటినీ ఫిల్ చేసుకోడానికి అవకాశం ఉంటుంది.

ప్రతి పిహెచ్‌సీకి ఒక డాక్టర్‌ను పంపించే అవకాశం మనకు రాబోతుంది. మన విద్యార్థులు కర్ణాటక, తమిళనాడు లేదా ఇతర దేశాలకు వెళ్లి చదువుకోవడం కన్నా మన రాష్ట్రంలో చదువుకోడానికి మనం అవకాశం కల్పిస్తున్నాము. ఇది గొప్ప శుభ పరిణామం.  ఈ రోజు గొప్ప బీజం నాటారు మన ముఖ్యమంత్రిగారు. 10సంవత్సరాల తర్వాత సరిపడా డాక్టర్లు, నర్సింగ్ విద్యార్థుల విషయంలో కచ్చితంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ముందుంటుందని భావిస్తున్నాను.

గిరిజన ప్రాంతాల్లో మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్స్. గిరిజన ప్రాంతాల్లో డోలీ కట్టుకుని గర్భిణీ స్త్రీలను తీసుకుని వందల కిలోమీటర్లు ప్రయాణం చేసే కార్యక్రమాలను మీడియాలో మనం చూస్తున్నాము. ఈ రోజు అలాంటి అవసరం లేకుండా గిరిజన ప్రాంతాల్లో వాళ్ల ప్రాధాన్యతను గుర్తించి ఐదు మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్స్‌ను ఏర్పాటుచేయడం చాలా గొప్ప విషయం.

అర్బన్ హెల్త్ క్లినిక్స్ ఏర్పాటుచేయడం చాలా గొప్ప విషయం. గత రెండు సంవత్సరాల నుంచి ప్రపంచ వ్యాప్తంగా కొవిడ్ ఎంత ఇబ్బంది పెట్టిందో మనందరికీ తెలిసిన విషయమే. మన రాష్ట్రంలో మొదటి కేసు మార్చి 10, 2020లో నమోదయింది. అప్పటికి మనకు టెస్టింగ్ ల్యాబ్ ఒక్కటి కూడా లేనందున శాంపిల్‌ను పుణెకు పంపించాల్సి వచ్చింది. ముఖ్యమంత్రిగారు ఇంట్రెస్ట్ తీసుకుని దాదాపు 150 కొవిడ్ ల్యాబ్స్, తరవాత ట్రూ నాట్, యాంటీ జెన్ టెస్టులు, ఆర్టీపీసీఆర్ ఇవన్నీ అన్‌లిమిటెడ్‌గా Testing, Tracing and Treatment **(TTT)** మూడు విధానాలు పాటించి టెస్టింగ్‌కు ప్రథమ ప్రాధాన్యత ఇచ్చి 150కొవిడ్ టెస్టింగ్ ల్యాబ్స్ ఏర్పాటుచేయడం, ఈ దేశంలోనే highest number of Labs. కొవిడ్ సమయంలో దాదాపు 9,712మందిని రిక్రూట్ చేసుకోవడం, ఇది దేశంలోనే highest number of employees recruited during Covid time Sir. వీరి వలన మనం బెటర్ ట్రీట్‌మెంట్ ఇవ్వగలిగాము. కొవిడ్ సమయంలో వాలంటీర్ వ్యవస్థ బ్రహ్మాండంగా ఉపయోగపడింది. పాజిటివ్ కేసు వస్తే ఆ ఇంటి ముందు వాలంటీరు కూర్చుని వారిని ఐసొలేషన్‌కు తీసుకువెళ్లేవరకు, వాళ్ల కుటుంబ సభ్యులను కూడా ఐసొలేషన్‌లో పెట్టి, పేషెంట్‌ను ట్రీట్‌మెంట్‌కు పంపించే వరకు వాలంటీర్ వ్యవస్థ బ్రహ్మాండంగా పనిచేసింది. అప్పుడే "కరోనాతో సహజీవనం చేయాలని" ముఖ్యమంత్రిగారు ఒక మాట అంటే దానికి ప్రతిపక్ష నాయకుడు, చాలామంది హేళన చేశారు. ముఖ్యమంత్రిగారు చెప్పిన మూడు నెలలకు WHO Chairman, ప్రధానమంత్రి నరేంద్ర మోదీగారు కూడా ఈ మాటే అన్నారు. ముఖ్యమంత్రిగారి దూరదృష్టి ఏంటో ప్రజలకు అప్పుడే అర్థం అయింది. ముఖ్యంగా, రాజకీయ నాయకులు కూడా అర్థం చేసుకున్నారు. వాలంటీర్ వ్యవస్థ వలన చాలా బ్రహ్మాండంగా కొవిడ్‌ను కంట్రోల్ చేయగలిగారు. ఆంధ్రప్రదేశ్‌ను ఆదర్శంగా తీసుకోవాలని అప్పుడున్న బ్రిటిష్ హై కమిషనర్ గారు కూడా అన్నారు. అలానే ఇండియాటుడే చేసిన సర్వేలో కరోనాను కంట్రోల్ చేయడంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి రెండవ స్థానం వచ్చింది. దాదాపు తమిళనాడు తరవాత మన రాష్ట్రం 16 కొలమానాలు వాళ్ల సర్వేలో ఉండగా, రెండవ స్థానంలో ఉంది. మన ముఖ్యమంత్రిగారు ఎన్నో రెవ్యూలు పెట్టి, ఎన్ని జాగ్రత్తలు తీసుకున్నారో మనందరికీ తెలుసు.

కరోనా అనగానే చంద్రబాబునాయుడుగారు, వారి కొడుకు, ఇద్దరూ కూడా హైదరాబాదుకు పారిపోయారు. కరోనా సమయంలో చంద్రబాబునాయుడుగారు ఎక్కడా కనపడకుండా జూమ్‌లో సమావేశాలు పెట్టేవారు. కానీ గౌరవ ముఖ్యమంత్రిగారు ఇక్కడే ఉండి ప్రతి రోజూ రెవ్యూ పెట్టి ఫాలోఅప్ చేశారు. కరోనాను కంట్రోలు చేయడంలో మన రాష్ట్రానికి దేశంలోనే రెండవ స్థానం రావడం చాలా బ్రహ్మాండంగా ఉంది.

అదే విధంగా ఆరోగ్యశ్రీ గురించి చెప్పుకోవాలి. గత ప్రభుత్వ హయాంలో 1059 జబ్బులుంటే, గౌరవ ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డిగారు వచ్చిన తరవాత 2,446 జబ్బులను ఆరోగ్యశ్రీ పరిధిలోకి తీసుకొచ్చారు. ఇందులో గత ప్రభుత్వం నెట్‌వర్క్ హాస్పిటల్స్‌క రూ.680కోట్లు బకాయిలు చెల్లించకుండా వెళ్లిపోతే, తరవాత నెట్‌వర్క్ హాస్పిటల్స్‌లు ఇబ్బందిపెడితే రోగులు ఇబ్బందిపడతారనే ఆలోచనతో జగన్మోహన్‌రెడ్డిగారు అధికారంలోకి వచ్చిన వెంటనే ఆ బకాయిలను చెల్లించడమే కాకుండా, ప్రతి రెండు నెలలకు నెట్‌వర్క్ హాస్పిటల్స్‌కు డబ్బులు చెల్లించే విధంగా ఒక గ్రీన్ చానల్ ఏర్పాటు చేసి సంబంధిత అధికారులతో మాట్లాడి రెగ్యులర్‌గా చెల్లింపులు చేసే విధంగా చేయడం చాలా గొప్ప విషయం. ఒకసారి గమనిస్తే గత ప్రభుత్వ హయాంలోని ఐదు సంవత్సరాల్లో ఆరోగ్యశ్రీ కింద రూ.4,300కోట్లు ఖర్చు పెడితే మన ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన రెండున్నర సంవత్సరాల్లో రూ.4272కోట్లు వెచ్చించింది. దీనిని బట్టి అర్థం అవుతోంది. వచ్చే రెండున్నర సంవత్సరాలు కూడా కలిపితే కనీసం రూ.10,000కోట్లు మన ప్రభుత్వం ఆరోగ్యశ్రీ కింద ఖర్చు పెట్టడానికి ఉంటుంది.

అలాగే వీటి సేలియంట్ ఫీచర్స్ మనం ఒకసారి చూస్తే, Bi cochlear implants. మూగ, చెవుడు కలిగిన ఆరు సంవత్సరాల లోపు పిల్లలకు ఆరోగ్యశ్రీ కింద single cochlear implants ఆపరేషన్‌ను రాజశేఖరరెడ్డిగారు అప్పుడు రూ.6లక్షలతో ప్రవేశపెట్టారు. ఇది ఒక వరం. కానీ దానివల్ల ఇబ్బందేమంటే ఒక చెవితోనే ఆపరేట్ చేస్తే టీచర్ ఏదైనా చెప్పినప్పుడు, లేదా టీవీ చూసేటప్పుడు cochlear implant surgery చేసిన చెవి మాత్రమే వినపడుతుంది.

**మ.3.20**

ఇంకో చెవి దగ్గర వినికిడి లోపం వల్ల brain development తగ్గుతుంది. దీనిని గమనించిన ముఖ్య మంత్రి గారు మానవత్వంతో మనసుతో అలాంటి సమస్య ఉన్న వారికి రెండు చెవులకు ఆపరేషన్ చేసేందుకుగాను రూ.12 లక్షలు మా ప్రభుత్వం ఇస్తుందని చెప్పారు.

(సభ్యులు బల్లలు చరిచారు)

ఇది గొప్ప విషయం అని చెబుతున్నాను. పిల్లల మానసిక ఎదుగుదలలో భాగంగా క్లాస్‌లో రెండు చెవులతో విన్నప్పుడే పాఠాలు బాగా అర్థమవుతాయి. Sound localization బాగుంటుంది అనే ఆలోచనతో ముఖ్యమంత్రి గారు Bi cochlear implants తీసుకురావడం ఒక గొప్ప వరం.

క్యాన్సర్ గురించి Tumor Boards ఏర్పాటు చేసి blood Cancer (AML) కు గతంలో రెండు న్నర లక్షల రూపాయలు ఇచ్చేవారు. ఈనాడు రూ.7.5 లక్షలు ఇస్తున్నారు. అంటే మా ప్రభుత్వంలో మూడింతలు ఇస్తున్నారు. ఒక రోగికి 7.5 లక్షలు ఆరోగ్యశ్రీ కింద ఖర్చు పెడుతున్నాం. ఇది ముఖ్య మంత్రి గారి చలవ వల్లే అని చెప్పుకోవాలి.

Acute Lymphoblastic Leukemia (ALL) Cancer కు గతంలో రెండు లక్షల రూపాయలు ఉంటే ఈనాడు ఐదు లక్షల రూపాయలు మన ప్రభుత్వం ఇస్తోంది. క్యాన్సర్ ట్రీట్‌మెంట్‌లో గరిష్ట పరిమితి అంటూ ఏమీ లేదు. క్యాన్సర్ చికిత్సకు ఎంత ఖర్చయితే అంత ఆరోగ్యశ్రీ కింద ప్రభుత్వమే భరిస్తుంది. గౌరవ ముఖ్యమంత్రి గారు తీసుకున్న ఈ నిర్ణయం చాలా గొప్ప నిర్ణయమని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను.

కొంతమంది క్యాన్సర్ రోగులకు Bone Morrow Transplantation అవసరం. దీనికిగాను ఆరోగ్యశ్రీ కింద రూ.11లక్షలు ఇస్తున్నాం. Transplant surgery లకు ఎంత అవసరమో అంతా ప్రభుత్వమే ఖర్చు చేస్తోంది. ఒక రోగికి ఆరోగ్యశ్రీ కింద రూ.18.3 లక్షలు ప్రభుత్వం ఖర్చు పెడుతుంది. ఆరోగ్యశ్రీ కింద ఇంత పెద్ద మెత్తం ఖర్చు చేయడం గొప్ప విషయం. పేదవాడి కోసం కార్పోరేట్ వైద్యాన్ని అందుబాటులోకి తీసుకురావడం కోసం ఎంత ఖర్చు అయినా ఫరవా లేదు, ట్రీట్‌మెంట్‌ను పూర్తిగా చేయండి, జబ్బు నయమై ఆ పిల్లవాడు బ్రహ్మాండంగా ఇంటికి వెళ్లాలని ముఖ్యమంత్రి గారు ఇస్తున్న మనోధైర్యం చాలా గొప్పది.

Maximum limit for Arogyasri for the White card holder, గతంలో సంవత్సరానికి ఆదాయం రెండు లక్షలు ఉంటే ప్రస్తుత వార్షిక ఆదాయం ఐదు లక్షలు చేస్తే దాదాపు 3.50 లక్షల మంది కొత్తగా ఆరోగ్యశ్రీ పరిధిలోకి వచ్చి తద్వారా లబ్ధి పొందుతున్నారు. ఆరోగ్యశ్రీ సేవలు మరింత పెంచి ప్రజ లకు చేరువ అయ్యే విధంగా ముఖ్యమంత్రి గారు తీసుకున్న నిర్ణయానికి మనమందరం హర్షించాలని తెలియజేస్తున్నాను.

హైదరాబాదు, బెంగళూరు, చెన్నై ప్రాంతాలకు కూడా ఆరోగ్యశ్రీని ముఖ్యమంత్రి తీసుకువెళ్లారు. అక్కడ ఉన్న ప్రజలు కూడా లబ్ధి పొందుతున్నారు. చాలా మంది పేషెంట్లు ఇంటికి వెళ్లగానే తమ తమ పనులు చేసుకోడానికి ఇబ్బంది పడే పరిస్థితులు ఉన్నాయి. ఒక కాలు విరిగితే మూడు నెలల నుంచి ఆరు నెలల వరకు రెస్ట్ తీసుకోవలసిన అవసరం ఉంటుంది. అలాంటి వారందరికీ వైఎస్సార్ ఆసరా పథకం చాలా ఉపయోగపడుతుంది. ఈ పథకం కింద రోజుకు రూ.225 చొప్పున ఇస్తారు. వారు సాధారణ పరిస్థితులకు వచ్చే వరకు ఈ పథకం ఉపయోగపడుతుంది.

104 Mobile Medical Clinic 748 vehicles ను ప్రభుత్వం ఇచ్చింది. గత ప్రభుత్వంలో ఆ వాహనాలకు పెట్రోలు, డీజిల్ ఇవ్వకుండా చేశారు. ఎప్పుడూ సమయానికి రావు, దాని వల్ల చాలామంది

రోగులు ఇబ్బందిపడే పరిస్థితులు ఉండేవి. ఈనాడు ముఖ్యమంత్రి గారు తీసుకున్న నిర్ణయం వల్ల అర్బన్ ప్రాంతాల్లో పదిహేను నిమిషాల్లో, రూరల్ ప్రాంతాల్లో ఇరవై నిమిషాల్లో 108 అంబులెన్స్ వాహనాలు వచ్చి పేషంట్లను తీసుకు వెళుతున్నాయి. కరోనా కష్ట సమయాల్లో ప్రైవేట్ వాహనాలు రాక పేషెంట్లు చాలా ఇబ్బందులు పడే తరుణంలో 108 అంబులెన్స్ వాహనాలు అనేకసార్లు ఎంతో దూరం వెళ్లి పికప్ చేసుకుని వాళ్ల ప్రాణాలు కాపాడే విషయంలో చాలా బాగా ఉపయోగ పడ్డాయి. వీటి సేవలు కరోనా సమయంలో బాగా ఉపయోగపడ్డాయి.

New ambulances, ventilator ambulances, Paediatric ventilator ambulances కూడా తీసుకొచ్చాం. క్వాలిటీ విషయంలో ముఖ్యమంత్రి గారు ఎక్కడా రాజీ పడకుండా highest standards ఉండే విధంగా తీసుకొని రావడం చాలా గొప్ప విషయం. 104 Mobile Medical Clinic vehicles 1088 వాహనాలు మన ముఖ్యమంత్రి గారు తీసుకొచ్చారు. Family doctor concept ను కూడా తీసుకొచ్చి ప్రతి గ్రామానికి నెలకు లేదా వారానికి రెండు సార్లు వెళ్లే విధంగా ఉన్న 104 అంబులెన్స్ వాహనాలు తీసుకొని వెళ్లే కార్యక్రమాలు చేయడం మనమందరం హర్షించాలి.

ఈ విధంగా ఆరోగ్యం విషయంలో దాదాపు రూ.16 వేల కోట్లు వెచ్చించి హాస్పిటల్స్‌ని, ప్రభుత్వ ప్రజా ఆరోగ్య సంస్థలన్నింటిలో. సమూలంగా మార్పు తీసుకురావాలని, అభివృద్ధి చెందాలని Indian Public Health Standards, Medical Counsel Standards ను తీసుకొని వెళ్లాలని ముఖ్యమంత్రి గారు చేస్తున్న ఈ ప్రయత్నం తప్పకుండా విజయవంతం అవుతుంది. రానున్న ఐదు, పది సంవత్సరాల తరవాత దీని ఫలితం ప్రజా ఆరోగ్యంపై ఉంటుందని తెలియజేస్తున్నాను.

ఈ సందర్భంగా ముఖ్యమంత్రి గారికి, మంత్రి గారికి ఒక సూచన చేయదలిచాను. Post MBBS, Post MS తరవాత ఒక సంవత్సరం రూరల్ సర్వీస్ చేయాలని ఒక రూల్ Indian Medical Council ఉన్నప్పుడు ఉండేది. తరవాత కొన్ని కారణాల వల్ల ఆ రూల్‌ను తొలగించారు. ప్రతి డాక్టర్‌కు rural experience ఉంటే బాగుంటుంది. కచ్చితంగా మన రాష్ట్రంలో rural service పెట్టి ఒక సంవత్సరం రూరల్ సర్వీస్ చేస్తే Doctors, Post Graduates shortage ఉండదు. After Post Graduation and MBBS లు చాలా కష్టపడతారు. వారు full time service లో ఉంటారు, వారు హాస్పిటల్స్‌లో ఉండి కంపల్సరీగా వైద్యం చేసే కార్యక్రమాలు చేస్తారు. ఒక సంవత్సరం రూరల్ సర్వీస్‌లో కేటాయించుకో గలిగితే వ్యవస్థ ఇంకా బ్రహ్మాండంగా ఉంటుందని, వారు బాగా పనిచేస్తారని తెలియజేస్తూ నాకు ఈ అవకాశం కల్పించిన మీకు ధన్యవాదాలు తెలుపుతున్నాను.

**శ్రీ వై.ఎస్.జగన్మోహన్ రెడ్డి (SRI Y.S.JAGANMOHAN REDDY)**: అధ్యక్షా, ఆరోగ్యంపై ఈనాడు జరుగుతున్న చర్చపై ఆరోగ్య శాఖ మంత్రి ఆళ్ల నాని గారు సుదీర్ఘంగా మాట్లాడారు. అలాగే ఈ చర్చల్లో పాల్గొన్న గౌరవ సభ్యులు చెట్టి ఫల్గుణ అన్న, శీనన్న, రవన్న అందరూ కూడా ఆరోగ్య రంగంలో జరుగుతున్న మార్పులు ప్రస్ఫుటంగా, గతంలో లేనివి ఇప్పుడు కనిపిస్తున్న మార్పులు ఎలా ఉన్నాయో చాలా బాగా చెప్పారు.

రెండున్నర సంవత్సరాల క్రితం ప్రభుత్వ హాస్పిటల్స్, ఆరోగ్యశ్రీ పథకం పరిస్థితి ఎలా ఉన్నాయి, ఈనాడు ఎలా ఉన్నాయని ఒకసారి బేరీజు వేసుకోవాల్సిన అవసరం ఉంది. గతంలో ఎలా ఉన్నాయి, ఇప్పుడు అడుగులు ఏ వైపుకు పడుతున్నాయి, ఈ రెండింటికి సంబంధించిన అంశాలను నేను కూడా క్లుప్తంగా సభ ముందు ఉంచదలిచాను.

మన ప్రభుత్వం మనిషి ప్రాణానికి విలువ ఇచ్చే ప్రభుత్వం.

(సభ్యులు బల్లలు చరిచారు)

ప్రతి ఒక్క ప్రాణాన్ని నిలబెట్టేందుకు వైద్యాన్ని పేదవాడికి అందుబాటులోకి తీసుకు వచ్చేందుకు ఈ రెండున్నర సంవత్సరాల్లో ప్రతి అడుగు కూడా చిత్తశుద్ధితో మనసా, వాచా, కర్మణా పూర్తి నిబద్ధతతో వేశామని సగర్వంగా తెలియజేస్తున్నాను.

**మ.3.30**

ఈ రెండున్నర సంవత్సరాలలో వైద్య ఆరోగ్యంపైన ఎంతగా దృష్టి పెట్టామన్న వివరాలలోకి వెళితే ఆరోగ్యశ్రీకి వర్తించే వార్షిక ఆదాయ పరిమితిని మన ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరవాత మధ్య తరగతి కుటుంబంలో సంవత్సరానికి రూ.5,00,000లు సంపాదించే వ్యక్తుల్ని కూడా ఈరోజు ఆరోగ్యశ్రీ పరిధిలోకి తీసుకొచ్చింది. దీని వల్ల రాష్ట్రంలో సుమారు 95శాతం మందికి ఆరోగ్యశ్రీ ద్వారా రక్షణ లభిస్తుందని ఈ సందర్భంగా గర్వంగా తెలియజేస్తున్నాను.

పొరుగు రాష్ట్రాల్లో ఇంతకుముందు ఎవరికైనా ఆరోగ్యం బాగలేకపోతే సూపర్ స్పెషాలిటీ వైద్య సేవలు ఎక్కడైతే అందుతాయో, అక్కడికి వెళ్లి మంచి వైద్యం చేయించుకోవాలని తాపత్రయ పడేవారు. మన రాష్ట్రంలో ఇంకా ఆ లెవల్ ఆసుపత్రులు లేవనే సంగతి తెలిసినా కూడా బయట రాష్ట్రాల్లో సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రుల్లో వైద్యం అనుమతించే వారు కాదు. ఈరోజు పొరుగు రాష్ట్రాల్లో కూడా మంచి వైద్యం చేయించుకోవాలని వైస్సార్ ఆరోగ్యశ్రీని వర్తింప చేస్తున్నాం. ఇందుకోసం సుమారుగా హైదరాబాదు, బెంగళూరు, చెన్నై నగరాల్లో 130 సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రులను ఆరోగ్యశ్రీ పరిధిలోకి తీసుకొచ్చాం. ఏ పేదవాడికి ఆరోగ్యం బాగలేకపోయినా మన రాష్ట్రంలో సూపర్ స్పెషాలిటీ సేవలు ఉన్నత స్థాయిలో లేవన్న సంగతి అంగీకరిస్తూ బయట రాష్ట్రాల్లో కూడా మెరుగైన సేవలు ప్రజలకు అందించాలనే తాపత్రయంతో అడుగులు వేశాం. ఇంతకు ముందు ఆరోగ్యశ్రీ అంటే రెండున్నర లక్షలు, మూడున్నర లక్షల రూపాయలు దాటకుండా ఎలా వైద్యం ముగించేయాలి అని చూసేవారు. క్యాన్సర్ రోగానికి కీమోథెరపి ఒక్కసారి కాదు, రెండు సార్లు కాదు ఏడెనిమిది సార్లు చేస్తే కానీ నయం కాదన్న వాస్తవం తెలిసినా కూడా కేవలం రెండు సార్లకు మాత్రమే అనుమతించి రెండున్నర లక్షల రూపాయలు దాటక మునుపే ఆరోగ్యశ్రీ అయిపోయింది వైద్యం చేయలేమన్న పరిస్థితి నుంచి ఏకంగా 5లక్షల రూపాయల స్థాయికి దాటి ఆరోగ్యశ్రీని వర్తింప చేశాం. ఆరోగ్యశ్రీ పరిధిలోకి ఈరోజు bone marrow transplant operation కు10లక్షల రూపాయలైనా ఆపరేషన్ చేయిస్తున్నాం.

( అధికారపక్ష సభ్యులు హర్షం వ్యక్తం చేశారు)

Bi Cochlear implant operation అంటే చిన్న పిల్లలకు మూగ, చెవుడు ఉంటే వారి జీవితాలు మూగ, చెవుడుతో ఉండిపోకూడదని, వాళ్లకి మంచి వైద్యం అందుబాటులోకి తీసుకు రావాలని ఏకంగా cochlear implantation operation మాత్రమే కాకుండా bi cochlear implant operationని కూడా తీసుకు వచ్చాం. ఏకంగా రూ.12లక్షలు చిన్నపిల్లల మీద ఖర్చు చేసే ప్రొసీజర్‌ని ఆరోగ్యశ్రీ పరిధిలోకి తీసుకు వచ్చాం. Heart transplantationను ఆరోగ్యశ్రీ పరిధిలో తీసుకువచ్చి ఏకంగా రూ.11లక్షల విలువ చేసే ఆపరేషన్‌ని కూడా చేయిస్తున్నాం.

( అధికారపక్ష సభ్యులు హర్షం వ్యక్తం చేశారు)

Stem cell transplantation రెండు మోడల్స్‌లో ఉంది. ఒకటి రూ.6.03లక్షల మోడల్, ఇంకొకటి రూ.9.03లక్షలు ఖర్చు చేసే మోడల్స్ ఉన్నాయి. ఇవన్నీ కూడా మనిషికి ఎంత కావలసి వస్తే అంత వైద్యం చేసే విధంగా కత్తిరించే కార్యక్రమం జరగకుండా ఆ మనిషికి ఆరోగ్యశ్రీ పథకం తనను కాపాడుతుందనే భరోసా ఇచ్చే విధంగా వైద్యానికి ఎంత అవసరమో అంత ఇచ్చే పరిస్థితిలో ఆరోగ్యశ్రీ పనిచేస్తోంది. ఆరోగ్యశ్రీ అనేది ఒక విప్లవం. 29నెలల కాలంలో వైఎస్సార్ ఆరోగ్యశ్రీ మీద రూ.4వేల కోట్ల పైచిలుకు మనం ఖర్చు చేశామని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను.

( అధికారపక్ష సభ్యులు హర్షం వ్యక్తం చేశారు)

గత ప్రభుత్వంలో నెట్‌వర్క్ ఆసుపత్రులకు సంవత్సరంపాటు పెట్టిన బకాయిలు దాదాపుగా రూ.680కోట్లు మన ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరవాత ఆ డబ్బులు కూడా చెల్లించామని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను.

( అధికారపక్ష సభ్యులు హర్షం వ్యక్తం చేశారు)

ఈరోజు నెట్‌వర్క్ ఆసుపత్రుల్లో బిల్లులు ఎక్కడా పెండింగ్ లేవు. 21రోజులు దాటితే చాలు కచ్చితంగా నెట్‌వర్క్ ఆసుపత్రులకు డబ్బులు వెంటనే చెల్లించే విధంగా దగ్గరుండి సిఎంఓ ఆఫీసు డ్రైవ్ చేసే పరిస్థితిలో ఈరోజు ఆరోగ్యశ్రీ పనిచేస్తోంది.

వైఎస్సార్ ఆరోగ్యశ్రీ సేవలను కనీవినీ ఎరుగని విధంగా విస్తరించారు. వైద్యం ఖర్చు రూ.1000లు దాటితే చాలు కచ్చితంగా ఆ పేదవాడికి వైఎస్సార్ ఆరోగ్యశ్రీ తోడుగా ఉంటుంది. ఆ పేదవాడు ఇబ్బంది పడే పరిస్థితి రాకూడదనే ఉద్దేశంతో ఏకంగా గతంలో 1059 ప్రొసీజర్స్ ఉంటే ఈ ప్రభుత్వం వచ్చాక ఏకంగా 2446 ప్రొసీజర్స్‌కి ఆరోగ్యశ్రీ పరిధిని విస్తరింప చేశాం.

( అధికారపక్ష సభ్యులు హర్షం వ్యక్తం చేశారు)

విస్తరింప చేయడమేకాదు. 2446 ప్రొసీజర్స్‌ని ఆపమని నేను ఎప్పుడూ కూడా చెప్పలేదు. ఇప్పటికి కూడా ఇంకా హెల్త్ డిపార్ట్‌మెంట్‌కి నా తరఫు నుంచి గైడెన్స్ ఇస్తూనే ఉన్నాను. అవసరమైతే ఇంకా ఏమేమి ప్రొసీజర్స్ దీంట్లో లేవో ఇంకా ఏమేమి ప్రొసీజర్స్ అవసరమో అవన్నీ కచ్చితంగా ఆరోగ్యశ్రీ పరిధిలోకి తీసుకొని రమ్మని మంత్రి గారికి, హెల్త్ డిపార్ట్‌మెంట్‌కి, ఆరోగ్యశ్రీ ట్రస్టుకి, అందరికీ తెలియజేస్తున్నాను.

గతప్రభుత్వం 1059 ప్రొసీజర్స్‌కి సంబంధించి ఎంత అధ్వాన్న పరిస్థితుల్లో ఆరోగ్యశ్రీని ట్రస్టుని నడిపారో చూశాం. ఆరోగ్యశ్రీని ఎలా కత్తిరించాలి, ఆరోగ్యశ్రీ వలన ప్రజలకు మంచి జరగకూడదు, ఆరోగ్యశ్రీ అన్నది ప్రజలు మరచిపోవాలని, వాళ్లంతట వాళ్లే డబ్బులు పెట్టుకొని, హాస్పిటల్‌కి వెళ్లే పరిస్థితి రావాలనట్టుగా ఆరోగ్యశ్రీని నడిపించిన పరిస్థితి ఉండేది. మనకు స్వాతంత్ర్యం వచ్చిన తరవాత రాష్ట్రంలో 11 ప్రభుత్వ టీచింగ్ ఆసుపత్రులు ఉంటే, అవి పూర్తిగా నిర్వీర్యం అయ్యే పరిస్థితులు గతంలో ఉండేవి. మన ప్రభుత్వం వచ్చిన తరవాత కొత్తగా మరో 16 టీచింగ్ ఆసుపత్రులను నిర్మాణం చేసేందుకు శ్రీకారం చుట్టాం.

( అధికారపక్ష సభ్యులు హర్షం వ్యక్తం చేశారు)

ఇలా ప్రతి పార్లమెంట్ నియోజకవర్గానికి ఒక వైద్య కళాశాల, దానికి అనుబంధంగా ఒక నర్సింగ్ కళాశాల, 511 పడకల గల సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రులు అందుబాటులోకి తీసుకువచ్చే ఒక గొప్ప విప్లవానికి నాంది పలికామని ఈ సందర్భంగా సగర్వంగా తెలియజేస్తున్నాను. దీనివల్ల పార్లమెంట్ పరిధిలో సూపర్ స్పెషాలిటీ సేవలు అందుబాటులోకి వస్తాయి. డాక్టర్లు, పీజీ స్టూడెంట్స్, మెడికల్ స్టూడెంట్స్ అందుబాటులోకి వస్తారు.

**మ.3.40**

ట్రెయిన్డ్ నర్సులు అందుబాటులోకి వస్తారనే గొప్ప దృక్పథంతో పార్లమెంటు పరిధిలో ఉన్న హాస్పిటల్‌కి వీళ్లందరిని అందుబాటులోకి తీసుకువచ్చే ఒక గొప్ప ప్రక్రియకు శ్రీకారం చుట్టామని సగర్వంగా తెలియజేస్తున్నాను. గిరిజనుల పరిస్థితులను, ప్రాంతాలను దృష్టిలో ఉంచుకుని పాడేరు లాంటి గిరిజన ప్రాంతంలో ఈరోజు కొత్తగా టీచింగ్ హాస్పిటల్ నిర్మాణం జరుగుతోందని తెలియజేస్తున్నాను.

(అధికారపక్షసభ్యులు బల్లలు చరిచారు)

పాడేరులో టీచింగ్ హాస్పిటల్ కడుతున్నామన్నది ఒక అంశం అయితే మరో ఐదు మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్స్ ఐటిడిఏ ప్రాంతాలలో నిర్మించడం జరుగుతోందని సగర్వంగా తెలియజేస్తున్నాను. గ్రామం నుంచి జిల్లా వరకు హాస్పిటల్స్ రూపాన్ని, సేవల్ని, సదుపాయాల్ని సమూలంగా మార్చేసే ఒక గొప్ప కార్యక్రమానికి శ్రీకారం చుట్టాం. గ్రామ స్థాయిలో వై.ఎస్.ఆర్ విలేజ్ క్లినిక్ అనే ఒక గొప్ప భావనకు శ్రీకారం చుట్టాం. అక్షరాలా 10,032 వై.ఎస్.ఆర్.విలేజ్ క్లినిక్స్ గ్రామ స్థాయిలో వస్తున్నాయి. 185 మున్సిపాలిటీల్లో 560 అర్బన్ హెల్త్ సెంటర్స్ వస్తున్నాయి. రాష్ట్రంలో ఉన్న 1321 పిహెచ్‌సిలు, 52

ఏరియా హాస్పిటల్స్, 191 కమ్యూనిటీ హెల్త్ సెంటర్ల రూపురేఖలు మారిపోతున్నాయి. వీటన్నింటినీ జాతీయ ప్రమాణాల స్థాయికి అప్‌గ్రేడ్ చేస్తున్నాం. వీటిని అప్‌గ్రేడ్ చేయడానికి నాడు–నేడు కార్యక్రమం ద్వారా శ్రీకారం చుడుతున్నాం. వీటిలో సదుపాయాలు, డాక్టర్స్ రిక్రూట్‌మెంట్ పూర్తి స్థాయిలో చేపడుతున్నాం. సరిపడా డాక్టర్లు, నర్సులు, పారా మెడికల్ స్టాఫ్ ఉండేట్టుగా చెయ్యడానికి నాడు–నేడు ద్వారా రూ.16,255కోట్లు ఖర్చు చేస్తున్నామని సగర్వంగా తెలియజేస్తున్నాను.

వైద్య శాఖ గురించి మనం అధికారంలోకి వచ్చిన తరువాత కేవలం 29నెలల కాలంలో జరిగినది చెబుతున్నాను. ఇప్పటికే 9,712 పోస్టులు రిక్రూట్ చేసుకున్నాం. విలేజ్ అండ్ వార్డ్ సెక్రటేరియట్స్‌లో మరో 15,000 ఏఎన్ఎమ్ పోస్టుల భర్తీ చేశాం. దాదాపుగా 25,000పోస్టులు కాక మరో 14,788 పోస్టులు ఫిబ్రవరి మాసం లోపు పూర్తిగా భర్తీ చేసే గొప్ప కార్యక్రమానికి శ్రీకారం చుడుతున్నాం. ఒక్క వైద్య రంగంలోనే దాదాపు 40,000 పోస్టులు భర్తీ చేస్తున్నాం. ఇంతకు ముందు మన ప్రభుత్వ ఆసుపత్రులలో పరిస్థితి ఏమిటనేది ఒక్కసారి ఊహించుకోమని చెబుతున్నాం. గతంలో ప్రభుత్వ ఆసుపత్రులు డాక్టర్లు, నర్సులు, పారా మెడికల్ స్టాఫ్ లేక ఎంత దారుణమైన పరిస్థితుల్లో ఉండేవో ఒకసారి ఆలోచన చెయ్యమని అడుగుతున్నాను. ప్రభుత్వ ఆసుపత్రుల్లో డాక్టర్లు, నర్సులు, ఇతర సిబ్బంది అందరూ పూర్తిగా ఉండేట్టుగా మెరుగైన సేవలు అందేలా చర్యలు తీసుకుంటామని సగర్వంగా తెలియజేస్తున్నాను. గ్రామాలలో 10, 032 వై.ఎస్.ఆర్ క్లినిక్స్, 560 అర్బన్ క్లినిక్స్‌ను మన ప్రభుత్వం కడుతోంది. ఇందులో మన గ్రామాలలోనే 67 రకాల మందులు అందుబాటులో ఉంటాయి. ఏఎన్ఎమ్‌లు ఉంటారు. Mid Level Health Practitioners (MLHPs) అక్కడే ఉంటారు. ఆశ వర్కర్లు అక్కడే రిపోర్ట్ చేస్తారు. Mid Level Health Practitioners (MLHPs) ఊరిలోనే 24 X 7 అందుబాటులో ఉంటారు. వీళ్లందరినీ పిహెచ్‌సీలలో ఉన్న డాక్టర్లతో అనుసంధానం చేస్తాం. ప్రతి మండలానికి రెండు పిహెచ్‌సీలు. ప్రతి పిహెచ్‌సీకి ఒక 104 వాహనం. ఒక డాక్టర్ పిహెచ్‌సిలో అందుబాటులో ఉంటే మరో డాక్టర్ 104 వాహనం ఎక్కి తనకు కేటాయించిన నాలుగు, ఐదు గ్రామాల్లో తిరుగుతారు. ఫ్యామిలీ డాక్టర్ కాన్సెప్ట్‌లో భాగంగా ఒక డాక్టర్ అదే గ్రామానికి కనీసం రెండు నుంచి ఐదు సార్లు వెళ్లే పరిస్థితి వస్తుంది. ఊరిలోని ప్రతి మనిషిని పేరు పెట్టి పిలిచే పరిస్థితి వస్తుంది. ఊరిలోకి వెళ్లకముందే ఆ ఊరిలో ఎంతమంది ఉన్నారు? ఎంతమందికి ఏ రోగాలు ఉన్నాయి? ఏ మందులు తీసుకువెళ్లాలనే అవగాహనతో మందులు కూడా 104 వాహనంలో తీసుకెళ్లడం జరుగుతుంది. ఫ్యామిలీ డాక్టర్ కాన్సెప్ట్‌లో విలేజ్ క్లినిక్‌లో ఉన్న Mid Level Health Practitioners (MLHPs), ఏఎన్ఎమ్‌లు, ఆశ వర్కర్‌లు, పిహెచ్‌సీలో ఉన్న డాక్టర్‌లతో అనుసంధానం చేయడం జరుగుతుంది. గ్రామాలలో ఉన్న పిహెచ్‌సీలు, వార్డ్‌లో అయితే అర్బన్ హెల్త్ సెంటర్స్ పూర్తిగా revolutionize చేసే కార్యక్రమం జరుగుతుందని తెలియజేస్తున్నాను. ఈ కార్యక్రమానికి బీజం పడింది. ఇవన్నీ వచ్చే ఆరు నెలల్లో అమలులోకి వస్తాయి.

ఇంకొక గొప్ప విప్లవాత్మకమైన మార్పు ఆరోగ్యశ్రీలో చేస్తున్నాం. అది ఆరోగ్య ఆసరా. ఆరోగ్య ఆసరా పథకం ద్వారా ఆపరేషన్ అయ్యాక డాక్టర్ ఇన్ని రోజుల పాటు ఈ పేషెంట్ రెస్ట్ తీసుకోవాలి. రెస్ట్ తీసుకునే పరిస్థితుల్లో పేషెంట్ బయటికి వెళ్లి పనిచేసే పరిస్థితి ఉండదు. కుటుంబం తల్లడిల్లుతుంది. కుటుంబం ఇబ్బంది పడే పరిస్థితి రాకూడదనే ఉద్దేశంతో ఆపరేషన్ అయ్యాక విశ్రాంతి సమయంలో కూడా వై.ఎస్.ఆర్.ఆరోగ్య ఆసరా తోడుగా ఉండేట్టుగా నెలకు రూ.5000 వరకు ఇస్తూ రోగులకు అండగా, తోడుగా నిలబడుతోందని తెలియజేస్తున్నాను. నేను గ్రామాలలో తిరుగుతున్నప్పుడు అక్కడ చాలామందిని చూశాను. పక్షవాతం వచ్చి చక్రాల కుర్చీకే పరిమితమై, మంచానికే పరిమితమై బ్రతకలేని పరిస్థితుల్లో ఉన్న వాళ్లను పట్టించుకొనే నాథుడు లేడు. డయాలసిస్ తీసుకోవలసి వచ్చి ఇబ్బందుల్లో ఉన్నవాళ్లకు నెలనెలా వాళ్లకు ఖర్చులు ఉంటాయని తెలిసినా పట్టించుకునే పరిస్థితి ఉండేది కాదు. ఇటువంటి దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడుతున్న ప్రతీ పేషెంట్‌కు ఇంక్లూడింగ్ లెప్రసి వచ్చిన వాళ్లకు నెలకు రూ.3000, డయాలసిస్ చేయించుకుంటున్న వాళ్లకు రూ.10000, పెరాలసిస్ వచ్చిన వాళ్లకు రూ.5000 దాకా పింఛన్లు ఇచ్చే గొప్ప కార్యక్రమానికి శ్రీకారం చుడుతున్నాం. ఈరోజు ఇలాంటి కార్యక్రమాలు జరుగుతున్నాయి. వై.ఎస్.ఆర్. కంటి వెలుగు. ఇది ఒక గొప్ప చారిత్రక కార్యక్రమం. ఈ కార్యక్రమం ద్వారా దృష్టి లోపాలు ఉన్న వారికి ప్రభుత్వమే ఉచితంగా కంటి పరీక్షలు, వైద్యము, శస్త్ర చికిత్సలు చేయించి కంటి అద్దాలు ఉచితంగా అందించాం. ఇప్పటికే 66 లక్షల స్కూల్ పిల్లలకు స్క్రీనింగ్ చేసి 1,58,000మంది పిల్లలకు కంటి అద్దాలు అందించడమే కాకుండా 300 మంది పిల్లలకు శస్త్రచికిత్సలు సైతం చేయించే కార్యక్రమం పూర్తయ్యింది.

**మ.3.50**

అధ్యక్షా, 14,28,000 మంది అవ్వా తాతలకు ఇప్పటికే స్క్రీనింగ్ పూర్తి చేశాం. 7,83,000 మందికి ఉచితంగా కంటి అద్దాలు పంపిణీ పూర్తి చేసి 1,13,000 మందికి శస్త్ర చికిత్సలు కూడా పూర్తి చేశామని ఈ సందర్భంగా సగర్వంగా తెలియచేస్తున్నాను. ఇది నిరంతరం జరుగుతున్న కార్యక్రమం. మా లెక్కల ప్రకారం అక్షరాలా 56,88,000 మంది అవ్వా, తాతలకు సంబంధించి ఈ కార్యక్రమం నిరంతరాయంగా జరుగుతూ ఉంటుంది. ఇప్పటికే 14,28,000 మందికి స్క్రీనింగ్ పూర్తి చేశాం. మిగిలిన వాళ్లకు ఈ కార్యక్రమం చేసుకుంటూ వెళతాం. ఆరోగ్యశ్రీలో మార్పులు తీసుకొచ్చి రెండున్నర లక్షలే కాకుండా ఇంకా ఆపరేషన్లను పెంచుకుంటూ పోయాము. బైకాక్లియర్ ఇంప్లాంటు, హార్ట్ ట్రాన్స్‌ప్లాంటేషన్, బోన్‌మ్యారో చికిత్సలకు సంబంధించి ఆపరేషన్ల పరిమితిని ఏ విధంగా పెంచుకుంటూ పోయామో మంత్రి గారు చెప్పారు. కొన్ని ఆపరేషన్ల కొరకు రూ.18లక్షలు ఖర్చు పెట్టి ఆరోగ్యశ్రీ ద్వారా ఆపరేషన్ చేయించి రీయింబర్స్ చేయించిన గొప్ప పరిస్థితిలోకి ఆరోగ్యశ్రీని తీసుకుని పోవడం అన్నది ఒక యాస్పెక్ట్ అయితే, పిల్లల మీద కూడా ప్రత్యేక దృష్టి పెట్టాం.

అధ్యక్షా, పిల్లలకు ఏమి అవసరం వచ్చినా ప్రభుత్వం తోడుగా ఉంటుంది. పిల్లలకు తోడుగా ఉండాలని గట్టిగా నమ్మే ప్రభుత్వం కాబట్టి పిల్లలకు సంబంధించి బైకాక్లియర్ ఇంప్లాంట్ ఆపరేషన్లకు

సంబంధించి రూ.12 లక్షలు ఖర్చు అవుతున్నా కూడా వెనకాడకుండా ఆపరేషన్లు చేయిస్తున్నాం. ఊరికే ఆపరేషన్ చేసి వదిలేయడం కాదు. సంవత్సరం పాటు వాయిస్ థెరపీకి కూడా డబ్బులిచ్చే కార్యక్రమం చేస్తున్నాం. బైకాక్లియర్ ఇంప్లాంట్ పెట్టిన తరువాత బ్యాటరీ కూడా కొన్ని సంవత్సరాలకు చెడిపోతుంది. అప్పుడు ఆ బ్యాటరీని రీప్లేస్ చేయడానికి లక్ష రూపాయల ఖర్చవుతుందని అంటే దానిని కూడా ఆరోగ్యశ్రీలోకి చేర్చమని చెప్పడం జరిగింది. పిల్లల ఆరోగ్యం మీద ప్రత్యేక దృష్టి పెట్టి పిల్లల హార్ట్‌కేర్‌కు సంబంధించిన హాస్పిటల్ మన రాష్ట్రంలో లేదని, హైదరాబాద్‌లో ఉన్న నీలోఫర్ తరహా ఆసుపత్రి ఎక్స్‌క్లూజివ్‌గా చైల్డ్ హార్ట్‌కేర్‌కు సంబంధించిన స్పెషాలిటీ ఆసుపత్రి మనకు కూడా కావాలని తిరుపతిలో మొన్న పద్మావతి చైల్డ్ హార్ట్‌కేర్ సెంటర్‌ని ఓపెన్ చేయడం జరిగింది. పిల్లలకు మంచి చేసేందుకు రాష్ట్రంలో మూడు ప్రాంతాల్లో పిల్లల కోసం స్పెషాలిటీగా పీడియాట్రిక్–చైల్డ్ కేర్, పీడియాట్రిక్–హార్ట్ రెండింటికి సంబంధించిన మూడు ఆసుపత్రులను కట్టించే కార్యక్రమానికి శ్రీకారం చుడుతున్నాం. మూడు ప్రాంతాల్లో పిల్లలకు మంచి జరగాలని మనసారా కోరుకుంటున్నాను.

అధ్యక్షా, ఈ మధ్య కాలంలో ప్రపంచాన్ని వణికిస్తున్న కొవిడ్ మహమ్మారిని మన కళ్లతో చూశాం. కొవిడ్ వలన ప్రజలు నష్టపోకూడదు, ఇబ్బందులు పడుకూడదని ఏ రాష్ట్రం చేయని విధంగా కొవిడ్ వైద్యాన్ని కూడా వై.ఎస్.ఆర్.ఆరోగ్యశ్రీలో చేర్చిన ఏకైక ప్రభుత్వం మనదేనని తెలియజేస్తున్నాను. ప్రభుత్వం కొవిడ్‌కు ఉచితంగా వైద్యం అందించి తోడుగా ఉన్న పరిస్థితులు బహుశా ఎక్కడా లేవేమో ఒక్క మన రాష్ట్రంలోనే తప్ప. కొవిడ్ అనంతరం పరిస్థితులు అంటే కొవిడ్ వచ్చి తగ్గిన తరువాత ఏవైనా ఆరోగ్య సమస్యలు వస్తే.... ఉదాహరణకు ఈ మధ్య కాలంలో బ్లాక్‌ఫంగస్ అని రకరకాలుగా మాట్లాడటం జరిగింది. అటువంటి రోగాలను, కొవిడ్ అనంతర పరిస్థితుల్లో ఇంకా ఏదైనా అనారోగ్య పరిస్థితి వస్తే దానిని కూడా ఆరోగ్యశ్రీలోకి చేర్చిన మనసున్న ప్రభుత్వం ఇది అని తెలియచేస్తున్నాను. కొవిడ్‌పై యుద్ధంలో ఏరకమైన ప్రొసీజర్ మనం అవలంబించామన్నది సుదీర్ఘంగా మంత్రి నాని గారు చెప్పారు. వాలంటీర్, సచివాలయ వ్యవస్థలు, ఆశావర్కర్లు పిహెచ్‌సీలతో అనుసంధానమై ఏకంగా ఫోకస్డ్ టెస్టింగ్, ఫోకస్డ్ ట్రేసింగ్, ట్రీట్‌మెంటు ద్వారా ఏ రకంగా చేశామన్నది రాష్ట్రమంతా చూశారు. ప్రతి ఇంటికీ వెళ్లి కొవిడ్ ఉందా, లేదా అని 31 సార్లు సర్వే చేశాం. ఆశా వర్కర్లు, సచివాలయంలో ఉన్న ఏఎన్ఎమ్‌లు వెళ్లి సర్వే చేశాం. ఒకవైపు పేదలకు ఉచితంగా ఆరోగ్యశ్రీ ద్వారా వైద్యం అందిస్తూ మరొకవైపున పరీక్షలు, ట్రీట్‌మెంటులలో అగ్రగామిగా మన రాష్ట్రం ముందుస్థానంలో ఉందని సగర్వంగా తెలియచేస్తున్నాను.

నవంబర్, 23వ తేదీ నాటికి రాష్ట్రంలో మొత్తం 3 కోట్ల 2 లక్షల మందికి కొవిడ్ పరీక్షలు చేశాము. అంటే ప్రతి పది లక్షల మందిలో 5 లక్షల 66 వేల మందికి టెస్టులు చేశాము. దేశమే గర్వపడే విధంగా ఈ స్థాయిలో పరీక్షలు చేసిన అతి కొద్ది రాష్ట్రాలలో మనది ఒకటి అని సగర్వంగా తెలియచేస్తున్నాను. జాతీయ స్థాయిలో కొవిడ్ మరణాల రేటు 1.35 శాతం అయితే మన రాష్ట్రంలో కొవిడ్ మరణాల రేటు 0.70శాతం మాత్రమే. అంటే కొవిడ్ వచ్చినా కూడా 99.30 శాతం మంది ప్రజలను మనం

కాపాడుకోగలిగామని దానర్థం. కొవిడ్ వచ్చిన కొత్తలో మనందరికీ తెలిసిన విషయమే. పరీక్షలు చేయించాలంటే ఆ శాంపిల్స్‌ని ఏకంగా పూణేకు పంపించాల్సిన పరిస్థితి ఉండేది. అటువంటి పరిస్థితి నుంచి ఈరోజు మన రాష్ట్రంలో 19 ల్యాబ్‌లు 24 x 7 అందుబాటులో ఉన్నాయి. వ్యాక్సినేషన్ విషయానికొస్తే రాష్ట్ర జనాభాలో మొదటి డోస్ తీసుకున్నవారు 3 కోట్ల 43 లక్షల 53 వేల మంది. అంటే దాదాపుగా 87 శాతం మందికి మన రాష్ట్రంలో ఒక డోసు వ్యాక్సిన్ ఇచ్చాం. రెండు డోసులు తీసుకున్న వారు అక్షరాలా 2 కోట్ల 39 లక్షల మంది. అంటే దాదాపుగా 61 శాతం మందికి రెండో డోసు కూడా ఇచ్చాం. దురదృష్టవశాత్తూ వ్యాక్సినేషన్ అనేది పూర్తిగా రాష్ట్ర ప్రభుత్వం చేతుల్లో లేని అంశం. సెంట్రల్ గవర్నమెంటు ఎన్ని డోసుల వ్యాక్సిన్‌ను పంపిస్తుందో అన్ని డోసులు మాత్రమే మనం ప్రజలకు ఇవ్వగలుగుతాం. రాష్ట్రం జనాభాలో 18 సంవత్సరాలు నిండిన వారికి 87 శాతం మందికి పైగా ఒక డోసు వ్యాక్సిన్ తీసుకున్నారు. రెండు డోసులు తీసుకున్న వారు 61 శాతం మంది ఉన్నారు. మన లెక్కల ప్రకారం వాళ్లు పంపిస్తున్న వ్యాక్సిన్ల షెడ్యూల్ ప్రకారం డిసెంబర్, 2021 నాటికి రాష్ట్రంలో 18 సంవత్సరాలు పైబడి ఉన్న వారందరికీ 100 శాతం కనీసం ఒక డోసు పూర్తి చేస్తామని, మార్చి, 2022 నాటికి పూర్తిగా రెండు డోసులు ఇచ్చే కార్యక్రమం కూడా పూర్తవుతుందని, కేంద్ర ప్రభుత్వం పంపించే షెడ్యూల్స్ ప్రకారం కచ్చితంగా జరుగుతుందని ఈ సందర్భంగా మీద్వారా రాష్ట్ర ప్రజలందరికీ తెలియచేస్తున్నాను.

**సా.4.00**

కొవిడ్ వల్ల తల్లిదండ్రులను ఇద్దర్నీ కోల్పోయిన పిల్లలకు రూ.10 లక్షలను డిపాజిట్ చేసి వారి ఆలనా పాలనా చూసుకునే ఏర్పాట్లు కూడా చేసిన తొలి ప్రభుత్వం మనదేనని తెలియజేస్తున్నాను. మనం చేసిన తర్వాతనే ఇతర రాష్ట్రాలు, కేంద్రం కూడా ఇంచుమించు ఇదే బాటలో నడిచాయి. హ్యూమానిటేరియన్‌గా ఎలా ఉండాలనేది దేశానికి దారి చూపించిన మొట్టమొదటి రాష్ట్రం మనదేనని సగర్వంగా తెలియజేస్తున్నాను. మనిషిని బ్రతికించే విషయంలో ప్రతి ప్రయత్నం చేసే మనసున్న ప్రభుత్వం మనది. కొవిడ్ వైద్యం కోసం ఈ 20 నెలల్లో రూ.3,648 కోట్లను మనం ఖర్చు చేశాము. ఎమర్జెన్సీ పరిస్థితుల్లో ప్రాణాలను రక్షించే 108, 104 సేవలకు అర్థం చెబుతూ మండలానికి ఒకటి చొప్పున ఏకంగా 1,068 వాహనాలను పంపించాము. ఈ మొబైల్ వాహనాల ద్వారా ప్రాణాలను కాపాడగలుగుతాం, ఈ వాహనాలు తోడుగా ఉండగలుగుతాయని అర్థం చెప్పింది బహుశా మన రాష్ట్రమే. మన రాష్ట్ర ప్రజలకు మాత్రమే కాదు దేశానికి కూడా చూపించగలిగాము. అలాగే ఫ్యామిలీ డాక్టర్ కాన్సెప్టును ప్రజల దగ్గరకు చేర్చేందుకు, ప్రతి పీహెచ్‌సీలో ఒక అంబులెన్స్ ఖచ్చితంగా ఉండాలని, ప్రతి మండలానికి ఒక పీహెచ్‌సీ కాదు రెండు పీహెచ్‌సీలు ఉండాలని మార్పులు చేశాము. మరో 432 వాహనాలను 104 సర్వీసు కోసం కొనుగోలు చేస్తున్నాం, అవి కూడా త్వరలో అందుబాటులోకి వస్తాయి.

గతంలో ప్రభుత్వ ఆసుపత్రులకు వెళ్లాలంటే భయపడే పరిస్థితి ఉండేది. దిన పత్రికల్లో రకరకాల కథనాలు రాయడం మనం చూశాము. లైట్లు లేక సెల్‌ఫోన్ల వెలుతురులో ఆపరేషన్లు చేయిస్తున్నారని, ఎలుకలు కొరికి బాలుడు చనిపోయాడని చూశాము. అటువంటి స్థాయి నుంచి ప్రభుత్వ ఆసుపత్రులన్నింటినీ మార్చే విధంగా ఒక గొప్ప విప్లవాత్మక మార్పులు చేసే కార్యక్రమాలు జరుగుతున్నాయి. అదే ప్రభుత్వ ఆసుపత్రుల్లో ఇంతకు ముందు డాక్టర్లు ఏవైనా మందులను ఇస్తే ఆ మందులు తినాలన్నా పేషెంట్లు భయపడే పరిస్థితి. ప్రభుత్వ ఆసుపత్రిలోని మందులు తింటే ఆ మందుల వలన ఏ రోగం నయం కాదని అప్పట్లో ఒక నానుడి ఉండేది. అటువంటి పరిస్థితి నుంచి ప్రభుత్వ ఆసుపత్రుల్లో డబ్ల్యుహెచ్ఓ, జిఎన్‌పి ప్రమాణాలు ఉన్న మందులు తప్ప మరే ఇతర మందులు వాడడానికి వీల్లేదని మన ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత మందుల చరిత్రను పూర్తిగా మార్చేశాము. డబ్ల్యుహెచ్ఓ, జిఎన్‌పి ప్రమాణాలను కలిగిన మందులు మాత్రమే ప్రభుత్వ ఆసుపత్రుల్లో ఇవాళ అందుబాటులో ఉన్నాయి.

మరో ముఖ్య మార్పు కూడా వైద్య రంగంలో జరగబోతోంది. ఒకవైపున నాడు-నేడు కాన్సెప్ట్‌తో ప్రభుత్వ ఆసుపత్రులన్నింటిలో మార్పులు చేయడం, 16 కొత్త టీచింగ్ ఆసుపత్రులను అందుబాటులోకి తీసుకురావడంతోబాటు మరో వైపు సూపర్ స్పెషాలిటీ సేవలు మన దగ్గర సక్రమంగా అందుబాటులో లేవని, హైదరాబాదు, బెంగళూరు, చెన్నై ప్రాంతాలకు ప్రజలు పోవాల్సి వస్తోంది. కాబట్టి అటువంటి సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రులను ప్రైవేటు రంగంలో కూడా అభివృద్ధి చేసేందుకు ప్రభుత్వం అడుగులు ముందుకు వేసింది. సూపర్ స్పెషలిటీ ఆసుపత్రులను నిర్మించడానికి రూ.100 కోట్లు పైచిలుకు పెట్టుబడి పెట్టడానికి ముందుకు రమ్మని పిలుపు నిచ్చాం. భూమిని మేమిస్తాం సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిని మీరు నిర్మించండి. 50 శాతం పడకలను మాత్రం కచ్చితంగా ఆరోగ్యశ్రీ పథకం నిమిత్తం అందుబాటులోకి తీసుకురండి. మీకు అన్ని రకాలుగా సపోర్టు చేస్తామనే ఒక గొప్ప మార్పు సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రుల పరంగా తీసుకొస్తున్నాము. ప్రతి జిల్లాలో ఏవైతే సూపర్ స్పెషాలిటీ సేవలు ఉండాలో, జిల్లాను ఒక యూనిట్‌గా తీసుకొని, ఆ జిల్లాలో ప్రభుత్వ ఆసుపత్రులు మాత్రమే కాకుండా, ప్రైవేటు రంగంలో కూడా సూపర్ స్పెషాలిటీ సేవలను ప్రోత్సహించేందుకు అడుగులు ముందుకు పడ్డాయి. ఇవన్నీ రాబోయే కొన్ని నెలల్లో అందుబాటులోకి వస్తాయి. ఇటువంటి గొప్ప మార్పులకు శ్రీకారం చుట్టాము. ఇప్పటికే కొన్ని కనిపిస్తున్నాయి. రాబోయే రోజుల్లో మిగతావి కూడా కనిపిస్తాయి. ఆరోగ్య రంగంలో పూర్తిగా విప్లవాత్మకమైన మార్పులను తీసుకువచ్చే విధంగా అడుగులు ముందుకు పడుతున్నాయి. ఇవన్నీ కూడా పేదల మీద మమకారంతో, ప్రాణం విలువ తెలిసిన ప్రభుత్వంగా, మనందరి ప్రభుత్వం వేస్తున్న అడుగులు. కచ్చితంగా దేవుడు ఆశీర్వదిస్తాడు, ప్రజలందరి చల్లని ఆశీస్సులతో ఇంకా గొప్పగా అభివృద్ధి చేసే పరిస్థితిని దేవుడు ఇవ్వాలి, రావాలని కోరుకుంటూ సెలవు తీసుకుంటున్నాను.

**MR.SPEAKER:** Now, I would like to make an announcement.

## ANNOUNCEMENT

"In accordance with Rule-147 of the Rules of Procedure and Conduct of Business in the Andhra Pradesh Legislative Council, I return herewith a copy of the following Bills as passed in the Andhra Pradesh Legislative Assembly at its sitting held on 23rd and 24th November, 2021 and transmitted to the Andhra Pradesh Legislative Council for its consideration.

I also state that the Andhra Pradesh Legislative Council has passed the said Bills on 25th November, 2021 without any amendments".

1. The Andhra Pradesh Panchayat Raj (Amendment) Bill, 2021. (L.A.Bill No.9 of 2021)

2. The Andhra Pradesh Self Help Groups (SHG) Women Co-contributory Pension (Amendment) Bill, 2021. (L.A.Bill No.10 of 2021)

3. The Municipal Corporations (Amendment) Bill, 2021. (L.A.Bill No.20 of 2021)

4. The Andhra Pradesh Cinemas (Regulation) (Amendment) Bill, 2021. (L.A.Bill No.22 of 2021)

5. The Andhra Pradesh Motor Vehicles Taxation (Amendment) Bill, 2021. (L.A.Bill No.23 of 2021) (Money Bill)

6. The Andhra Pradesh State Educational Institutions (Reservation in Teachers Cadre) Bill, 2021. (L.A.Bill No.25 of 2021)

7. The Andhra Pradesh Agricultural Land (Conversion for Non-Agricultural Purposes) (Amendment) Bill, 2021. (L.A.Bill No.26 of 2021) (Money Bill)

8. The Andhra Pradesh Universities (Amendment) Bill, 2021. (L.A.Bill No.27 of 2021)

9. The Jawaharlal Nehru Technological Universities (Amendment) Bill, 2021. (L.A.Bill No.28 of 2021) (Money Bill)

Now, the House is adjourned to meet again at 9.00AM tomorrow.

**(The House then adjourned at 4.10 P.M. to meet again at 9.00 A.M. on Friday, the 26th November, 2021)**